నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

సంపుటి 11 | సంచిక 106

శనివారం | 10 ఫిబ్రవరి 2018 | విజయవాడ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, బహుళ పక్ష తిథి : దశమి సా.4.15, జ్యేష్ఠ రా.9.27, వర్జ్యం తె.3.22 నుంచి 5.08 వరకు, రాహుకాలం: ఉ.9.00 నుంచి 10.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.6.00 నుంచి 7.36 వరకు, సూర్యోదయం : ఉ.6.49 గం; సూర్యాస్తమయం: సా. 6.12 గం.

మళ్లీ అదే పాట

విభజన హామీల అమలుపై ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ



- లోక్‌సభ తరహాలోనూ రాజ్యసభలో అదే మాట
- ఏపీకి మరోసారి మొండిచేయి చూపించిన అరుణ్ జైట్లీ
- తీవ్ర నిరాశకు గురైన పార్లమెంట్ సభ్యులు
- పార్లమెంట్‌లో కొనసాగిన ఎంపీల నిరసన
- ఎంపీల ఆందోళనకు కేశవరావు మద్దతు
- ఏపీ భవన్‌వద్ద కాంగ్రెస్ నిరసన ప్రదర్శన
- మద్దతుపై పునరాలోచనలో పడ్డ సీఎం చంద్రబాబు
- ఈ వారంలో ఎంపీలతో కీలక సమావేశం

(న్యూఢిల్లీ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : 'రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీల అమలు విషయంలో కేంద్రం మళ్లీ అదే పాట పాడింది. పార్లమెంట్ సమావేశాల్లో ప్రతి పక్షాలతో పాటు అధికార తెలుగుదేశం పార్టీ ఎంపీ లు చేసిన నిరసనలను పట్టించుకోలేదు. చివరి రోజు సమావే శంలోనైనా ఏదో ఒకటి ప్రకటిస్తారన్న సభ్యుల ఆశలు అడియా శలయ్యాయి. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా న్యాయం జరిగేవరకు పోరాటం చేయాలని టీడీపీ ఎంపీ లకు దిశానిర్ధేశనం చేశారు. మరోవైపు టీఆర్ఎస్ ఎంపీ కే. కేశవరావు పార్లమె ంట్‌లో ఎంపీలు చేస్తున్న పోరాటానికి మద్ద తు ప్రకటించారు...' ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి మొండిచేయి చూపారు. రాజ్య సభలోనూ జైట్లీ ఏపీ సమస్యలపై కీలక ప్రకటన చేస్తారని ఏపీ ప్రజలు, ఎంపీలు వేయికళ్లతో వేచి చూశారు. అయితే

మిగతా 6లో

మూడు దేశాల పర్యటనకు నరేంద్ర మోడీ



- ఢిల్లీ నుంచి జోర్డన్ బయలుదేరిన ప్రధాని మోడీ
- పాలస్తీనాలో పర్యటిస్తున్న తొలి భారత ప్రధాని మోడీ
- ఆరు నెలల క్రితం పాలస్తీనా బద్ధశత్రువు ఇజ్రాయెల్‌లో పర్యటించిన మోడీ
- ఆరోగ్య, మౌలిక వసతుల కల్పనపై దృష్టి
- ఆ దేశంతో పలు ఒప్పందాలు
- పాలస్తీనా ప్రజలకు మౌలిక వసతుల కల్పనపై మోడీ దృష్టి

వివరాలు 6లో

శ్రీశైల మల్లన్నకు వెంకన్న కానుక



మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైల మల్లికార్జునుడికి టీటీడీ తరపు పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఈవో అనిల్ కుమార్ సింఘాల్

అందరూ కలిస్తే ఏపీకి హోదా



- ఏపీ ప్రజల డిమాండ్లకు మద్దతు
- ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాలి
- న్యాయం జరగాలంటే అన్ని పార్టీలు ఏకమై పోరాడాలి: రాహుల్

11లో

విపక్షాలకు తొలి టెస్ట్ యూపీలోనే



- త్వరలో రెండు పార్లమెంట్ స్థానాలకు ఉపఎన్నికలు
- ఇటీవలే రాజస్థాన్ బైపోల్స్‌లో కాంగ్రెస్ ఘనవిజయం
- యూపీలోనూ గెలిస్తే మోడీ హవా తగ్గినట్టే
- సర్వశక్తులూ ఒడ్డనున్న కాంగ్రెస్
- ఇప్పటికే ప్రచార కార్యాచరణ రూపొందించిన కాంగ్రెస్
- విపక్షాలు కలిసే అవకాశం

వివరాలు 11లో

మాలేపై ఏం చేద్దాం?

రాజకీయ సంక్షోభంపై ఫోన్‌లో మాట్లాడుకున్న మోడీ, ట్రంప్

- ఈ ఏడాది తొలిసారి మాట్లాడుకున్న నరేంద్ర మోడీ, డొనాల్డ్ ట్రంప్
- మాల్దీవుల వ్యవహారంతో పాటు పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన వైట్ హౌస్

మాల్దీవుల్లో నెలకొన్న రాజకీయ సంక్షో భంపై భారత ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షు డు డొనాల్డ్ ట్రంప్ ఫోన్‌లో చర్చించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. అలా గే ఆఫ్ఘనిస్తాన్ పరిస్థితిపైనా,




వాషింగ్టన్ : ఇండో‌- పసిఫిక్ ప్రాంతంలో భద్రతా చర్యలు పెంపుపైనా ఇరు వురు నేతలు చర్చించినట్టు శ్వేతసౌధం తెలియజేసింది. మాల్దీవుల రాజకీయ సంక్షోభంపై ఇరువురు నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు అని వైట్ హౌస్ పేర్కొంది. మోడీ, ట్రంప్ మాట్లాడుకోవడం ఈ ఏడాది ఇదే తొలిసారి. మాల్దీ వుల్లో గత గురువారం రాజకీయ అస్థిర పరిస్థితులు తలెత్తా యి. జైలులో ఉన్న రాజకీయ ఖైదీలను విడుదల చేయాలన్న సుప్రీం కోర్టు ఆదే శాలతో దేశంలో ఒక్క సారిగా ప్రకంపనలు రేగాయి. వారిని ఉద్దేశపూర్వకంగా

మిగతా 6లో

న్యాయం జరిగే వరకు పోరాటం

- హామీలన్నీ అమలు చేసేంత వరకూ కేంద్రంపై ఒత్తిడి తెద్దాం
- ఎక్కడా తగ్గవద్దు
- మరింత దూకుడుగా వెళ్లాలని ఎంపీలకు దిశానిర్దేశం
- సస్పెండ్ చేసినా సరే
- బడ్జెట్ సమావేశాలు ముగిసిన తరువాత కూడా కేంద్రాన్ని నిలదీద్దాం
- ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు
- వారంలో ఎంపీలతో సమావేశం నిర్వహిస్తా
- అమరావతి నుంచి ఎంపీలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై ఆందోళనలు చేస్తున్నా కేంద్రం పట్టనట్లు వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఎంపీలతో అమరావతి నుంచి చంద్రబాబు శుక్రవారం ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్రం తీరు, పార్లమెంట్లో ఆందోళన వంటి అంశాలపై చర్చించారు. భవిష్యత్ కార్యాచరణపై ఎంపీలతో సమాలోచనలు చేశారు. కేంద్రం వ్యవహరిస్తోన్న తీరు అసంతృప్తిని మిగిల్చిందని ఎంపీలతో చంద్రబాబు అన్నారు. పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని సూచించారు. సస్పెండైనా వెనకడుగు వేయొద్దంటూ ఎంపీలను ఆదేశించారు. ఇవాళ రెండు సభల్లోనూ మరింత దూకుడుగా వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గురువారం రాత్రి దుబాయ్ నుంచి కూడా చంద్రబాబు టెలీకాన్ఫరెన్సో ఎంపీలతో మాట్లాడారు.

భారత వాయుసేనలో పాక్ గూఢచారి

- పాక్ కోసం పని చేస్తున్న భారత ఎయిర్ ఫోర్స్ అధికారి
- కెప్టెన్ అరుణ్ మార్వా అరెస్ట్
- సైనిక రహస్యాలను చేరవేస్తున్న అధికారి
- రహస్య ప్రాంతంలో విచారిస్తున్న భద్రతాధికారులు



న్యూఢిల్లీ : పాకిస్తాన్ తరఫున పని చేస్తూ, భారత సైనిక రహస్యాలను ఆ దేశానికి పంపిస్తున్నాడన్న ఆరోపణలపై ఓ ఉన్నతాధికారిని అరెస్ట్ చేయడం ఇప్పుడు సైనిక వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. వాయుసేనలో ఉన్న కెప్టెన్ అరుణ్ మార్వా ఇక్కడ గూఢచారిగా పని చేస్తూ ఎంతో సమాచారాన్ని పాక్‌కు చేరవేశాడని తెలుస్తోంది. ఐఎస్ఐ తదితర సంస్థలతో ఆయనకు సంబంధాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఢిల్లీ స్పెషల్ పోలీస్ సెల్ అరుణ్ మార్వాను అరెస్ట్ చేసింది. గత కొన్ని నెలలుగా ఆయన తన ఫోన్ నుంచి ఎన్నో ఫోటోలు, కీలక పత్రాలను ఐఎస్ఐకి చేరవేశాడని తెలుస్తోంది. ప్రస్తుతం అతనిని ఓ రహస్య ప్రాంతంలో విచారిస్తున్నామని తెలిపారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

ఏపీలో డెస్క్ ఎరా కంపెనీ



- విశాఖలో 500 మంది ఉద్యోగులతో కార్యాలయం
- డిటిపి పాలసీ ద్వారా రెంటల్ సబ్సిడీ
- నవ్యాంధ్రలో క్లౌడ్ హబ్ పాలసీ
- భారీగా పెట్టుబడులు పెడతాం
- ఐటి మంత్రి నారా లోకేశ్‌తో డెస్క్ ఎరా సీఈవో శశాంక్ భేటీ

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని డెస్క్ ఎరా కంపెనీ సీఈవో శశాంక్ దీక్షిత్ తెలిపారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్‌తో డెస్క్ ఎరా సీఈవో సమావేశమయ్యారు. విశాఖలో ఈ నెలలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంటామని ఈ సందర్భంగా శశాంక్ అన్నారు. విశాఖలో 500 మంది ఉద్యోగులతో త్వరలోనే కార్యకలాపాలు ప్రారంభిస్తామని తెలిపారు. పబ్లిక్, ప్రైవేట్ క్లౌడ్, మల్టీటెనన్సీ, వెబ్ సర్వీసెస్, ఇంటిగ్రేషన్ సర్వీసెస్‌ను డెస్క్ ఎరా కంపెనీ అందిస్తోంది. డెస్క్ ఎరా కంపెనీ సిఈఓ శషాంక్ దీక్షిత్,కో ఫౌండర్ సోమేష్ మిశ్రాతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. పబ్లిక్,ప్రైవేట్ క్లౌడ్,మల్టీ టేనన్సీ,వెబ్ సర్వీసెస్, ఇంటిగ్రేషన్ సర్వీసెస్ డెస్క్ ఎరా కంపెనీ అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో ఐటి అభివృద్ధి కోసం తీసుకొచ్చిన పాలసీలు, కల్పిస్తున్న రాయితీల గురించి వివరించిన మంత్రి నారా లోకేష్ వివరించారు. డిటిపి పాలసీ ద్వారా రెంటల్ సబ్సిడీ ఇస్తున్నామని, ఆఫీస్ స్పేస్ ఇబ్బందిని అధిగమించేందుకు ప్లగ్ అండ్ ప్లే విధానం లో కంపెనీలకు ఆఫీస్ స్పేస్ కల్పిస్తున్నామన్నారు. క్లౌడ్ కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా క్లౌడ్ హబ్ పాలసీ రూపొందించామని మంత్రి నారా లోకేష్ వారికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో కంపెనీ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని, విశాఖపట్నంలో ఈ నెలలో జరిగే సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ 2018 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తో ఒప్పందం చేసుకుంటామని, విశాఖపట్నంలో 500 మంది ఉద్యోగస్తులతో త్వరలోనే కార్యకలాపాలు ప్రారంభిస్తామని డెస్క్ ఎరా కంపెనీ సిఈఓ శషాంక్ దీక్షిత్ వెల్లడించారు.

అంతా ఇంతే!



అన్ని రాష్ట్రాలూ ఒకే సార్, తెలుగు రాష్ట్రాల్లో మాత్రం మొహం చూపించలేమంటున్నారు

నిరసనల మధ్య పార్లమెంట్ వాయిదా



- తగ్గని టీడీపీ నిరసనల ఉద్ధృతి
- నినాదాలతో హోరెత్తించిన టీడీపీ సభ్యులు
- నినాదాల మధ్యే బిల్లులను ప్రవేశపెట్టిన సభ్యులు
- సభను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించిన స్పీకర్
- ఏపీ డిమాండ్లపై ఎల్‌కే అద్వానీ స్పందన



న్యూఢిల్లీ : ఎంతకీ తెలుగు దేశం పార్టీ సభ్యుల నిరసనల ఉద్ధృతి తగ్గకపోవడంతో లోక్ సభ నడిపే పరిస్థితి లేదని చెబుతూ, బడ్జెట్ తొలి విడత సమావేశాలను వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ సుమి త్రా మహాజన్ శుక్రవారం ప్రకటించారు. తిరిగి మార్చి 5 (సోమవారం) ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమవుతుందని చెప్పారు. అంతకు ముందు 12 గంటలకు సభ ప్రారంభం కాగా, పలువురు సభ్యులు బిల్లులను ప్రవేశపెట్టే అవకా శాన్ని సుమిత్ర కల్పించారు. ఆ సమయంలోనూ వెల్‌లో టీడీపీ సభ్యుల నినాదాలు కొనసాగాయి. నినాదాల మధ్యే కొన్ని బిల్లులను సభ్యులు ప్రవేశ పెట్టగా, ఆ తరువాత సభను వాయిదా వేస్తున్నట్టు సుమిత్ర తెలిపారు. రాజ్యసభలోనూ గందరగోళ పరిస్థితి తొలగే పరిస్థితి కనిపించక పోవడంతో సభను మధ్యాహ్నం 2.30 గంటల వరకూ వాయి దా వేస్తున్నట్టు చైర్మన్ వెంకయ్య నాయుడు ప్రకటి ంచారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం జరిగిందని టీడీపీ, వైసీపీ ఎంపీ లు పార్లమెంటులో ఆందోళనలు చేస్తున్న విష యం తెలిసిందే. దీంతో

మిగతా 6లో


కేటీఆర్ సవాల్‌ను స్వీకరించే దమ్ము ఉత్తమ్‌కు లేదు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : టీ–పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రాజకీయజీవితం ముగింపు దశకు చేరుకుందని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఐటీ, పురపాలకశాఖల మంత్రి కేటీఆర్ సవాల్‌ను స్వీకరించే దమ్ము ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేదని ఆయన అన్నారు. ఉత్తమ్ జ్ఞానముండి మాట్లాడుతున్నారా? గడ్డలుమీసాలు పెంచితే 70 సీట్లు గెలుస్తారా? అని ప్రశ్నించారు. 70 సీట్లు కాదని, దమ్ముంటే ఏడు సీట్లు గెలవండి అంటూ ఆయన సవాల్ చేశారు. ఇప్పుడున్న సీట్లు కూడా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవదని, గ్రేటర్ లో ఒక్క సీటు కూడా గెలవని కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయమా అని తలసాని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వమే టీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అక్కసుతో కూడుకున్న విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మంత్రి తలసాని మీడియాతో మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి కాంగ్రెస్ హయాంలో అడ్వాన్స్ పేమెంట్లు తప్ప చేసిందేమీ లేదన్నారు. ప్రజలకు ఉపయోగపడు పనులనే తమ ప్రభుత్వం చేస్తుందని మంత్రి చెప్పారు. ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మట్లేదని, కాంగ్రెస్ నేతలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని తలసాని హెచ్చరించారు. గొల్లకుర్మలకు రూ. 45 లక్షలు ఇచ్చామని గుర్తు చేశారు.

పేదలు గొప్పగా బతకాలనే ఉద్దేశంతోనే డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించి ఇస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో హాస్టల్ విద్యార్థులకు తూకం వేసి అన్నం పెట్టారని, కానీ తమ ప్రభుత్వం కడుపు నిండా సన్న బియ్యంతో అన్నం పెడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందుతున్నాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను ఇప్పటి వరకు ఎవరూ చేయలేదన్నారు. అసత్యాలు మాట్లాడితే కేసు పెట్టే చట్టం తీసుకువస్తామని హెచ్చరించారు. నోటికి వచ్చినట్టు అవాస్తవాలు మాట్లాడితే చూస్తూ ఊరుకోమన్నారు. మరో వైపు పొత్తు పెట్టుకోకుండా బీజేపీ 10 స్థానాల్లో ఎపుడు గెలవలేదని అన్నారు.

అయోమయంలో చంద్రబాబు

- ముందు నుయ్యి...వెనుక గొయ్యి
- విభజన హామీలపై ముందుకు సాగేదెలా?
- పొత్తు విరమించుకుంటే పరిస్థితి ఏంటి?
- బీజేపీకి వైసీపీ దగ్గరవుతుందని భావన
- లోలోన మథన పడుతున్న చంద్రబాబు
- ఏపీ ఎంపీలను లెక్కచేయని కేంద్రం
- నిరసనలను పట్టించుకోని ప్రధాని మోడీ



(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి): విభజన హామీలపై లోక్‌సభ, రాజ్యసభలో కేంద్రం వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అయోమయంలో పడ్డారు. హామీలు నెరవేర్చని భారతీయ జనతాపార్టీతో పొత్తుపై పునరాలోచనలో ఉన్నారు. ఇప్పటికే తమ పార్టీ ఎంపీలతో ఆందోళనలు చేయిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మిత్రధర్మం పాటిస్తున్నా కేంద్రం ఏపీపై చూపుతున్న వివక్షపై లోలోన మదన పడుతున్నారు. ఓవేళ పొత్తు విరమించుకుంటే ప్రతిపక్ష వైసీపీ కేంద్రంలో భారతీయ జనతాపార్టీకి దగ్గరయితే వచ్చే ఎన్నికల్లో ఎదురయ్యే పరిణామాలను పరిశీలిస్తున్నారు. మరోవైపు ఏపీలో జనసేన పార్టీతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళితే ఎలా ఉంటుందన్న దానిపై కూడా పార్టీ సీనియర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చిస్తున్నట్లు సమాచారం. ఐదు రోజులుగా ఉభయసభల్లో టీడీపీ ఎంపీలు చేస్తున్న ఆందోళన బూడిదలో పోసిన పన్నీరైంది. ఐదు రోజులుగా వివిధ రూపాల్లో టీడీపీ ఎంపీలు చేస్తున్న నిరసనను కేంద్రం పట్టించుకోలేదు. టీడీపీ ఎంపీల ఆందోళనతో గురువారం సాయంత్రం లోక్‌సభలో ఏపీ సమస్యలపై మాట్లాడారు. మై ఫ్రెండ్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అని సంబోధిస్తూనే, ఏపీ పట్ల మాకు చాలా సానుభూతి ఉంది అంటూనే జైట్లీ మొండిచేయి చూపించారు. దీంతో టీడీపీ, వైసీపీ ఎంపీలు ఒక్కసారిగా వియ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. పార్లమెంట్‌లో జరుగుతున్న తీరుపై దుబాయ్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు నిశితంగా పరిశీలించారు. ఎంపీల టచ్‌లో ఉంటూ వారికి అక్కడి నుంచే దిశానిర్దేశం చేశారు. శుక్రవారం సాయంత్రం ఉభయసభలు వాయిదా పడుతాయనే ఉద్దేశంతో టీడీపీ ఎంపీలు తమ ఆందోళనను ఉధృతం చేసినా ప్రయోజనంలేక పోయింది. ప్రధాని నరేంద్ర మోడీ సైతం టీడీపీ ఎంపీల ఆందోళనను పట్టించుకోకపోవడం గమనార్హం. శుక్రవారం జైట్లీ రాజ్యసభలో కీలక ప్రకటన చేస్తారని భావించారు. ఈ రోజు మధ్యాహ్నం అరుణ్ జైట్లీ, అమిత్‌షాతో కేంద్రమంత్రి సుజనాచౌదరి మంతనాలు చేశారు. రాజ్యసభలో ప్రకటనలో ప్రస్తావించే అంశాలపై సుజనా సుదీర్ఘ చర్చించారు. అయితే రాజ్యసభలో జైట్లీ కీలక ప్రకటన చేస్తారని టీడీపీ ఎంపీలు ఆశగా ఎదురుచూశారు. రాజ్యసభలోనైనా మార్పు వస్తుందని వారు ఆశించారు. అయితే వీరి ఆశలపై జైట్లీ నీళ్లు చల్లారు. ఎలాంటి ప్రకటన చేయకపోగా పాత పాటే పాడారు. లోక్‌సభలోని సీన్ రాజ్యసభలోనూ పునరావృతమైంది. లోక్‌సభలో చెప్పిన విషయాలనే రాజ్యసభలోనూ మళ్లీ సేమ్ టూ సేమ్ రిపీట్ చేశారు. జైట్లీ ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో ఎంపీలు తీవ్ర నిరాశకు గురయ్యారు. టీడీపీ ఎంపీల ఆందోళనను కేంద్రం ఏమాత్రం పట్టించుకోవటం లేదు. ఐదు రోజులుగా టీడీపీ ఎంపీలు చేస్తున్న ఆందోళన బూడిదలో పోసిన పన్నీరైందని పలువురు చర్చించుకుంటున్నారు.

ఆంధ్రా అంటే ఎందుకంత వివక్ష: ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తామన్న ప్రత్యేక ప్యాకేజీ విషయంలో కేంద్రం మొండి చేయి చూపడంతో పార్లమెంట్‌లో నిరసనలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. అధికార, ప్రతిపక్షం అనే తేడా లేకుండా ఏపీ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆందోళన చేస్తూనే ఉన్నారు. ఇంత చేస్తున్నా, కేంద్రం మాత్రం పాత కథే చెబుతూ వస్తోంది. ప్రత్యేక హోదాకు సమానమైన ప్యాకేజీ ఇస్తామని హామీ ఇచ్చి దాన్ని కూడా నెరవేర్చలేకపోయింది. మరి కేంద్రం ఒక్క ఏపీ విషయంలోనే ఇలా చేస్తోందా? అంటే నేతలు అవుననే ఆరోపణలు చేస్తున్నారు. అయితే రాష్ట్రా ల విషయంలో కేంద్రం ప్రవర్తిస్తున్న తీరును వారు తప్పు పడుతున్నారు. విభజన తర్వాత రాష్ట్రం రూ. 16వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉందని కేంద్రానికి నివేదిక పంపితే ఇప్పటివరకు రూ. 3,950కోట్లు మాత్రమే ఇచ్చారు. కానీ హిమాచల్‌ప్రదేశ్‌కు మాత్రం ఇందుకు భిన్నంగా ఏటా రూ. 8వేల కోట్లు ఇస్తూ వస్తున్నారు. హిమాచల్ ప్రభుత్వం గత కొన్నేళ్లుగా రూ. 45వేల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. దీంతో ఆ రాష్ట్రానికి రెవెన్యూ లోటు కింద ఏటా రూ. 8000కోట్లు సమకూరుస్తోంది. అలాంటప్పుడు ఏపీకి మాత్రం ఎందుకు ఇవ్వరనిని ప్రశ్నిస్తున్నారు. అంతేగాక విభజన సమయంలో ఉత్తరాంధ్ర, రాయలసీమలోని వెనుకబడిన ఏడు జిల్లాలకు ఒడిశాలోని కోరావుట్–బోలంగిర్–కలహండి తరహాలోని స్పెషల్ ప్లాన్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్‌ల్లోని బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని అప్పటి ప్రధాని రాజ్యసభలో హామీ ఇచ్చారు. అయితే కేబీకే, బుందేల్‌ఖండ్ ప్యాకేజీల్లో రూ. 6వేల కోట్లు ఇస్తే ఆంధ్రా జిల్లాలకు మాత్రం రూ. 1050కోట్లు మాత్రమే ఇచ్చారు. దీన్ని బట్టి చూస్తుంటే కేంద్రం ఏపీపై వివక్ష చూపిస్తోందని ఆంధ్రా నేతలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపైనే గత కొన్ని రోజులుగా పార్లమెంట్ వేదికగా ఎంపీలు గళమెత్తుతున్నారు. అయినా కేంద్రం ఇస్తామన్న ప్యాకేజీపై మాత్రం స్పందించడం లేదు. పార్లమెంట్‌లో ఎంపీల ఆందోళనపై స్పందించిన కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ఎలాంటి స్పష్టమైన హామీలు ఇవ్వకపోవడం మరింత నిరాశకు గురిచేసింది. అటు ప్రధాని ప్రసంగంలోనూ ఏపీ ప్రయోజనాలు చర్చకు రాకపోవడం గమనార్హం.

టీడీపీ ఎంపీలకు సీఎం చంద్రబాబు ఫోన్: టీడీపీ ఎంపీలకు సీఎం చంద్రబాబు ఫోన్ చేశారు. విభజన హామీలపై నిర్దిష్ట కాలప్రకటన వచ్చేవరకు పార్లమెంట్‌లో నిరసనలు కొనసాగించాలని ఆదేశించారు. దుబాయ్ నుంచి ఎంపీలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. లోక్‌సభలో జైట్లీ ప్రకటనతో సీఎం చంద్రబాబు అసంతృప్తి చెందిన విషయం తెలిసిందే. కేంద్రం తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో నిరసనలు కొనసాగించాలని నిర్ణయించారు. సీఎం ఆదేశాలతో టీడీపీ ఎంపీలు ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అయిదు రోజులుగా నిరసనల ఉధృతి పెంచారే తప్ప తగ్గించలేదు. స్పీకర్ సుమిత్రా మహాజన్ వారించినా, కేంద్ర మంత్రులు సర్దిచెప్పాలని చూసినా వెనకడుగు వేయలేదు. సభ ప్రారంభమైనప్పటి నుంచి ముగిసేవరకూ నినాదాలు చేశారు. స్పీకర్ పోడియం చుట్టుముట్టి ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. ఏపీకి జరిగిన అన్యాయాన్ని తెలియజేశారు. పార్లమెంట్ సాక్షిగా ఏపీకి జరుగుతున్న అన్యాయాన్ని దేశం మొత్తానికి తెలియజేశారు. అయితే శుక్రవారం పార్లమెంట్‌లో జైట్లీ రాజ్యసభలో ఏపీకి మొండిచేయి చూపించారు. జైట్లీ మరోసారి ఏపీ సమస్యలపై ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన హామీలపై పార్లమెంట్‌లో నిరసనలు కొనసాగించాలని ఎంపీలకు ఆదేశించారు.

భయపడాల్సింది ప్రజలకు.. మోడీకి కాదు

ఎన్.రఘు వీరారెడ్డి



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: ఏపీ ఎంపీలు భయపడాల్సింది ప్రజలకు ప్రధాని మోడీకి కాదని ఏపీ పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి అన్నారు. ఎంపీలు ఇక్కడ డ్రామాలు ఆడుతున్నారన్నది ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఎంపీలు రాజీనామా చేస్తే అందరం కలిసి ప్రజా క్షేత్రంలో పోరాటం చేద్దామని రఘువీరా పిలుపునిచ్చారు. కేంద్రబడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై ఢిల్లీ ఏపీ భవన్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నేతలు నిరసనకు దిగారు. ఏపీపీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి, ఎంపీ కేవీపీ రామచంద్ర రావు, జేడీ శీలం తదితర నాయకులు ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మీడియా మాట్లాడుతూ బీజేపీ నేతలు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. ఇప్పుడు టీడీపీ ప్రజలను వంచిస్తోందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. టీడీపీ, వైసీపీ ఎంపీలు రాజీనామాలు చేస్తే కేంద్రం దిగొస్తుందని అన్నారు. నాలుగేళ్ల క్రితం రాష్ట్ర విభజన జరిగిన నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీల ఆమోదంతో విభజింపబడిన ఏపీకి న్యాయం చేయాలని ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హోదాతోపాటు చట్టంలో అనేక అంశాలు, హామీలు పార్లమెంట్ సాక్షిగా ఇస్తే కాంగ్రెస్ కంటే ఇంకా ఎక్కువ మేలు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా ఎన్డీయే ప్రభుత్వం కళ్లు తెరవాలని, ఏపీకి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం స్పందించాలని రఘువీరా సూచించారు. ఎంపీలందరూ రాజీనామాలు చేస్తే కేంద్రం దిగొస్తుందని ఆయన మరోసారి అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఏపీకి ప్రత్యేక హోదా ఎందుకివ్వరు?

కాంగ్రెస్ పార్టీ ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరి



న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీకి ప్రత్యేక హోదా ఎందుకివ్వరు? అని కేంద్రాన్ని కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరి సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం రాజ్యసభలో మాట్లాడిన ఆమె ఏపీకి ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన జరుగుతున్న సమయంలో ఇదే సభలో అందరూ ఉన్నారన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విభజన సమయంలో ఇదే సభలో హామీలిచ్చాం. అమలు చేయాల్సిన బాధ్యత మీకు లేదా? అని ఆమె ఆగ్రహానికి లోనయ్యారు. అసలు ప్రత్యేక హోదా ఇవ్వడానికి కేంద్రానికి ఉన్న ఇబ్బంది ఏంటి? అని రేణుకా చౌదరి ప్రశ్నల వర్షం కురింపించారు. తెలుగు రాష్ట్రాలను కేంద్రం పట్టించుకోవడమే మానేసిందన్నారు. కాగా ఇదివరకే టీఆర్ఎస్ ఏపీ ఎంపీల నిరసన మద్దతు తెలిపింది. విభజన హామీలన్నీ అక్షరాలా అమలు చేయాలని ఎంపీ కవిత డిమాండ్ చేశారు. తాజాగా కాంగ్రెస్ కూడా ఏపీకి మద్దతిచ్చి కేంద్రంపై మాటల యుద్ధం ప్రారంభించింది.

అమిత్ షా నన్ను మందలించలేదు

★నా గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోంది
★టీడీపీ, వైసీపీలు మైలేజ్ కోసం పాకులాడుతున్నాయి
★బీజేపీ ఎమ్మెల్సీ సోమువీర్రాజు

రాజమహేంద్రవరం,సూర్యబ్యూరో: బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా తనను మందలించారని వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని ఏపీ బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కావాలంటే తన కాల్ డేటా చూసుకోవచ్చని చెప్పారు. తన గొంతును నొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆయన అన్నారు. తనను వైసీపీ కోవర్టు అంటూ చేస్తున్న ఆరోపణలు వింటుంటే నవ్వొస్తోందని చెప్పారు. ఏపీలో మైలేజీ కోసమే టీడీపీ, వైసీపీలు పాకులాడుతున్నాయని విమర్శించారు. పవన్ ప్రకటించిన జేఏసీ ఏర్పాటు మంచిదేనని చెప్పారు. రాష్ట్రంలో అనిశ్చిత వాతావరణం నెలకొందని దానికి ఫుల్ స్టాప్ పెట్టాలని అన్నారు. తన ఊపిరి ఉన్నంత వరకు జాతీయ రాజకీయాలపై మాట్లాడుతూనే ఉంటానని చెప్పారు., ఏపీ ప్రభుత్వం మధ్య జనసేనాని పవన్‌కల్యాణ్ జేఏసీ మధ్యవర్తిత్వం వహించాలని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు సూచించారు. మా వాదన నిజమో?రాష్ట్ర ప్రభుత్వ వాదన నిజమో? జేఏసీలో ఉన్న లోక్‌సత్తా నాయకుడు జయప్రకాష్ నారాయణ లాంటి మేధావులు తేల్చాలి. జేఏసీ ఏర్పాటు చేసే ముందు మేధావులు ఢిల్లీ వెళ్లి కేంద్రం వద్ద అనుమానాలను నివృత్తి చేసుకోవాలి. ఏపీకి అన్యాయం చేసిన కాంగ్రెస్ సాయాన్ని టీడీపీ కోరుతోంది. ప్రజలను గందరగోళపరిచే విషయంలో టీడీపీ–వైసీపీ నేతలు పోటీపడుతున్నారు అని సోము వీర్రాజు ఆరోపించారు.

వ్యవసాయ రంగానికి నీతి ఆయోగ్ ప్రాధాన్యత

నీతి ఆయోగ్ సభ్యుడు రమేష్ చంద్



అమరావతి, సూర్య బ్యూరో : వ్యవసాయ రంగానికి నీతిఆయోగ్ ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు మద్దతు ధర ఇవ్వడంపై దృష్టిపెట్టామని నీతి ఆయోగ్ సభ్యుడు రమేష్ చంద్ తెలిపారు. రైతుల ఆత్మహత్యలు నివారణకు చర్యలు తీసుకుంటామని, ఆధునిక సాంకేతికతను వినియోగించి మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు ఆర్థిక భారం తగ్గించేందుకు సేంద్రీయ వ్యవసాయం అమల్లోకి తెస్తున్నామని, ఏపీకి ప్రత్యేక హోదా తనపరిధిలో అంశం కాదని, ప్రధాని మోదీ దానిపై స్పందిస్తారని రమేష్ చంద్ తెలిపారు. ఆర్టీజీఎస్ కేంద్రాన్ని తిలకిస్తున్న నీతీ అయోగ్ సభ్యులు రమేష్ చంద్ తిలకించారు. ఆయనతో పాటు ఆర్టీజీఎస్ సీఈఓ ఏబాబు, వ్యవసాయశాఖ కమీషనర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

12 నుంచి జల సంరక్షణ ఉత్సవం

- 116 రోజులు నీరుప్రగతి-జలసంరక్షణ ఉద్యమం
- జూన్ లో నీటి సంఘాలకు ఎన్నికలు
- నీరు-ప్రగతి ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో మంత్రి దేవినేని ఉమా



వెలగపూడి, సూర్య సచివాలయ ప్రతినిధి : ఈ నెల 12 నుంచి జూన్ 7వ తేదీ వరకు 116 రోజులు నీరుప్రగతి–జలసంరక్షణ రెండవ విడత ఉద్యమ కార్యక్రమం ఓ ఉత్సవంలాగా నిర్వహించనున్నట్లు జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చెప్పారు. సచివాలయం 5వ బ్లాక్ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం జరిగిన నీరు–ప్రగతి ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో నీరు–చెట్టు పనుల ప్రగతిని సమీక్షించారు. వచ్చే ఏడాదికి రూపొందించిన పనుల ప్రణాళికపైన, జల సంరక్షణ ఉద్యమంలో చేపట్టే పనులపైన చర్చించారు. చేపట్టిన పనులను, పూర్తి చేసిన పనుల వివరాలను సంబంధిత శాఖల అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి దేవినేని, జలవనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్ లు పనుల విషయమై శ్రీకాకుళం, అనంతపురం, ప్రకాశం, చిత్తూరు జిల్లా కలెక్టర్లతో కూడా మాట్లాడారు. నీటి సంఘాల భాగస్వామ్యంతో జల సంరక్షణ ఉద్యమంలో చేపట్టే చెరువుల మరమ్మతులు, చెరువుల అనుసంధానం, కాలువల్లో పూడిక తొలగింపు, చెక్ డ్యామ్‌ల నిర్మాణం, ఊట గుంటల నిర్మాణం, నేలలో తేమ పెంపు పనులు, వాననీటి సంరక్షణ, కాంటూర్ కందకాలు, రాక్ ఫిల్ డ్యామ్స్, అటవీ సరిహద్దు కందకాలు, భూగర్భజలాల పెంపు, ఊరూరా జలగణన, ఇతర జల సంరక్షణ నిర్మాణాలపై చర్చించారు. వర్షాలు పడిన వెంటనే నీరు భూమిలో ఇంకే ఏర్పాట్లు చేసినట్లు అధికారులు చెప్పారు. పెరిగిన భూముల సాగు, పంటల విస్తీర్ణం, సాగు నీరు, నివాస ప్రాంతాలకు త్రాగునీరు, వనసంరక్షణ సమితులు, ఫారంపాండ్స్, బోర్ వెల్స్ రీఛార్జి, చెరువులలో నీటి నిల్వ, వాటర్ షెడ్ల ఏర్పాటు తదితర అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయాల్సిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కడప జిల్లాలో చెక్ డ్యామ్ ల నిర్మాణం బాగుందని ప్రశంసించారు. అక్కడ భూగర్భ జలాలు గణనీయంగా పెరిగినట్లు తెలిపారు. అక్కడ అభివృద్ధిని పరిశీలించమని అధికారులకు చెప్పారు. జూన్‌లో నీటి సంఘాలకు ఎన్నికలు జరుగుతాయని, తగిన ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో జలవనరులు, గ్రామీణాభివృద్ధి, భూగర్భ జలాలు, అటవీ, ఆంధ్రప్రదేశ్ శాటిలైట్ అప్లికేషన్ సెంటర్, వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య, పశుసంవర్ధక, గ్రామీణ నీటిసరఫరా, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేటీఆర్ 10,00,000


- ట్విట్టర్ ఖాతాలో ఫాలోయర్స్
- ఫాలోయర్స్‌కు మిలియన్ థ్యాంక్స్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: సామాజిక మాధ్యమాల్లో ఎప్పుడూ చురుగ్గా ఉండే ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఓ మైలురాయిని చేరుకున్నారు. ట్విటర్ ఫాలోయర్లకు సంబంధించి మిలియన్ జాబితాలో ఆయన చేరారు. ప్రస్తుతం కేటీఆర్ ట్విటర్ ఖాతాను అనుసరిస్తున్న వారి సంఖ్య పదిలక్షలు దాటింది. తన కార్యక్రమాలు, పర్యటనలకు సంబంధించిన వివరాలతో పాటు ప్రభుత్వానికి సంబంధించిన వివిధ పథకాలు, వాటి ప్రభావం తదితర విషయాలను కేటీఆర్ ఎప్పటకప్పుడు ట్విటర్ ద్వారా పంచుకుంటూ ఉంటారు. పలువురు వినతులు, ఫిర్యాదులను కూడా ట్విటర్ వేదికగానే ఆయన దృష్టికి తీసుకొస్తున్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో ఉన్నవారి, ప్రభుత్వ సాయం కోరే వివరాలను అందులో పొందుపర్చడం, వాటిపై కేటీఆర్ స్పందించి ప్రభుత్వం తరపున తగు సాయం అందేలా చూస్తున్నారు. తనను అనుసరిస్తున్న వారి సంఖ్య మిలియన్‌కు చేరిన సందర్భంగా లెట్స్ స్టే కనెక్టెడ్ అని ఆయన స్పందించారు. మంత్రికి చెందిన ట్విట్టర్ అకౌంట్ ఖాతాకు క్రేజీ పెరిగింది. ట్విట్టర్‌లో కేటీఆర్ ఫాలోవర్స్ సంఖ్య 10 లక్షలు దాటింది. ఈ సందర్భంగా మినిస్టర్ కేటీఆర్ ట్వీట్ చేశారు. తనను ఫాలో అవుతున్న నెటిజన్లందరికీ మిలియన్ థ్యాంక్స్ అని కేటీఆర్ చెప్పారు. రాష్ట్రంలో కానీ, దేశ, విదేశాల్లో ఎక్కడికి పోయినా తను చేస్తున్న ప్రతి పనిని ఎప్పటికప్పుడు ట్విట్టర్ ద్వారా ప్రజలకు తెలియబరుస్తున్నారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, అభివృద్ధి పనులను ట్విట్టర్‌లో పోస్టు చేస్తూ.. ప్రభుత్వ పనితీరును తెలియజేస్తున్నారు. అంతేకాదు.. ట్విటర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులపై తక్షణమే స్పందించి.. సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఆ సమస్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో కేటీఆర్‌కు ట్విట్టర్‌లో ఫాలోవర్స్ సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోంది. తనకు నచ్చిన సన్నివేశాన్ని పదిమందికి తెలియజేసేందుకు.. ట్విట్టర్‌ను ఉపయోగించుకొని ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు మంత్రి కేటీఆర్.

చంద్రబాబుపై నిఘా పెట్టాలి

సీఈసీని కోరిన ఎంపీ విజయసాయిరెడ్డి



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో విపక్ష ఎమ్మెల్యేలను అధికార టీడీపీ ప్రలోభాలకు గురి చేస్తోందని కేంద్ర ఎన్నికల సంఘానికి వైసీపీ ఫిర్యాదు చేసింది. ఎంపీ వి. విజయసాయిరెడ్డి శుక్రవారం ప్రధాన ఎన్నికల కమిషనర్ ఓపీ రావత్‌ను కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం విచ్చలవిడిగా అవినీతి పాల్పడుతూ, ఆ సొమ్ముతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కొంటోందని ఆరోపించారు. వైసీపీ ఎమ్మెల్యేలపై తప్పుడు కేసులు పెడుతూ వేధిస్తోందన్నారు. రాజ్యసభ ఎన్నికల సమయంలో కొంత మంది ఎమ్మెల్యేలను అరెస్ట్ చేయాలని కుట్ర పన్నుతోందని వెల్లడించారు. మా పార్టీకి చెందిన 67 మంది ఎమ్మెల్యేల్లో 23 మందిని రూ. 10 నుంచి 20 కోట్లు ఇచ్చి టీడీపీ ప్రభుత్వం కొనుగోలు చేసింది. మిగతా 44 మందిలో కనీసం నలుగుర్ని కొనాలని ప్రయత్నిస్తోంది. ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 25 కోట్లు ఆఫర్ చేసినట్టు మా దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని సీఈసీ దృష్టికి తీసుకెళ్లాం. రాజ్యసభ ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్‌లను ఉమ్మడి రాజధాని హైదరాబాద్‌లో పెట్టాలని, కేంద్ర బలగాలతో ఎమ్మెల్యేలకు రక్షణ కల్పించాలని కోరాం. తప్పుడు కేసులు పెట్టకుండా చూడాలని, ప్రత్యేక పరిశీలకుడిని నియమించి ఎన్నికలను పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశాం. గతంలో తెలంగాణలో ఓటుకు కోట్లు కేసులో చంద్రబాబు ఇరుకున్నారు. అలాగే ఏపీ ప్రభుత్వ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కేంద్రం నిఘా పెట్టాలని కోరాం." అని విజయసాయిరెడ్డి తెలిపారు.

మంత్రి పరిటాల వర్గానికి ఎదురుదెబ్బ : వైసీపీ నేత కేసుపై కోర్టు తీర్పు

మంత్రి పరిటాల సునీత వర్గానికి అనంతపురం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. వైసీపీ రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి 2011లో దాఖలు చేసిన పరువునష్టం కేసు విచారణ పూర్తి అయింది. మంత్రి సునీత సమీప బంధువు ఎల్. నారాయణ చౌదరి రూ. 10 లక్షలు, ఆంధ్రజ్యోతి సిబ్బంది లక్ష రూపాయలు చెల్లించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. జూబ్లీ హిల్స్ కారుబాంబు కేసులో తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని తోపు దుర్తి ప్రకాశ్‌రెడ్డి కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కేసును విచారించిన న్యాయ స్థానం ప్రకాశ్‌రెడ్డికి, ఈ కేసుకు ఎటువంటి సంబంధం లేదని తీర్పు ఇచ్చింది. అనవసరంగా ఆయనపై దుష్ప్రచారం చేసినందుకు తగిన మూల్యం చెల్లించా లని తీర్పు వెలువరించింది. తీర్పు పట్ల తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

టీపై ఆశలు లేవని ముందే తెలుసా

- తెలంగాణలో ఒంటరి పోరుఅంటూనే రహస్య సర్వేలు
- 2014లో టీడీపీతో కలిసి పోటీ చేసినా ప్రభావం చూపని వైనం
- దక్కినవి 5 ఎమ్మెల్యే సీట్లు, ఒక ఎంపీ సీటు మాత్రమే
- ఒంటరి పోరుతో ఉన్న సీట్లు హుళక్కేనా?



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాబోయే సార్వత్రిక ఎన్నికలల్లో తెలంగాణ రాష్ట్రంలో ఒంటరిగా పోటీచేసి అధికారంలోకి రాలేమని బీజేపీ అగ్రనేతలు ముందుగానే పసిగట్టారా..? టీఆర్ఎస్ ప్రభుత్వంపై రాష్ట్ర బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నా.. అందుకోసమే మౌనం పాటిస్తూ.. కేంద్రమంత్రులు టీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రశంసల జల్లు కురిపించారా..? అందులో భాగంగానే కేంద్ర మంత్రి వర్గం నుండి దత్తాత్రేయను తొలగించారా..? అంటే ఈ ప్రశ్నలన్నింటికీ దాదాపుగా..అవుననే సమాధానాలు రాజకీయ విశ్లేషకుల నుంచి వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఒంటరిగానే పోటీ చేస్తామని బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా స్పష్టం చేసినప్పటికీనీ పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. అలాగే బీజేపీ జాతీయ కార్యవర్గం తెలంగాణాలో పొత్తులపై రహస్యంగా సర్వే నిర్వహిస్తోన్నట్లు సమాచారం. గత ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీ చేసినా ఒక్క గ్రేటర్ హైదరాబాద్ నగరానికి మాత్రమే పరిమితమైన బీజేపీ 5 ఎమ్మెల్యే, ఒక ఎంపీ స్థానాన్ని మాత్రమే నిలబెట్టుకుంది. గత మూడన్నరేళ్లుగా ప్రభుత్వంపై అలుపెరుగని పోరాటం చేస్తోన్నా ఆశించిన మేరకు ప్రజల నుంచి స్పందన రావడం లేదనే చెప్పాలి. ఇక 2014 ఎన్నికలల్లో టీడీపీ గెలిచిన 15 ఎమ్మెల్యే సీట్లలో గ్రేటర్ హైదరాబాద్‌లోనే 12 సీట్లు గెలవడం తెలిసిందే. టీడీపీలోని 12 మంది గులాబీ గూటికి చేరడంతో ఆ పార్టీ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్న మాట వాస్తమనే చెప్పాలి. తాజాగా టీడీఎల్పీ నేతగా ఉన్న రేవంత్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేయడంతో రాజకీయ దుమారం చెలరేగింది. ఇక ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలలో ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య టీడీపీ గడప తొక్కడం లేదు. సండ్ర వెంకట వీరయ్య మాత్రమే టీడీపీ గొంతును వినిపిస్తున్నారు. ప్రస్తుతం మారిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో తెలంగాణాలో టీడీపీ, వామపక్ష పార్టీలతో కలసి పోటీ చేసినా బీజేపీ అధికారంలోకి రావడం కష్టమనే చెప్పాలి. గత ఎన్నికల సందర్భంగా దేశమంతా నరేంద్రమోదీ హవా కొనసాగినా..ఆ మంత్రం తెలంగాణలో పనిచేయలేదన్న విషయం అందరికీ తెలిసిందే. ఇక తెలంగాణాలో మేమే ప్రత్యామ్నాయం అంటూ ఒంటిరి పోరుకు సై అంటూ స్థానిక బీజేపీ నేతలు సవాళ్లు విసురుతున్న సంగతి తెలిసిందే. కాగా..తాజా బడ్జెట్ కేటాయింపులు, నోట్ల రద్దు, జీఎస్టీ వంటి అంశాలపై తెలంగాణ ప్రభుత్వం సైతం భిన్న స్వరం వినిపించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఒక వైపు సమర్థిస్తూనే..మరో వైపు ప్రజల పక్షాన వారు పడుతున్న కష్టాలను ఏకరువు పెట్టింది. దీంతో ప్రతిపక్షాలు సైతం ప్రభుత్వ తీరును విమర్శించిన సంగతి తెలిసింది.

బీజేపీ ఒక్కటే ప్రత్యామ్నాయం : లక్ష్మణ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: మహిళలను వివస్త్రను చేసి బతుకమ్మ ఆడించిన నిజాంను తెలంగాణ సీఎం కేసీఆర్ పొగుడుతున్నారని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కె. లక్ష్మణ్ మండిపడ్డారు. లక్ష్మణ్ ఆధ్వర్యంలో పలువురు ఆదిలాబాద్ ,తాండూరుకి చెందిన జడ్పీటీసీ, సర్పంచ్‌లు, కార్యకర్తలు శుక్రవారం పార్టీలో చేరారు. విలేకరులతో మాట్లాడుతూ..కేసీఆర్ అవినీతిని ఎండగట్టాలంటే బీజేపీ ఒక్కటే ప్రత్యామ్నాయంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. 19 రాష్ట్రాల్లో ఏవిధంగా అధికారంలోకి వచ్చామో తెలంగాణలో కూడా అదేవిధంగా అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రోజూవారీ ప్రక్రియగా బీజేపీలో అనేక మంది చేరుతున్నారని అన్నారు.

తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా అధికారంలోకి వచ్చి దోచుకుంది దాచుకుంది తప్ప చేసిందేమీ లేదన్నారు. అమిత్ షా, మోదీ ఇద్దరూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని నమ్మే తమ పార్టీ వైపు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. దళారి వ్యవస్థ మోదీ ప్రభుత్వంలో లేదని, మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ అందరి చూపు తమ పార్టీ వైపు చూసేలా చేస్తున్నారని అన్నారు. మహిళల ఆత్మ గౌరవం కాపాడేందుకు మరుగుదొడ్ల నిర్మాణం మోదీ చేపట్టారని తెలిపారు.

తెలంగాణలో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వైఫల్యాలను ఎండగట్టేందుకు బీజేపీనే ప్రత్యామ్నాయమని, ఇప్పుడున్న పార్టీలన్నీ కేవలం ప్రచారం కోసమే చూస్తున్నాయని దుయ్యబట్టారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వ్యక్తిగత దూషణలకు దిగుతూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో భూ కుంభకోణాలు అధికమైపోయాయని, ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానించారు. బీసీ సంగ్రామ సభ జరపబోతున్నామని, అంతే కాకుండా నిరుద్యోగ, రైతు, మహిళల సమస్యలపై భవిష్యత్‌లో పోరాడుతామని తెలిపారు. రాబోయే రోజుల్లో చాపకింద నీరులా చేరి ఈ రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు ఎండగట్టి అధికారంలో వచ్చే విధంగా పోరాడుతామని చెప్పారు.

టీఆర్ఎస్‌ను బ్రోకర్ పార్టీ అంటే ఏం చేస్తారు?

- మీడియాలో ఆర్భాటం కోసమే ఈతరహా వ్యాఖ్యలు
- రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీకి కనీస గౌరవం ఇవ్వరా?
- జుగుప్సాకరంగా ఉన్న కేటీఆర్ మాటలతీరు
- రాజకీయ అహం, దిగజారుడుతననానికిది నిదర్శనం
- ఎంత చెప్పినా టీఆర్ఎస్ నేతల వైఖరి మారడం లేదు
- సీఎల్పీ నేత జానారెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ లోఫర్‌పార్టీ అన్నప్పుడు... ప్రతిగా టీఆర్ ఓ బ్రోకర్ పార్టీ అని ఎవరైనా అంటే ఏం చేస్తారని కాంగ్రెస్ శాసనసభాపక్షనేత కే.జానారెడ్డి ప్రశ్నించారు. మీడియాలో ఆర్భాటం కోసమే ఈతరహా వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని కాలి గోరుతో పోల్చారని, మరి కాళ్ళు పట్టుకున్న సంగతి మరిచిపోయారా? అంటూ పరోక్షంగా రాష్ట్ర మున్సిపల్, ఐటీశాఖల మంత్రి కేటీరామారావుపై విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి కనీస గౌరవం ఇవ్వకపోవడం ప్రజలనూ బాధిస్తుందని జానారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి, మాజీమంత్రి గీతారెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, సంపత్‌లతో కలిసి అసెంబ్లీ మీడియాహాల్‌లో విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాహుల్‌నుద్దేశించి, దేశ స్వాతంత్ర్య సాధనలో కీలకపాత్రపోషించిన కాంగ్రెస్‌పార్టీపై కేటీఆర్ మాటల తీరు జుగుప్సాకరంగా ఉందని ఆక్షేపించారు. మొదటి నుంచి టీఆర్ఎస్ తీరు మారటం లేదని, కేటీఆర్ వాడిన పదజాలాన్ని సీఎల్పీ నేతగా నేను ఖండిస్తున్నానని జానారెడ్డి చెప్పారు. ఇది రాజకీయ అహం, దిగజారుడు తనానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ఎదుటి వారిని చులకన చేస్తే వారు ఉన్నతం అనుకోవడం మంచిది కాదని చెప్పారు. ఏహ్యమైన మాటలు టీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారాయన్నారు. రాజకీయాల్లో సంస్కారం, వ్యవహారశైలి గురించి ప్రతీసారి నేను గుర్తు చేస్తూనే ఉన్నానని చెప్పుకొచ్చారు. గతంలో రోజూ నా చుట్టు తిరిగినోళ్లు, ముఖ్యమంత్రులు , మంత్రులు అయ్యారని చులకనగా చూస్తాన్నానా? అని ప్రశ్నించిన ఆయన, లేదుకదా! అంటూ వారి హోదాకు తగిన గౌరవం ఇస్తున్నానని పేర్కొన్నారు. అలాగే అధికార పార్టీ నేతలకు కూడా మొదటి నుంచి సభ్యతతో మెదగాలని చెబుతున్నా, కానీ, వారి తీరు ఎంత మాత్రం మారటం లేదు అని జానారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, టీఆర్ఎస్‌పార్టీ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నా, కాంగ్రెస్ వాళ్లకు మాత్రం తాను అదే రీతిలో స్పందించవద్దని సూచించానన్నారు. కానీ, అది అలుసుగా తీసుకుని ఇలాంటి పదజాలం వాడటం సంస్కారం అనిపించుకోదని ఆయన హితవు పలికారు. ఇలాంటి మాటల వల్ల రాజకీయ విలువలు దిగజారుతాయన్నారు. మాట్లాడాలంటే, తాము మాట్లాడగలమని జానా అన్నారు.

టీఆర్ఎస్ ఎంపీలు నోటికి బట్టకుని కూర్చున్నారా? : జీవన్‌రెడ్డి

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటును ప్రధాని మోదీ అవమానిస్తే టీఆర్ఎస్ ఎంపీలు నోటికి బట్టకట్టుకొని కూర్చున్నారంటూ సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మోదీ ప్రభుత్వానికి లొంగిపోయిందని, సీబీఐ కేసులకు భయపడి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతోందని ధ్వజమెత్తారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అరకొర నిధుల కేటాయిస్తే, టీఆర్ ఎస్ ఎంపీలు ఎందుకనీ ప్రశ్నించడం లేదని నిలదీశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తి ఎక్కడకు పోయిందని ప్రశ్నించారు. జైతెలంగాణ నుంచి జై ఆంధ్రగా కేసీఆర్ మారిపోయారని విమర్శించారు.

దేశాలు తిరిగి ఇదే నేర్చుకున్నావా? : మాజీ మంత్రి గీతారెడ్డి

తెలంగాణ ఐటీ మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు గీతారెడ్డి మండిపడ్డారు. విదేశాల్లో ఉన్నత విద్య చదువుకున్న మంత్రి ఇలా మాట్లాడటం భావ్యమేనా అని ప్రశ్నించారు. ఒకప్పుడు తెలంగాణ కోసం ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు సోనియాగాంధీ దగ్గర మోకరిల్లారని.. అందులో మీ పిల్లలు కూడా ఉన్నారని వ్యాఖ్యానించారు. ఆరోజు రాహుల్ గాంధీ పప్పు అనిపించే అక్కడికెళ్లారా అంటూ విమర్శించారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు గాని, ఇతర టీఆర్ఎస్ నేతలకు లేదన్నారు. తమ పార్టీ అధ్యక్షుడు పప్పు కాదని, గుజరాత్ ఎన్నికల్లో మోదీని రాహుల్ గాంధీ ముప్పుతిప్పలు పెట్టిన సమర్ధ నాయకుడన్నారు.

శాస్త్ర సాంకేతికతతో పంట దిగుబడి పెంచుకోవాలి

వ్యవసాయశాఖమంత్రి పోచారం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : శాస్త్ర సాంకేతికతను ఉపయోగించి రైతులు పంట దిగుబడిని పెంచుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శుక్రవారం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో అగ్రిటెక్ సౌత్ – 2018 సదస్సును ముఖ్యఅతిథిగా హాజరయి ఆయన ప్రారంభించారు. ఈ సదస్సు మూడు రోజుల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అప్పు అవసరం లేకుండా రైతు వ్యవసాయం చేసినప్పుడే రైతుకు స్వాతంత్ర్యం వచ్చినట్లు అని అన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి రైతులకు పంట పెట్టుబడి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ. 4వేలు ఇవ్వబోతున్నామని చెప్పారు. పంటలకు మద్దతు ధర నిర్ణయించడం కేంద్రం పని అన్న ఆయన, పసుపు మద్దతు ధర కోసం కేంద్రాన్ని అనేకసార్లు కోరామని పోచారం శ్రీనివాస్‌రెడ్డి గుర్తు చేశారు.

మేడారం హుండీ ఆదాయం రూ. 9.06 కోట్లు

గతం కన్న మిన్నగా ఆదాయం



వరంగల్: మేడారం సమ్మక్క–సారక్క మహాజాతర హుండీ లెక్కింపు కొనసాగుతుంది. గత నాలుగు రోజులుగా హుండీల లెక్కింనె కొనసాగు తుంది. వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండలోని టీటీడీ కల్యాణమండపంలో హుండీల లెక్కింపును చేపట్టిన విషయం తెలిసిందే. నాలుగోరోజు 109 హుండీల లెక్కింపు ద్వారా రూ. 1.70 కోట్లు ఆదాయం సమకూరింది. ఇప్పటివరకు 399 హుండీల లెక్కింపును పూర్తిచేయగా ఆదాయం రూ. 9.06 కోట్లుగా తేలింది. ఇది గత మేడారం జాతరలో వచ్చిన రూ. 8 కోట్ల 91 లక్షల మార్కును దాటినట్లు డిప్యూటీ కమిషనర్ రమేష్‌బాబు తెలిపారు.

శనివారం పనిదినమే

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః అన్ని ప్రభుత్వ కార్యాలయాలు శనివారంనాడు యథావిధిగా పనిచేయనున్నాయి. రెండో శనివారం అయినప్పటికీ అన్ని కార్యాలయాలకు పనిదినంగా ప్రభుత్వం ప్రకటిస్తూ ఉత్తర్వులు వెలువరించింది. జనవరి 1న సెలవు ఇచ్చినందున శనివారంనాడు కార్యాలయాలన్నీ యథావిధిగా పనిచేయనున్నాయి. విద్యాసంస్థలు సైతం శనివారం కొనసాగనున్నాయి. ఈ మేరకు తమ విద్యార్థులకు సమాచారాన్ని చేరవేశాయి.

ధనిక రాష్ట్రమైతే అప్పులెందుకు?: కోదండరాం



నిజామాబాద్: ధనిక రాష్ట్రమైతే అప్పులెందుకు చేస్తున్నారంటూ తెలం గాణ ప్రభుత్వాన్ని రాజకీయ ఐకాస ఛైర్మన్ ఆచార్య కోదండరాం నిలదీ శారు. నిజామాబాద్ కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులకు మద్దతు తెలిపిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలో విద్యా రంగం సంక్షోభంలో ఉందని, ఆ సమస్యలను సీఎం పట్టించుకోవడం లేదని విమర్శించారు. విద్యారంగ సమస్యలను పట్టించుకునే తీరిక విద్యా శాఖ మంత్రికి లేదంటూ ఎద్దేవాచేశారు. తెలంగాణ ధనిక రాష్ట్రం అంటు న్న ప్రభుత్వం అప్పులు ఎందుకు చేస్తోందని ప్రశ్నించారు. దుబారా ఖర్చు లతో రాష్ట్రం లక్ష కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని కోదండరాం అన్నా రు. నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాల్సిన నైపుణ్యావృద్ధి కేంద్రాలు అక్రమ సంపాదనకు నిలయాలుగా మారాయని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నప్పటికీ ప్రభుత్వం భర్తీ చేయడం లేదన్నారు.

టీడీపీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

ఎంపీ మేకపాటి

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: పార్లమెంట్ ఉభయ సభల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీలు చేస్తున్నది రాజకీయ ఎత్తుగడని వైసీపీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి విమర్శించారు. కేంద్రం నుంచి టీడీపీ బయటికొచ్చినా ప్రజలు నమ్మరని అన్నారు. ఎన్నికల ముందు ఎత్తుగడలో భాగం అని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని మేకపాటి వ్యాఖ్యానించారు. ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ టీడీపీ ఎంపీలు చేస్తున్నది రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే ఆందోళన కాదని అన్నారు. కేంద్ర కేబినెట్‌లో భాగస్వామ్యంగా ఉన్న పార్టీ, మంత్రులుగా కొనసాగుతూ ఏ విధంగా ప్లకార్డులు పట్టుకుని ఆందోళన చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే చిత్తశుద్ధి టీడీపీకి ఉంటే కేంద్ర ప్రభుత్వం నుంచి తప్పుకోవాలని, బయటకు వచ్చి పోరాటం చేయాలని సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. టీడీపీ కేవలం ప్రజలను మభ్యపెట్టి, ద్వంద్వ వైఖరి అవలంభిస్తుందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు

కాంగ్రెస్ నాయకులు లోఫర్లే

ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్ర మున్సిపల్ మంత్రి కేటీఆర్ వాస్తవాలు మాట్లాడుతుంటే, కాంగ్రెస్ నాయకులు ఉలిక్కి పడుతున్నారని ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఎద్దేవాచేశారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ నాయకులు లోఫర్లే నని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ బాహుబలి అని కర్నె ప్రభాకర్ అభివర్ణించారు. కేసీఆర్, కేటీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ చోర్ బ్యాచ్ నోరు అదుపులో పెట్టుకోవాలని మరో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హెచ్చరించారు.

గ్రేటర్‌లో ముమ్మరంగా సేంద్రీయ ఎరువుల తయారీ

కంపోస్ట్ యూనిట్లు ఏర్పాటు చేసుకున్న ఎమ్మెల్యేలు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: జీహెచ్‌ఎంసీ పిలుపు మేరకు నగరంలోని పలువురు శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు కంపోస్ట్ యూనిట్లను తమ ఇండ్లలో ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆదర్శంగా నిలిచారు.గ్రేటర్ హైదరాబాద్‌లోని నివాసులు తమ ఇళ్లలో ఉత్పత్తయ్యే చెత్త ద్వారా సేంద్రియ ఎరువులు తయారుచేసే యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే జీహెచ్‌ఎంసీకి చెందిన ఉన్నతాధికారులు, గజిటెడ్ అధికారులు తమ ఇళ్లలో కంపోస్ట్ ఎరువుల యూనిట్లను ఏర్పాటుచేసే ప్రక్రియను ప్రారంభించగా తాజాగా నేడు ఒక్కరోజే పలువురు శాసన సభ్యులు తమ ఇళ్లలో స్వయంగా కంపోస్ట్ ఎరువుల తయారి యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా నగర ప్రజలకు మార్గదర్శకంగా నిలిచారు. స్వచ్ఛ సర్వేక్షణ్–2018లో భాగంగా ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరు చేసి తడి చెత్త ద్వారా సేంద్రియ ఎరువుల తయారిని ఇళ్లలోనే చేపట్టాలని స్వచ్ఛ భారత్ మిషన్ సూచించింది. ఇప్పటికే నగరంలోని అన్ని పార్కులు, కాలనీలు, బల్క్ గార్బేజ్ ఉత్పత్తిచేసే హోటళ్లు, రెస్టారెంట్లలో కంపోస్ట్ యూనిట్లను ఏర్పాటును జీహెచ్‌ఎంసీ అధికారులు చేయించారు. తాజాగా నగరంలోని ప్రజాప్రతినిధులతో కూడా తమ నివాస గృహాల్లో కంపోస్ట్ యూనిట్లను ఏర్పాటు చేయించారు. కంపోస్ట్ యూనిట్లను ఏర్పాటు చేసుకున్నవారిలో పటన్‌చెరు ఎమ్మెల్యే గూడురు మహిపాల్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అంబర్‌పేట ఎమ్మెల్యే జి. కిషన్‌రెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే ఎం.కృష్ణారావు, మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల, నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్, చార్మినార్ ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రి, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోయినుద్దీన్లతో పాటు పలు వార్డుల కార్పొరేటర్లు కూడా తమ ఇళ్లలో కంపోస్ట్ యూనిట్లను ప్రారంభించారు. దీంతో పాటు కార్పొరేటర్లు తమ కాలనీలు, బస్తీల్లో కూడా వ్యక్తిగతంగా కంపోస్ట్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని చైతన్యపరుస్తున్నారు.



ఓటరు నమోదుకు విద్యార్థులకు అవకాశం

- ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో ప్రత్యేక కేంద్రాలు
- నాలుగు నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు జిల్లా యంత్రాంగం అవకాశం కల్పించింది. ఓటరు నమోదు కోసం శుక్రవారం ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ విద్యాసంస్థల్లో చదువుతున్న 18 ఏళ్లు నిండిన విద్యార్థులంతా ఓటు హక్కు పొందేం దుకు ఈ చర్యలు తీసుకున్నారు. గ్రామీణ నియోజకవర్గాలైన ఇబ్రహీంపట్నం, చేవెళ్ల, కల్వకుర్తి, షాద్‌నగర్ పరిధిలో ఉన్న కళాశాలల్లోనే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కలెక్టర్ రఘునందన్‌రావు తెలిపారు. అర్హత గల విద్యార్థులందరినీ ఓటరుగా నమోదు చేసే బాధ్యతలను ఈఆర్‌ఓలకు అప్పగించారు. ఇందుకు అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లు సహకరించాలని ఆదేశాలు జారీ చేశారు.

అన్ని నమోదు కేంద్రాల్లో అవసరమైన ఫారంలు అందుబాటులో ఉంటాయి. నివాస చిరునామా ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫొటోని విద్యార్థులు తమ వెంట ఉంచుకోవాల్సి ఉంటుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ కేంద్రాలు పనిచేస్తాయి. ఇప్పటికే ఓటు హక్కు పొందిన విద్యార్థులు చేర్పులు మార్పులు సైతం చేసుకోవచ్చు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేందుకు యంత్రాంగం విస్తృత చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ఈనెల 4వ తేదీన గ్రామీణ నియోజకవర్గాల్లో అన్ని పోలింగ్ బూత్‌లలో ప్రత్యేక నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసి చాలా మందిని ఓటరుగా నమోదు చేశారు. అలాగే ఈనెల 11వ తేదీన కూడా ఈ కేంద్రాలను కొనసాగించనున్నారు. అయితే విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు నిరాసక్తత కనబర్చుతున్నట్లు యంత్రాంగం దృష్టికి రావడంతో దాన్ని అధిగమించడంలో భాగంగా శుక్రవారం అన్ని ఇంటర్, డిగ్రీ కళాశాలల్లోనూ ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

పురుషోత్తమరెడ్డి అవినీతి కేసులో కీలక మలుపు

బినామీల పేర్లతో భారీగా పెట్టుబడులు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః హెచ్‌ఎండీఏ ప్లానింగ్ డైరెక్టర్ పురుషోత్తమరెడ్డి అవినీతి కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. పురుషోత్తంరెడ్డి బినామీ పేర్లతో రియల్‌ఎస్టేట్, కంపెనీలలో భారీగా పెట్టుబడులు పెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. దీంతో రియాల్టర్ యాదవ్ రెడ్డి, బినామి నిశాంత్ రెడ్డిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పురుషోత్తమరెడ్డి ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు? ఆయన ఇతర ఆస్తుల వివరాల గురించి ఆర తీస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బును రియల్ ఎస్టేట్‌లో పెట్టినట్టుగా గుర్తించిన అధికారులు.. పరారీలో ఉన్న పురుషోత్తమరెడ్డి కోసం గాలిస్తున్నారు. మరోవైపు పురుషోత్తమరెడ్డి ప్రధాన బినామి శ్రీనివాస్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ అధికారులు తనను వేధిస్తున్నారని, తనకు రక్షణ కల్పించాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ సోమవారం విచారణకు రానుంది.

ఆయేషా హత్య కేసులో సిట్‌కు కీలక ఆధారాలు, కోర్టుకు సమర్పణ

అమరావతి, సూర్య క్రైమ్ ప్రతినిధి : విజయవాడలో సంచలనం సృష్టించిన ఆయేషా మీరా హత్య కేసులో కీలక ఆధారాలను సిట్ సేకరించింది. ఆయేషా మీరా ఉన్న హాస్టల్, చదివిన కాలేజీలో సిట్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వారం రోజుల పాటు దర్యాప్తు చేశారు. ఈ దర్యాప్తులో కీలక ఆధారాలు సేకరించిన సిట్ ఆ నివేదికను కోర్టుకు సమర్పించారు. ఆయేషా మీరా కేసును పోలీసులు సరిగా దర్యాప్తు చేయలేదని ఆమె తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించడంతో కేసు పునర్విచారణ బాధ్యతలను కోర్టు సిట్ అధికారులకు అప్పగించింది. ఈ కేసులో గతంలో నిందితుడిగా పేర్కొన్న సత్యంబాబును కోర్టు నిర్దోషిగా విడుదల చేసింది.

బాబు అబద్ధాలే రాష్ట్రానికి శాపం

వైసీపీ బుగ్గన

హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీడీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై వైసీపీ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అవకాశవాదానికి నిజమైన అర్థం చంద్రబాబేనని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు చంద్రబాబుకు పట్టవని, ఆయన పాలనే రాష్ట్రానికి దురదృష్టకరమని ధ్వజమెత్తారు. చంద్రబాబు అబద్ధాల వల్లే రాష్ట్రానికి వచ్చే నిధులు వెనక్కి వెళ్లాయన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు రియల్ ఎస్టేట్ వ్యాపారం మానుకొని, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే బుగ్గన మీడియాతో మాట్లాడారు. "ప్రత్యేక హోదా కావాలని మేం అడిగితే చంద్రబాబు ప్రత్యేక ప్యాకేజీకి ఓకే చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ బాధ్యత కేంద్రానిదేనని విభజన చట్టంలో ఉంటే కమీషన్ల కోసం చంద్రబాబు పోలవరం పనులు చేపట్టారు. విశాఖ రైల్వేజోన్, కడప స్టీల్‌ప్లాంట్, దుగరాజపట్నం పోర్టు, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ సహా దేన్నీ పట్టించుకోలేదు. రాష్ట్రానికి లక్షలకోట్ల పెట్టుబడులు వచ్చినట్లు బిల్డప్ ఇచ్చారు. నాలుగేళ్లు ప్రజలను మోసం చేసి ఇప్పుడు డ్రామాలాడుతున్నారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని, మేం నాలుగేళ్లుగా చెప్పినా పట్టించుకోలేదు. పైపెచ్చు మాపైనే నిందలు వేశారు. ఢిల్లీలో టీడీపీ ఎంపీల వేషాలు చూసి తెలుగు ప్రజలు నవ్వుకుంటున్నారు. వారి ప్రవర్తనతో తెలుగు జాతికి మాయని మచ్చ తెస్తున్నారు. డ్రామాలు వేయడం, గుండు కొట్టుకోవడం కాదు..చిల్లర వేషాలు వేయడం మానేసి, రాష్ట్రానికి ఏం కావాలో డిమాండ్ చేయండి. లేకుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి తప్పుకోండి. ఇక రాష్ట్ర జీడీపీఐ చంద్రబాబు చెప్పినవన్నీ అవాస్తవాలే." అని అన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ టీడీపీ కూటమి నుంచి ఎప్పుడు బయటకొచ్చారని ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్ ప్రశ్నించారు. ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ పవన్ ఇంకా టీడీపీతో కలిసే ఉన్నారని మేం అనుకుంటున్నాం. అనంతపురంలో టీడీపీ మంత్రి, ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి ఆతిథ్యం స్వీకరించారు. అనంతపురం జిల్లా గురించి తెలుసుకోవాలనుకుంటే కలెక్టర్‌ను కలిసి వివరాలు తెలుసుకుంటే సరిపోతుంది. దానికోసం టీడీపీ నేతలను కలవాలా, టీడీపీ నుంచి బయటకొస్తే పవన్ కల్యాణ్ గురించి ఆలోచిస్తాం. ఒకవేళ నిజంగా జేఏసీ ఏర్పాడాలంటే ముందు అందులోకి టీడీపీఆ రావాలి. అసలు పవన్ కల్యాణ్ ఎజెండా ఏంటో ఎవరికీ అర్థం కావడం లేదు. అని అన్నారు.

అమరావతిలో సచివాలయ ఉద్యోగుల ర్యాలీ



వెలగపూడి, సూర్య బ్యూరో : విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అమరావతిలో సచివాలయ ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్రం తీరును నిరసిస్తూ భోజన విరామ సమయంలో అమరావతి సచివాలయంలో ఉద్యోగులు ర్యాలీ చేస్తూ నిరసన తెలియచేశారు. విభజన హామీల విషయంలో రాష్ట్రానికి అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఉద్యోగులు హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 29 సార్లు దిల్లీ వెళ్లి విజ్ఞాపన చేసినా పట్టించుకోకపోవడం సరికాదని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఇక సహించేది లేదని ఆక్షేపించారు. విభజన సమయంలో చేపట్టిన సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉద్యమం తరహాలోనే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కేంద్ర బడ్జెట్‌లో ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనాలనూ కల్పించలేదని, అత్యధికంగా పన్ను చెల్లింపుదారులైన ఉద్యోగుల విషయంలోనూ కనికరించలేదని అన్నారు. ఏపీ ఎంపీలు పార్లమెంట్‌లో చేస్తున్న ఆందోళనకు మద్దతుగా అమరావతి సచివాలయంలోని ఉద్యోగులు ర్యాలీ చేశారు. కేంద్రం ఏపీకి అన్యాయం చేసిందంటూ ప్లకార్డుల్లు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఏపీ ప్రజలతో ఆడుకోవద్దని, న్యాయం చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ మాట్లాడుతూ అన్యాయంగా ఏపీని విభజించారని ఆరోపించారు. విభజన హామీల కోసం పార్లమెంటులో ఎంపీలు పోరాడుతున్నారని, హామీలు నెరవేర్చకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని చెప్పారు. అన్ని ఉద్యోగ సంఘాలను కలుపుకుని కేంద్రంపై ఒత్తిడి తెస్తామని మురళీకృష్ణ స్పష్టం చేశారు.

భగీరథ పనులను పర్యవేక్షించిన బ్యాంకు అధికారులు

భేషుగ్గా ఉందని కితాబు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ ప్రజలకు సురక్షిత తాగునీటిని అందించే మిషన్ భగీరథ పనులు చరిత్రలో నిలుస్తాయనిఆంధ్రాబ్యాంకు కన్సార్షియం ప్రతినిధులు అన్నారు. తాము ఇప్పటిదాకా ఇలాంటి పనులను ఎక్కడా చూడలేదని కితాబిచ్చారు. శుక్రవారంనాడు కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలోని భగీరథ పనులను ఆంధ్రా బ్యాంక్ నేతృత్వంలో ఆంధ్రాబ్యాంక్ ,ఇండియన్ బ్యాంక్,పంజాబ్ సింధ్ బ్యాంక్,అలహాబాద్ బ్యాంక్ ,దేనా బ్యాంక్ ,సిండికేట్ బ్యాంక్ ,ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్,బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ప్రతినిధులు పరిశీలించారు. ముందుగా కరీంనగర్ జిల్లా ఎల్.ఎం.డి దగ్గర నిర్మిస్తోన్న రా వాటర్ వెల్ పనులను, ఎల్.ఎం.డీ కాలనీలో 125 ఎంఎల్‌డి సామర్థ్యంతో నిర్మిస్తోన్న వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ , పోరండ్ల జీఎల్‌బీఆర్ , సుభాష్ నగర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, ఎలగండ ప్లాంట్ పనులను పరిశీలించారు. జిల్లా ఎస్.ఈ అమరేందర్ బ్యాంకు ప్రతినిధులకు ప్రాజెక్టు వివరాలను తెలిపారు. ఆ తర్వాత ఆ తర్వాత సిరిసిల్ల జిల్లాలోని రుద్రవరం దగ్గర నిర్మిస్తున్న ఇంటెక్ వెల్ తో పాటు అగ్రహారం 120ఎంఎల్‌డీ నీటిశుద్ధి కేంద్రం, రామప్పగుట్ట జీఎల్‌బీఆర్ పనులను పరిశీలించారు. జిల్లా ఈఈ జ్ఞానకుమార్ నిర్మాణ పనుల పురోగతిని బ్యాంక్ ప్రతినిధులకు వివరించారు. ఆ తర్వాత సిరిసిల్ల మండలం ముష్టిపల్లిలో పూర్తన ఇంట్రా విలేజ్ పనులను ఈఈ ఉప్పలయ్య బ్యాంక్ అధికారులకు చూపించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో బ్యాంక్ ప్రతినిధులు మాట్లాడారు. మిషన్ భగీరథతో తమ నీటి కష్టాలు తీరుతాయన్న ఆశాభావాన్ని గ్రామస్థులు వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నో వేల కోట్ల రూపాయలను అప్పుగా తెచ్చి మంచినీటిని అందిస్తోందని, వృథా చేయకుండా వాడుకోవాలని బ్యాంక్ అధికారులు చెప్పారు. తాము ఇచ్చిన రుణానికి మిషన్ భగీరథ వంద శాతం న్యాయం చేస్తోందన్నారు. ఈ పర్యటనలో ఆంధ్రాబ్యాంక్ ఫైనాన్స్ సీనియర్ మేనేజర్ మహ్మద్ తాహా సీన్ , సీఏ పి.ఓ అమిత్ కుమార్, ఇండియన్ బ్యాంక్ ఏజీఎం ప్రభాకర్ రెడ్డి, చీఫ్ మేనేజర్ విష్ణుకుమార్, అలహాబాద్ బ్యాంక్ ఏజీఎం డిఎస్ మూర్తి, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ ఏజీఎం ప్రసాదరావు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర చీఫ్ మేనేజర్ దేవానంద్ రెడ్డి, దేనాబ్యాంక్ మేనేజర్ అంకేష్, సిండికేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ కృష్ణమాచారి,మేనేజర్ సురేష్, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ అధికారి అరుణ్ పండిత్‌లు ఉన్నారు.



సిరిసిల్ల జిల్లాలోని రుద్రవరం దగ్గర నిర్మిస్తున్న ఇంటెక్ వెల్ తో పాటు అగ్రహారం 120ఎంఎల్‌డీ నీటిశుద్ధి కేంద్రం, రామప్పగుట్ట జీఎల్‌బీఆర్ పనులను పరిశీలించారు. జిల్లా ఈఈ జ్ఞానకుమార్ నిర్మాణ పనుల పురోగతిని

సంపాదకీయం

editpage@suryaa.com

“ లోక్‌సభలో ప్రసంగించిన ప్రధాని మోడీ ప్రతిపక్షం కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో తూర్పారబట్టారు. ఆ తరు వాత రాజ్యసభలో ప్రసంగించినప్పుడు కూడా మోడీ కాంగ్రెస్‌ను ఎండగట్టారు. కాంగ్రెస్ వారసత్వ రాజకీయాలపైనా బిజెపి ప్రధానంగా దృష్టి సారించి చేస్తున్న విమర్శలు కాంగ్రెస్ పార్టీకి కొత్తగా అధ్యక్షుడైన రాహుల్ గాంధీకి దిగమింగేలా ఉండటంలేదు. అయినప్పటికీ సోనియాగాంధీ సూచనలతో ఆయనతో పాటుగా కాంగ్రెస్ అత్యంత సంయమనంతో వ్యవహరిస్తోంది. వారసత్వ అంశాలపై వివాదాల జోలికి కాంగ్రెస్ పోవడం లేదు. అలా వెళ్లడం కాంగ్రెస్‌కే నష్టదాయకం కావచ్చన్న భావన ఆ పార్టీలో నెలకొంది. ఈ క్రమంలోనే బిజెపి గత ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలకు, అమలుకు మధ్య అంతరాలను కాంగ్రెస్ వేలెత్తి చూపుతోంది. తన పథకాలను మార్పును సాధించేవని బిజెపి చెప్పు కుంటోంది. కాని ఆ పథకాలు 'పరిస్థితిలో మార్పు తెచ్చేవి కావు' అని, అవి 'పేర్లు మార్చినవే' అని కాంగ్రెస్ నేత గులామ్ నబీ ఆజాద్ దెప్పిపొడిచారు. అయితే, ప్రధాని మోడీ తన సహజ శైలిలో ఆ మాటలను తిప్పికొడుతూ తన ప్రభుత్వాన్ని 'లక్ష్యం మార్చేది'గా అభివర్ణించారు. వాస్తవానికి స్వయం ఉపాధి కల్పన గురించి, వీధులలో పకోడీలు అమ్మకం విలువ గురించి గొప్పలు చెప్పుకొనే ప్రయత్నంలో బిజెపి తప్పులో కాలు వేసింది. నిరుద్యోగ సమస్య ఎంత తీవ్రంగా ఉన్నదో బిజెపి పరోక్షంగా ఒప్పుకున్నట్లు అయింది. అంతే కాదు. రిజర్వేషన్ల కోసం డిమాండ్ చేస్తున్న దాదాపు ప్రతి సామాజిక వర్గమూ ఆ విషయాన్ని ధ్రువీకరించాయి. అయితే, రాజకీయ రంగం పటిష్ఠమైన రంగం. పార్టీలలో దేని క్లెయిమ్ ఘనమైనదో వోట్లు వేసే సమయంలో దేశ ప్రజలే నిర్ణయిస్తారు. ”

ఆర్‌బిఐ సముచిత నిర్ణయం

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగంపై చర్చకు సమాధానం ఇచ్చే సందర్భాన్ని ప్రధాని నరేంద్ర మోడీ తన సహజ శైలిలో సద్వినియోగం చేసుకున్నారు. ముందు బుధవారం లోక్‌సభలో ప్రసంగించిన ప్రధాని మోడీ ప్రతిపక్షం కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో తూర్పారబట్టారు. ఆ తరువాత రాజ్యసభలో ప్రసంగించినప్పుడు కూడా మోడీ కాంగ్రెస్‌ను ఎండగట్టారు. ఉత్తమ విద్య, గృహ నిర్మాణం, మౌలిక వసతులు వంటి సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం నిబద్ధమై ఉందని ప్రధాని నొక్కి వక్కాణించారు. అయితే, ఆయన గత చరిత్రను తవ్వడమే కాకుండా తమ ప్రభుత్వానికి ముందు పాలన సాగించిన కాంగ్రెస్ తీరును ఏకి పారేయడానికే తన ప్రసంగంలో అధిక భాగాన్ని కేటాయించారు. పార్లమెంట్ ఉభయ సభలలో మోడీ ప్రసంగించిన తీరు ఈ సంవత్సరం రానున్న పలు ఎన్నికలకు రంగాన్ని సిద్ధం చేయడమే కాకుండా బిజెపి ప్రచార సరళిని ఎలా ఉండవచ్చో సంకేతాలు వదిలిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

బుధవారం ప్రధాని మోడీ ప్రసంగం మరొక విధంగా సంప్రదాయ విరుద్ధమైంది కూడా. ప్రభుత్వ విధానాల గురించి గాని, భవిష్యత్ కార్యాచరణ నమూనా గురించి గాని మోడీ నామమాత్రంగా కూడా ప్రస్తావించలేదు. ఆయన ప్రసంగంలో ఎన్నికల ముందు ప్రచార ర్యాలీ లక్షణాలు కనిపించాయి. పార్టీపై దృఢ నమ్మకం ఉన్నవారు ర్యాలీలో స్టార్ వక్తకు అడుగడుగునా జేజేలు పలుకుతుండగా అసంతృప్తిపరులు నిరసన ప్లకార్డులు ప్రదర్శించడం లేదా తమ అసంతుష్టిని వెళ్లగక్కడానికి ఎగతాళి చేయడం లేదా కేకలు వేయడం చేస్తుంటారు. ప్రధాని ప్రసంగిస్తున్న సమయంలో అవి అన్నీ బాగా కనిపించాయి.

ప్రతి సంవత్సరం ఆరంభంలో బడ్జెట్ సమావేశాలకు నాందీ సూచకంగా పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి చేసే ప్రసంగంలో ఆ సంవత్సరం పొడుగునా ప్రభుత్వం చేయదలచిన కార్యక్రమాల గురించిన ప్రస్తావన ఉంటుండడం ఆనవాయితీ. ఉభయ సభలు రాష్ట్రపతి ప్రసంగంలోని అంశాలపై చర్చ జరిపి, తరువాత గౌరవ సూచకంగా ప్రథమ పౌరునికి ధన్యవాదాలు తెలియజేస్తాయి.

నిజానికి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే తీర్మానంపై చర్చలో భాగంగా ప్రభుత్వ కార్యక్రమాలు, భావి ప్రణాళికలపై నిశితంగా పరిశీలన జరుగుతుంది. ఎంపిలు లేవనెత్తిన అంశాల నేపథ్యంలో చర్చకు ప్రధాని సమాధానం ఇవ్వడంతోను, సభ్యుల ఆందోళనలను పరిహరించడంతోను ఆ ప్రక్రియ ముగుస్తుంటుంది. రాజకీయ కార్యనిర్వాహక వ్యవస్థలో అత్యున్నత అధికారి అయినందున ప్రభుత్వ విధానం దిశను అవగాహన చేసుకునేందుకు ప్రధాని ఇచ్చే సమాధానం కోసం ఆత్రుతతో ఎదురుచూస్తుంటారు. 1952లో తొలి పార్లమెంట్ నుంచి సాగుతున్న పద్ధతి ఇది. మోడీ హయాం వచ్చిన తరువాత ఆ ప్రక్రియను నీరు కార్చడం జరిగిందన్న అభిప్రాయాన్ని విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు.

దేశ విభజనకు ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీయే కాని మహమ్మద్ అలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ ద్వారా బ్రిటిష్ పాలకులు అనుసరించిన వలసవాద విధానం కాదని మోడీ తన ప్రసంగంలో ఆరోపించారు. మోడీ తన ప్రసంగం మధ్యలో కాంగ్రెస్ నిరసనలను ఏమాత్రం ఖాతరు చేయలేదు. ఆయన తన సహజ ధోరణిలో సాగిపోవటమే కాదు చణుకులు విసురుతూ విమర్శలతో ఊగిపోయారు.

గతంలో ఉన్న ప్రభుత్వాలకు బదులు వేరే ప్రభుత్వాలు ఉన్న పక్షంలో, సర్దార్ పటేల్ ఆలోచనలను ఎక్కువగా అనుసరించిన పక్షంలో మన దేశం పరిస్థితి మరింత మెరుగుగా ఉండి ఉండేదన్న మోడీ వాదన సరైనదే కావచ్చు. అయితే, గతం గతః ప్రస్తుత భారతదేశం ప్రధానంగా యువజనులతో కూడిన, ఆశయాలకాంక్షలు ఉన్న దేశం. ప్రస్తుత జనం చరిత్రను గుర్తు చేసుకోవడం కన్నా వర్తమానంపైన, భవిష్యత్తుపైన అమితాసక్తి కనబరుస్తుండటం సహజాతి సహజం .

ఈ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాల పాటు పాలించిన తరువాత భారతీయ జనతా పార్టీ (బిజెపి) పాలిత ప్రభుత్వం సత్ఫలితాలను ఇస్తుందేమో చూసేందుకు ప్రభుత్వానికి 60 నెలల వ్యవధిని దేశం ఇవ్వాలని నరేంద్ర మోడీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో వాదించారు. ఆ అరవై నెలల కాలంలో నలభై నాలుగు నెలలు ఇప్పటికే గడచిపోయాయి.

అంతే కాదు. బిజెపి, దాని మిత్ర పక్షాలు ప్రస్తుతం 21 రాష్ట్రాలను పాలిస్తున్నాయి. కాంగ్రెస్‌పై వ్యతిరేక ప్రచారంతో ఆధిపత్యం సాధించడం కన్నా సకారాత్మకంగా, ఆశావహంగా తన ఎన్నికల ప్రచారాన్ని సాగించడం బిజెపికే మేలు చేస్తుంది. ఎందుకంటే కాంగ్రెస్ పని అయిపోయిందని బిజెపి స్వయంగా అంచనా వేసి, ఇప్పటికే ముక్త భారత్‌ని అన్వయించి అనేక అంశాలపూ విమర్శల జడివాన కురిపిస్తూ వస్తోంది. అందునా కాంగ్రెస్ వారసత్వ రాజకీయాలపైనా బిజెపి ప్రధానంగా దృష్టి సారించి చేస్తున్న విమర్శలు కాంగ్రెస్ పార్టీకి కొత్తగా అధ్యక్షుడైన రాహుల్ గాంధీకి దిగమింగేలా ఉండటంలేదు. అయినప్పటికీ సోనియాగాంధీ సూచనలతో ఆయనతో పాటుగా కాంగ్రెస్ అత్యంత సంయమనంతో వ్యవహరిస్తోంది. వారసత్వ అంశాలపై వివాదాల జోలికి కాంగ్రెస్ పోవడం లేదు. అలా వెళ్లడం కాంగ్రెస్‌కే నష్టదాయకం కావచ్చన్న భావన ఆ పార్టీలో నెలకొంది. ఈ క్రమంలోనే బిజెపి గత ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలకు, అమలుకు మధ్య అంతరాలను కాంగ్రెస్ వేలెత్తి చూపుతోంది. తన పథకాలను మార్పును సాధించేవని బిజెపి చెప్పు కుంటోంది. కాని ఆ పథకాలు 'పరిస్థితిలో మార్పు తెచ్చేవి కావు' అని, అవి 'పేర్లు మార్చినవే' అని కాంగ్రెస్ నేత గులామ్ నబీ ఆజాద్ దెప్పిపొడిచారు. అయితే, ప్రధాని మోడీ తన సహజ శైలిలో ఆ మాటలను తిప్పికొడుతూ తన ప్రభుత్వాన్ని 'లక్ష్యం మార్చేది'గా అభివర్ణించారు. వాస్తవానికి స్వయం ఉపాధి కల్పన గురించి, వీధులలో పకోడీలు అమ్మకం విలువ గురించి గొప్పలు చెప్పుకొనే ప్రయత్నంలో బిజెపి తప్పులో కాలు వేసింది. నిరుద్యోగ సమస్య ఎంత తీవ్రంగా ఉన్నదో బిజెపి పరోక్షంగా ఒప్పుకున్నట్లు అయింది. అంతే కాదు. రిజర్వేషన్ల కోసం డిమాండ్ చేస్తున్న దాదాపు ప్రతి సామాజిక వర్గమూ ఆ విషయాన్ని ధ్రువీకరించాయి. అయితే, రాజకీయ రంగం పటిష్ఠమైన రంగం. పార్టీలలో దేని క్లెయిమ్ ఘనమైనదో వోట్లు వేసే సమయంలో దేశ ప్రజలే నిర్ణయిస్తారు. వారి తీర్పుకోసం వేచి చూడాలి.

జనసేనకు జేఏసి కలిసివచ్చేనా?

సత్య ఎం.వి.ఎస్ - హైదరాబాద్
833011972

- సంయుక్త కమిటీలో చేరే పార్టీలు ఏవి?
- జెపి, ఉండవల్లి పవన్‌ను కన్వీనర్‌గా అంగీకరిస్తారా?
- కూటమిలోకి కమ్యూనిస్టులు వచ్చే ఆస్కారం ఉందా?
- ఎన్నికలలో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న జనసేన
- గతంలోనే రంగంలో ఉండక పోవటంపై పశ్చాత్తాపం



జనం సమస్యలపై నిగ్గదియ్యడానికి జనసేన గొంతు ఒక్కటి సరిపోదని, మరికొన్ని శక్తుల్ని, వ్యక్తుల్ని కలువు కుని పోరాడక తప్పదని ట్టకేలకు తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అటు బిజెపికి, ఇటు తెలుగుదేశం పార్టీకి గుడ్‌బై చెప్పి సొంత సత్త చాటుకునేందుకు సిద్ధమవుతున్నట్లే కనిపిస్తోంది. ఇప్పటికే ప్రత్యేక హోదా విషయంలో వామపక్షాలిచ్చిన బంద్‌లో నేరుగా తమ జనసేనని పాల్గొనాలని నిర్ణయించుకున్న ఆయన లోక్ సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ్, కాంగ్రెస్ పార్టీ మాజీ సీనియర్ నేత ఉండవల్లి అరుణ్ కుమార్‌తో పాటుగా రాష్ట్రంలో మేధావుల్ని, ఎస్కె వర్సిటీ ప్రొఫెసర్లను కలువుకుని ఒక ప్రెజర్ గ్రూప్ ఏర్పాటు చేయాలన్నది.. పవన్ కొత్త స్కెచ్‌గా కనిపిస్తోంది.

2014 ఎన్నికల నాటికే పార్టీని ఏర్పాటు చేసినా పోటీ చేయకుంటా, తెలుగుదేశం, బిజెపి పక్షాన నిలబడి ప్రచారం చేసిన ఆయన ఇప్పుడు పశ్చాత్తాపపడుతున్నారు. అప్పుడే ఎన్నోకొన్ని సీట్లు గెల్చుకుని బలం ఏర్పర్చుకుని ఉంటే.. ఇప్పుడు గట్టిగా మాట్లాడే అవకాశం ఉండేదని, ఈ విషయంలో ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నానని ప్రకటించుకున్న జనసేన అధినేత. విభజన హామీలను ఎగ్గొట్టి తూచ్ అనేస్తున్న పార్టీలను గట్టిగా ప్రశ్నించాలంటే.. చట్టసభల్లో బలగం ఉండితీరాలని, లేకపోతే మన మాటను లెక్కలోకి తీసుకోరని పవన్ అభిప్రాయపడ్డారు. అందుకే ఈసారి 2019లో సీట్లు కొట్టడమే టార్గెట్‌గా పెట్టుకుంటానని చెప్పకనే చెప్పినట్టు అయింది.

మరోవైపు అనేక విషయాల్లో తెలంగాణ మూమెంట్ నుంచి నేర్చుకోవాల్సిందంటూ పదే పదే చెప్పే పవర్ స్టార్, ప్రజలను ఇబ్బంది పెట్టే బందులకు తాను వ్యతిరేకం అంటారు అయితే గురువారం వామపక్షాలు పిలువునిచ్చిన బంద్‌కు జనసేన మద్దతు ఇవ్వటం పట్ల పార్టీ వర్గాలలోనూ అనుమానం వ్యక్తమవుతోంది. మద్దతు ఇవ్వటంతో పాటు కార్యకర్తలను ఖచ్చితంగా పాల్గొనాలంటూ ప్రకటించినా ఆ పార్టీ సేనలు రాస్తారోకోలలో కనిపించింది అంతంత మాత్రమే కావటం గమనార్హం.

మరోవైపు రాష్ట్రప్రభుత్వం ఆయనకు కొద్దికొద్దిగా నమ్మకం పోతున్నట్లు చెప్పుకొచ్చిన ఆయన లోటుబడ్జెట్లో వున్న రాష్ట్రంలో ప్రభుత్వం మీద కోట్లకొద్దీ అవినీతి ఆరోపణలు రావడం వింతగా అనిపిస్తోందని, ఓవైపు సంశయాలను వ్యక్తం చేస్తునే, మరోవైపు వస్తున్న ఆరోపనలపై విచారణలు చేయించుకుని తనపై వచ్చిన అభియోగాలన్నీ తప్పని నిరూపించుకోవాల్సిన బాధ్యత చంద్రబాబు మీద వుందని చెప్పడం చూస్తుంటే, నిన్నమొన్నటి వరకు చంద్రబాబు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్న బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు వాయిస్ కి పవన్ కళ్యాణ్ కోరస్ ఇచ్చినట్లనిపిస్తోందని తెలుగుదేశం వర్గాలు మండిపడటంలో ఆశ్చర్యమేముంటుంది.

ఇక పవన్ నేతృత్వంలో ఏర్పడనున్న జెఏసిలో ఉండబోతున్న లోక్‌సత్తా పార్టీకి స్పష్టమైన అభిమానులు ఉన్నప్పటికీ పార్టీ ఏర్పాటు నుంచే దాదాపు పోటీ చేసిన అన్ని ఎన్నికలలో చతికిల్ల పడింది. చివరికి పార్టీ ప్రస్తుత గౌరవ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్ కూడా గ్రేటర్ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి పోటీకి దిగి గెలిచారు. ఇందుకు ఆతనికి ఈ నియోజకవర్గ పరిధిలో ఉన్న సీమాంధ్ర సెటిలర్ల ఓట్లే కీలకంగా మారింది. అయితే నియోజక వర్గ అభివృద్ధి మాట కన్నా, రాష్ట్ర విభజన అంశంపై జెపి పూర్తి స్పష్టత ముందుగానే ప్రకటించి సీమాంధ్రులు ఆగ్రహానికి గురయ్యారు. విభజన అనంతరం జరిగిన ఎన్నికలలో అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇటు తెలం గాణాలోనూ లోక్‌సత్తా పత్తాలేకుండా పోయింది.

చివరికి పార్టీ అధ్యక్షులు గా పనిచేస్తున్న వారే జయప్రకాశ్‌పై తిరుగుబాటు చేయటం. జెపి వ్యవహారశైలిపై అనేక ఆరోప ణలు రావటంతో లోక్‌సత్తా నిట్టనిలునా చీలిపోయి వడి వడిగా పతనావస్థవైపు పరుగులు తీసిందన్నది వాస్తవం. మరోవైపు రాజమండ్రి కాంగ్రెస్ మాజీ ఎపి ఉండవల్లి అరుణ్ కుమార్‌ని కలు పుకుపోవాలన్నది పవన్ కాంక్ష. విభజన ప్రక్రియపై సొంత పార్టీపై పోరాటం చేసిన ఉండవల్లి ఎన్నికల అనంతరం రాజకీయాలకు దూరంగా ఉన్నా జగన్ పార్టీకి సలహాదారుగా మారిపోయారని, ఆక్రమంలోనే ఆయన చేసే ఆరోపణలు ఉంటాయన్నది విమర్శ. దీనిని తేలికగా కొట్టిపారేసినా, ఉండవల్లి పవన్, జెపిల బంధం ఎంతవరకు ధృడమవుతుం దన్నది ప్రశ్నే. టిడిపితో సాన్నిహిత్యాన్ని వదులు కుని పవన్ ముందుకు వచ్చినా ఆతని సారథ్యానికి నేతలెంతవరకు జై కొడతారన్నదీ మరో ప్రశ్న. పవన్ ప్రతిపాదనకు వీళ్లు ఓకే అన్నా, వామపక్షాల నుంచి స్పందన ఎలా ఉండబో తుందో చూడాలి. జెఏసి ఏర్పాటుకు సంకేతాలు ఇచ్చినా పవన్ యథాలాపంగా మళ్లీ సినిమాల వైపు చూస్తే పరిస్థితేంటన్నది చూడాలి. ●

దేశంలో మారుతున్న రాజకీయ సమీకరణలు

రాజేష్ శేఖర్ లీలా, జర్నలిస్టు
ఒంగోలు

- ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించిన సోనియా గాంధీ
- ఇప్పటికే ఎన్‌డిఏ పార్టీలలో లుకలుకలు ఆరంభం
- బిజెపిపై అసంతృప్తితో ఉన్న పార్టీలపైగురి
- ప్రధాని మోడీపై దండయాత్రలా రాహుల్ అడుగులు
- బలం పెంచుకుని అధికారం కైవసమే లక్ష్యం



యు.పి.ఎ. ఛైర్ పర్సన్ సోనియా గాంధి, యన్.డి.ఏ.యేతర 17 రాజకీయ పార్టీ లతో సమావేశం నిర్వహించి 2019 లోక్ సభ ఎలక్షన్ల లో బి.జె.పి.ని ఓడించడానికి వ్యూహరచన ప్రారంభిం చింది. ఇటీవల రాజస్థాన్ లో జరిగిన మూడు బైఎలక్షన్ లలో మూడింటికి మూడూ కైవశంచేసుకోవటం, ముఖ్యంగా రాహుల్ గాంధీకి ఆంతంగీకులైన సచిన్ పైలట్, సి.పి.జోషి, జితేంద్ర సింగ్ భన్వర్లకు చెందిన ఈ మూడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ విజయం సాధించటం అటు ఆపార్టీ రాష్ట్ర శ్రేణుల్లో, ఇటు పార్టీ కేంద్ర కార్యాలయంలో నూతన ఉత్సాహాన్ని నింపింది. అలానే గత డిసెంబర్ లో జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడినా, అధికారంలో ఉన్న బి.జె.పి. తన స్థానాన్ని నిలబెట్టుకోవడానికి చాలానే శ్రమించక తప్పలేదు. మారుతున్న ప్రస్తుత సమీకరణాలను పరిశీలిస్తే 2014 లోక్ సభ ఎన్నికల్లో బి.జె.పి.కి ఓటు వేసిన ప్రజలకు ఆ ప్రభుత్వం మీద నమ్మకం సన్నగిల్లుతోందాఅన్న అనుమానం రాక మానదు.

ఈ సంవత్సరం ఆఖర్లో రాజస్థాన్ లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ విజయం ప్రతిపక్ష కాంగ్రెస్కు నూతన శక్తిని ఇవ్వగా, అధికార బి.జె.పి.కి మాత్రం ఈ మూడు పరాజయాలు రాష్ట్రం మొత్తానికి ఆపాదించటం సరి కాదు అని చెప్తోంది. ఏది ఏమైనా అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉండి కూడా అల్వార్ నియోజక వర్గంలోబిజెపి దాదావు రెండు లక్షల ఓట్ల తేడాతొ వోడిపోవటం గమనార్హం.

ఒకపక్క యన్.డి.ఎ. మిత్రపక్షమైన తెలుగు దేశం పార్టీ,కమలం పార్టీ తమను నిర్లక్ష్యం చేస్తున్నదని అభిప్రాయపడుతోంటే, ఇంకో ప్రక్క దాని మరో మిత్ర పక్షమైన శివసేన ఏకంగా వచ్చే లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలలో తాము ఒంటరిగానే పోటీ చేయబోతున్నట్లు ప్రకటించిది. అంతే కాక బి.జె.పి. తన మిత్ర పక్షాలపై ఆధిపత్య ధోరణితో వ్యవహరిస్తుందని బాహా టంగానే విమర్శిస్తూ, తిరుగుబాటు ధోరణిలో వ్యవహరిస్తూంది. యన్.డి.ఎ. మిత్ర పక్షాలలో 18 లోక్ సభ స్థానాలు , 16 లోక్ సభ స్థానాలతో ప్రథమ, ద్వితీయ స్థానాలలో ఉన్న శివసేన, టి.డి.పి.ల పరిస్థితే ఇలా ఉంటే, ఇక మిగ తా చిన్న మిత్ర పక్షాల పరిస్థితి ఎలా ఉందో చెప్పనక్కర్లేదు. 'మేమూ ప్రభుత్వం లో అధికారంలోఉన్నాం అని చెప్పుకోవటానికి తప్ప పెద్దగా వారికి ఒరిగేది ఏమీ లేదు. మరో మిత్రపక్షమైన జె.డి.యు. రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తోంది. ఆ పార్టీ చీఫ్ జనరల్ సెక్రటరీ కె.సి.త్యాగి ఓ పక్క బి.జె.పి. ని పొగుడుతూ ఉంటే, మరో ప్రక్క ఆ పార్టీ నేషనల్ జనరల్ సెక్రెటరీ పవన్ కుమార్ వర్మ ఏకంగా ప్రధాని మోడినే టార్గెట్ చేసి పదే పదే విమర్శిస్తున్న, ఆ పార్టీ అధినేత నితీష్ కుమార్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండటాన్ని బట్టి రానున్న ఎలక్షన్ లలో బీహార్ లో సమీకరణాలు మారే అవకాశం ఉందన్న ఊహా గానాలకు తావిస్తోంది. అలానే, 2003 నుండి బి.జె.పి. పాలిత రాష్ట్రాలు గా ఉన్న చత్తీస్ ఘర్, మధ్య ప్రదేశ్ రాష్ట్రా లలొ కూడా ఈసారి బిజెపి కి విజయం అంత సులువుగా కనిపించటంలేదు.

80 లోక్ సభ స్థానాలు ఉన్న ఉత్తరప్రదేశ్ లోని ఎన్నికల ఫలితాలు దేశ ఫలితాలను నిర్దేశించే అవకాశం ఉండటంవల్ల ఏ పార్టీకైనా కేంద్రంలో అధికారం చేజిక్కించుకోవాలంటే ఉత్తరప్రదేశ్లో మెజారిటి సీట్లు కైవసం చేసుకొవటం తప్పనిసరి. గత 28 ఏళ్లుగా యు.పి.లో అధికారం చవి చూడని కాంగ్రెస్ కు అక్కడ పొత్తు తప్పనిసరి. బిజెపి ని యుపి లో గట్టిగా ఎదుర్కోవాలంటే సమాజ్ వాది పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీల సమన్వయం తో కాంగ్రెస్ ముందుకు వెళ్లక తప్పదు. అయితే ఆ మూడు పార్టీలు కలవటం అంత తేలిక కాదు కనుక, 2019లో అక్కడ త్రిముఖ పోరు గనుక జరిగిన పక్షంలో ఖచ్చితం గా అది బిజెపి కి లాభాన్ని, కాంగ్రెస్ కు నష్టాన్ని ఇస్తుంది.అయితే యుపియె మీటింగుకు బియస్పి చీఫ్ మాయావతి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత, పశ్చిమ బెంగాల్ సియం మమతా బెనర్జీ గైర్హాజరు కావటం గమనించాల్సిన విషయం. ప్రస్తుత పరిస్తితుల్లో బిజెపితో తలపడాలంటే కాంగ్రెస్ కు మిత్రపక్షాల అవసరం ఎంతైనా ఉంది. అలానే వచ్చే 2019 ఎలక్షన్ లలో యుపియె తన బలం పెంచుకోవటం తో పాటుయన్ డియెలోని మిత్రపక్షాలు గనక బయటకు వెళ్తే అది బిజెపి కి తలనొప్పిగా మారుతుంది.

ఇటీవల కాలంలో రాహుల్ గాంధీ తన వాక్చాతుర్యానికి పొదును పెట్టటం కాంగ్రెస్ కు ప్లస్ కాగా, ఆ విషయంలో ప్రధాని మోడి మరో మెట్టు పైనె ఉండటం గమనించాల్సిన విషయం.మన దేశ చరిత్రలో ఒక పెద్ద ప్రభంజనంగా చెప్పుకొంటున్న మోడి హవా వల్ల ఆ పార్టీకి 2014 లోక్ సభ ఎన్నికలలో వచ్చిన ఓట్ల శాతం 31.34 కాగా, కాంగ్రెస్ కు వచ్చిన శాతం 19.52. అయితే కాంగ్రెస్40 శాతం ఓట్లను కైవశం చేసుకున్న రోజులూ ఉన్నాయి కదా. అయితే ఎప్పుడైనా సామాన్య ప్రజానీకానికి కావలసింది తనకు మరింత మెరుగైన స్తితిని ఇవ్వగల, అలానే మెరుగైన సమాజ ఏర్పాటు కొరకు షి చేయగల పార్టీ. అది బిజెపి కాని, కాంగ్రెస్ కాని లేదా మూడవ ఫ్రంట్ కాని. అది చేయని పార్టీకి పతనం తప్పదు. అలానే అది సాధించిన పార్టీకి విజయం నల్లేరుపై నడకే. ●

యాత్రతో పరిణతి చెందుతున్న జగన్

ప్రజాసంకల్ప యాత్ర పేరుతో పాదయాత్ర చేస్తున్న జగన్‌మోహన రెడ్డి దాదావు 1100 కిలోమీటర్లు దాటుతున్న సందర్భంలో వై.యస్.ఆర్. పార్టీ అధినేతలో మార్పు కొట్టొచ్చినట్లు కనబడుతోంది. సాగతీత ఉపన్యాసాలను సరిదిద్దుకొని మీడియా ప్రశ్నలకు తడుముకోకుండా సూటిగా సమాధానాలు చెబుతున్నారు. నిరంతరం ప్రజల్లో తిరగడం వల్ల ప్రజా సమస్యలమీద పూర్తి అవగాహన పెంచుకున్నట్లుగా కనబడుతోంది. ప్రసంగాలలో పరిణితి కనబడుతోంది. ఒకవైపు ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటున్న ప్రభుత్వ విధానాలను ఎండగడుతూనే భవిష్యత్తులో తను అవలంభించబోయే విధానాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కానీ ఇందులో ఆలోచించదగ్గ విషయమేమిటంటే ఆచరణ సాధ్యం కాని హామీలను పథకాలుగా ప్రకటించడం. ఈ హామీలన్నిటికీ హేతుబద్ధత ప్రశ్నార్థకమే.

కొత్తగా రాజకీయాల్లోకి ప్రవేశించిన పవన్ కళ్యాణ్ 'ప్రశాస్త్ర సన్యాసం' చేసినట్లే కనబడుతోంది. బహుశా తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా కార్యాచరణ ఉండవచ్చు అని ప్రజలు అనుమానిస్తున్నారు. బి.జె.పి. తెలుగుదేశం బంధం బలహీన పడుతున్న క్రమంలో రాష్ట్రంలో రాజకీయ సమీకరణలు మారే అవకాశం కనపడుతోంది. పాదయాత్రలో ప్రజలతో పూర్తిగా మమేకమవుతున్న జగన్‌మోహనరెడ్డి ప్రజల జీవన స్థితిగతుల గురించి బాగా అవగాహన పెంచుకుని వాటి పరిష్కార మార్గాలను కూడా వారికి సూచిస్తున్న విధానం భరోసా ఇవ్వగలిగిన భవిష్యత్తు నాయకుడిగా జనం ముందు నిలబడ్డాడు. తమ కాళ్ళవద్దకే వచ్చి కష్టాలు వినే నాయకుణ్ణి ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారు. పాతయాత్రలో కనబడుతున్న జనాన్నంతా ఓట్ల రూపంలో మార్చుకోవడంలో విఫలం చెందితే మాత్రం పాదయాత్ర ప్రయోజనం శూన్యం.

అంతేకాక పార్టీలోని మిగతా శ్రేణులంతా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ప్రజా సమస్యలపైన దృష్టి పెట్టాలి. ప్రజా సమస్యలపైన అవగాహన, ప్రజలకు మేలుచేయాలనే చిత్తశుద్ధి ఉంటే అధికారం అందుకోవడం ఏమంత కష్టం కాదు. కాలాన్నంతా ప్రభుత్వం మీద దుమ్మెత్తి పోయడానికే కాకుండా అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలపైన క్షేత్రస్థాయి అవగాహన పెంచుకోవడం, అధికారం సంప్రాప్తిస్తే ఎలా పరిష్కరించాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవడమే కాకుండా పొలిటికల్ మేనేజ్‌మెంట్ పైన కూడా దృష్టి పెట్టాలి. సీనియర్ల సలహాలు తీసుకొని పార్టీని ఏకతాటిపైన నడిపిస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చు.

విమర్శల్లో వ్యక్తిగత దూషణలకు చోటివ్వకూడదు. చంద్రబాబు నాయుడు గారు పాదయాత్ర చేసినప్పుడు కూడా అనేక సమస్యలు ఆయన దృష్టికి వచ్చినట్లు లేదు. పాదయాత్ర కూడా కార్పోరేట్ స్థాయి ధోరణిలో జరిగిందనే విమర్శ ఉంది. అధికారం దక్కించుకున్న పార్టీ ఓటువేసిన ప్రజల అభిమానాన్ని నిలబెట్టుకోలేక పోతోంది. ఎన్నికలకు మిగిలి ఉంది ఏడాదే కాబట్టి రాజకీయ పార్టీలు అందరూ అధికారం కోసం తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది. ఇందులో ఎవరికీ అధికారం అందుకోవడం అంత సులభం కాకపోవచ్చు.

–జోస్యుల వేణుగోపాల్ ,విజయవాడ ●

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha, Plot.No.185,
MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i t p a g e @ r y a a . c

చరిత్రలో ఈరోజు

ఫిబ్రవరి 10



రాంటెజన్

ప్రపంచంలో వైద్యరంగంలో రోగనిర్ధారణకు (రేడియోగ్రఫీ) మరియు రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్. ఈయన కనుగొనే ఎక్స్ కిరణాలు వైద్యరంగలములోనె కాక భద్రతా రంగంలో ఉపయోగపడుతున్నాయి. విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మార్చి 27,1845 – 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8న విద్యుదయస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యలుల అవధులలో గల ఎక్స్–కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటిసారి నోబెల్ బహుమతి పొందారు. ఈయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టికలో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు. రాయింట్జన్ 1845 మార్చి 27న జర్మనీలోని లెన్నెస్‌లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్‌లో విద్యాభ్యాసం జరిగింది. 1865లో యుట్రెచ్ యూనివర్సిటీలో చేరేందుకు ప్రయత్నాలు ప్రారంభించాడు. కాని జూరిచ్‌లో గల ఫెడరల్ పాలిటెక్నిక్ సంస్థలో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడ మెకానికల్ ఇంజనీరుగా చేరాడు. 1869లో తత్వశాస్త్రమునందు జూరిచ్ విశ్వవిద్యాలయం నుండి పి.హె.డి పట్టాను పొందాడు. ఆ విశ్వవిద్యాలయంలో ప్రముఖ ప్రొపెసర్ అయిన ఆగస్టు కుండ్ట్ యొక్క ప్రియమైన శిష్యుడయ్యాడు.

1874లో స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో అధ్యాపకునిగా నియమించబడ్డాడు. 1875లో హోహెనీం విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా నియమించబడ్డాడు. తర్వాత 1876లో స్టాన్ ఫర్డు విశ్వవిద్యలయంలో మరల అధ్యాపకునిగా చేరాడు. 1888లో గీసన్ విశ్వవిద్యాలయంలో భౌతికశాస్త్ర ఆచార్యునిగా చేరాడు. తర్వాత వుర్జ్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో చేరారు. 1900 లో ప్రభుత్వ అభ్యర్థ మేరకు మంచ్ యూనివర్సిటీలో చెరారు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. అవుడు న్యూయార్క్‌లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చినప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేషజీవితాన్ని మునిచ్ నందే గడిపారు.

1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్జ్,జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్,టెస్లా,మరియు లీనార్డ్‌లతో పనిచేశారు. ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాయింట్ జనే స్వయంగా వాటిని ఎక్జ్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఈయనకు 1901లో భౌతిక శాస్త్రం తరవున నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స్ రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది.

రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజునాళం)తో పరిశోధనలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు యా ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడకుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం వింత మెరువులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించగలిగాడు.
ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహవు పలకల గుండా ప్రయాణం చేయగలవని ఆయన కనుగొన్నాడు. ఈ కిరణాలు కూడా ఓ రకమైన కాంతి కిరణాలే అని అయితే వీటి తరంగ దైర్ఘ్యం చాలా తక్కువ కావటం వల్ల మనుషుల కళ్ళకు కనిపించవని రాయింట్జన్ వెల్లడించాడు. మామూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూవుతూ ఉండగా, యా కిరణాలు మాత్రం చూపకుండా ఉంటాయా అనే ఆలోచన రాయింట్ జెన్ కి రావటం – శాస్త్ర ప్రపంలో ఒక సరికొత్త అధ్యాయానికే కారణభూతమైనది.

ప్రయోగం చేయటం కోసం రాయింట్ జన్ ఫోటో గ్రాఫిక్ ప్లేటు మీద తన భార్య చేతిని ఉంచి యా కిరణాలను ప్రసారం చేసి ఫోటోను డెవలప్ చేసి చూసి ఆశ్చర్యపోయాడు. చేతి ఎముకలు ఉంగరంతో సహా ఆ ఫోటోలో వచ్చింది. చుట్టూ మాంసం ఉన్నట్లు మసక మసకగా ఉంది. అంటే సజీవంగా ఉన్న మనిషి కంకాళాన్ని ఈ కిరణాల ద్వారా ఫోటో తీయవచ్చని స్పష్టంగా తేలింది.

దురదృష్ట వశాత్తు రాయింట్ జన్, ఆయనతో కలిసి పనిచేసిన మరో ఇద్దరు పరిశోధకులు యా ఎక్స్ కిరణాల తాకిడికే క్రమక్రమంగా మరణించారు. ఈ ఎక్స్–కిరణాలవల్ల ఎంతో ప్రయోజనం కలుగుతున్నప్పటికీ వాటిని మితిమీరి వాడితే మాత్రం ప్రమాదం తప్పదు. యా కారణంగానే ఎక్స్–కిరణాలను నిరంతరం గురి కాబట్టే రాయింట్ జన్ ఆ కిరణాల ప్రభావంగానే చనిపోయాడని తెలుస్తోంది.

రాంత్ జెన్ ఆయన చేసిన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు కూడా తీసుకోలేదు. నోబెల్ బహుమతిగా వచ్చిన ధనమును వర్జ్‌బర్గ్ విశ్వ విద్యాలయమునకు విరాళంగా యిచ్చారు. పురస్కారాలు:

రమ్ ఫోర్డ్ మెడల్ (1896), మాటెక్కీ మెడల్ (1896), ఎలియట్ క్రెస్సన్ మెడల్ (1897), భౌతిక శాస్త్రం లో నోబెల్ బహుమతి (1901)



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫలితాల్లో తీవ్ర నిరాశ


ముంబై: దేశంలో అతిపెద్ద ప్రభుత్వం రంగ బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) షాకింగ్ ఫలితాలను విడుదల చేసింది. ఆశ్చర్యకరంగా 2017-18 డిసెంబర్ క్వార్టర్‌లో రూ.2,416.37 కోట్ల నికర నష్టాలను మూటకట్టుకున్నట్టు ప్రకటించింది. ముందటేడాది ఇదే క్వార్టర్‌లో ఈ బ్యాంకుకు నికర లాభాలు రూ.2,610 కోట్లు ఉన్నాయి. ప్రొవిజన్స్, కంటింజెన్సీస్ ఏడాది ఏడాదికి 111 శాతం పెరిగి రూ.18,876.21 కోట్లగా ఉన్నట్టు తెలిపింది. 2016-17 ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇవి కేవలం రూ.8,942.83 కోట్లగా మాత్రమే ఉన్నాయి. స్థూల నిరర్థక ఆస్తులు(ఎన్‌పీఏలు) కూడా క్యూ3లో రూ.1.99 లక్షల కోట్లకు పెరిగాయి. ఇవి 2016-17 క్యూ3లో రూ.1.08 లక్షల కోట్లగా ఉన్నాయి. కేవలం నికర వడ్డీ ఆదాయాలు మాత్రమే బ్యాంకువి 26.88 శాతం పెరిగి, ఏడాది ఏడాదికి రూ.18,687.57 కోట్లగా రికార్డయ్యాయి. ఇతర ఆదాయలు 16.3 శాతం క్షీణించాయి. నికర ఎన్‌పీఏలు కూడా బ్యాంకుకు బాగానే పెరిగాయి. బ్యాంకు ఈ మేర నష్టాలు నమోదుచేయడానికి ప్రధాన కారణం భారీగా ప్రొవిజన్లు పెరగడం, అసెట్ క్వాలిటీ సీక్వెన్షియల్‌గా దెబ్బతినడమేనని తెలిసింది. విశ్లేషకుల అంచనాలను కూడా బ్యాంకు తప్పింది. ఫలితాల ప్రకటన నేపథ్యంలో ఎస్‌బీఐ షేర్లు 1.68 శాతం నష్టంలో రూ.296.40 వద్ద ముగిశాయి. మార్కెట్ అవర్స్ తర్వాత ఎస్‌బీఐ తన ఫలితాలను ప్రకటించింది.

బిజినెస్

9-2-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		&	నిఫ్టీ
ఆరంభం	34,630.72	ఆరంభం	10,416.50
గరిష్ఠం	34,850.21	గరిష్ఠం	10,403.60
కనిష్ఠం	34,621.67	కనిష్ఠం	10,447.45
ముగింపు	**34,005.76**	ముగింపు	**10,454.95**
మార్పు (పా)	-407.40	మార్పు (పా)	-121.90
మార్పు (శా)	-1.21	మార్పు (శా)	-1.15

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,910.74	-116.18	-1.05
S&P BSE SENSEX Next 5034,443.11		-189.03	-0.55
S&P BSE 100	10,851.72	-106.67	-0.97
S&P BSE Bharat 22 Index	3,684.74	-27.69	-0.75

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
FORTIS	148.30	+22.20	+17.61
SAIL	93.95	+7.85	+9.12
HFCL	30.70	+2.30	+8.10
BFUTILITIE	472.80	+33.40	+7.60
IBREALEST	228.10	+15.10	+7.09

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
NATCOPHARM	831.45	-72.85	-8.06
VAKRANGEE	202.50	-10.65	-5.00
REDINGTON	139.70	-6.55	-4.48
AMBUJACEM	245.40	-9.60	-3.76
ECLERX	1326.45	-51.70	-3.75

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
SHANKARA	1711.15	77.13	459891
VEDL	315.35	76.49	2407816
TATAMOTORS	377.50	72.28	1890021
SPICEJET	134.50	62.38	4593464
PCJEWELLER	380.20	61.83	1571431

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	64.0295	యూరో	79.7295
యన్	58.2200	పౌండ్	90.4033

క్రిప్టోకరెన్సీలో అత్యంత ధనికుడు 'క్రిస్ లార్సన్'

- విపుల్ సహ వ్యవస్థాపకుడి సంపద 8 బిలియన్ డాలర్లు
- తర్వాతి స్థానాల్లో జోసెఫ్ లుబిన్, చాంగ్‌పెంగ్ ఝావో
- క్రిప్టోకరెన్సీలు త్వరలోనే జీరో అంటోన్న గోల్డ్‌మన్ సాచ్స్



న్యూఢిల్లీ: ఫోర్బ్స్ మేగజైన్ తాజాగా ప్రకటించిన క్రిప్టోకరెన్సీ అత్యంత ధనికుల్లో విపుల్ సంస్థ సహ వ్యవస్థాపకుడు క్రిస్ లార్సన్ నెంబర్ వన్ స్థానాన్ని ఆక్రమించారు. ఆయన క్రిప్టోకరెన్సీ నికర సంపద విలువ మొత్తం 7.5 బిలియన్ల నుంచి 8 బిలియన్ డాలర్ల మధ్య ఉంటుందని అంచనా. ఇందులో అధిక భాగం రివుల్ కంపెనీ చలామణిలో చేస్తున్న క్రిప్టోకరెన్సీ 'ఎక్స్ఆర్‌పి' రూపంలోనే ఉండటం గమనార్హం. లార్సన్ మొత్తంగా 5.19 బిలియన్ల ఎక్స్ఆర్‌పిని కలిగి ఉండటం ద్వారా ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్‌ని సైతం పక్కకు నెట్టి ప్రపంచంలోని అత్యంత ధనికుల్లో ఒకరుగా నిలిచారు.

లార్సన్ సంపద ఇంతలా పెరిగిపోవడానికి ప్రధాన కారణం గతేడాది ఆఖర్లో ఎక్స్ఆర్‌పి విలువ అమాంతం పెరిగిపోవడమే. ఇక ఎథిరియమ్ సహ వ్యవస్థాపకుడు జోసెఫ్ లుబిన్ 1 బిలియన్ నుండి 5 బిలియన్ డాలర్ల నికర సంపదతో రెండో స్థానంలోనూ, టోక్యో కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బినాన్స్ వ్యవస్థాపకుడు చాంగ్‌పెంగ్ ఝావో 1.1 బిలియన్ల నుండి 2 బిలియన్ డాలర్ల సంపదతో మూడో స్థానంలోనూ నిలిచారు.

మరోవైపు ఇటీవల కాలంలో బిట్‌కాయిన్ బిలియనీర్లుగా వెలుగులోకి వచ్చిన జెమిని సంస్థ సహ వ్యవస్థాపకులు కేమరూన్, టైలర్ వింక్లీవోస్, బ్యాంకింగ్ రంగానికి చెందిన స్వతంత్ర పెట్టుబడిదారు మాథ్యూ మెల్లోన్ వరుసగా తర్వాత స్థానాలను ఆక్రమించారు. కేమరూన్, టైలర్ వింక్లీవోస్ నికర సంపదను 900 మిలియన్ డాలర్ల నుండి 1.1 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. మెల్లోన్ నికర సంపదను 900 మిలియన్ డాలర్ల నుండి 1 బిలియన్ డాలర్లుగా మదింపు వేశారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు 1500 రకాల క్రిప్టోకరెన్సీలు చలామణిలో ఉన్నాయని, 2017 ప్రారంభం మొదలుకుని వీటి మొత్తం విలువ 31 రెట్ల మేర పెరిగి 55 వేల కోట్ల డాలర్ల (రూ.35,75,000 కోట్లు)కు చేరుకుందని ఫోర్బ్స్ పత్రిక వెల్లడించింది. అయితే, అడ్డూఅదుపూ లేకుండా దూసుకుపోతోన్న క్రిప్టోకరెన్సీల విలువ త్వరలోనే జీరో అవుతుందని ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ సాచ్స్ జోస్యం చెబుతోంది. ఈ ఊహాజనిత కరెన్సీ మార్కెట్‌ను 1990వ దశకం చివర్లో వచ్చిన ఇంటర్నెట్ సంక్షోభంతో పోల్చింది. ప్రస్తుతం చలామణిలో ఉన్న క్రిప్టోకరెన్సీలు దీర్ఘకాలం పాటు మనుగడ సాగించలేవని, వీటికి ప్రత్యామ్నాయాలు రాగానే ఇవన్నీ కనుమరుగైపోతాయని గోల్డ్‌మన్ సాచ్స్ పరిశోధనా విభాగం అధిపతి స్టీవ్ స్ట్రాంగిన్ పేర్కొన్నారు. అయితే ఆ విషయాన్ని కచ్చితంగా చెప్పలేమని ఆయన అన్నారు. లావాదేవీలు నెమ్మదిగా జరగడం, భద్రతా సవాళ్లు పెరిగిపోవడం, నిర్వహణ వ్యయం ఎక్కువగా ఉండటం లాంటి కారణాల వల్ల ఈ కరెన్సీలకు త్వరలోనే గడ్డుకాలం రాగలదని ఆయన అన్నారు.

భారీగా పతనమైన స్టాక్ మార్కెట్లు

- 407 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 122 పాయింట్లు కోల్పోయి నిఫ్టీ
- ఎస్ బ్యాంక్, అరబిందో ఫార్మా..తదిర సంస్థల షేర్లకు నష్టం
- అమెరికా గుబులుతో మార్కెట్ బెంబేలు
- బ్యాంకు షేర్ల పతనంతో మరింత కుదేలు



ముంబై: శుక్రవారం నాడు స్టాక్ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. సెన్సెక్స్ 407 పాయింట్లు నష్టపోయి 34,006 వద్ద, నిఫ్టీ 122 పాయింట్లు కోల్పోయి 10,455 వద్ద స్థిరపడ్డాయి. ఈరోజు ట్రేడింగ్ లో వరుస నష్టాల నుంచి తేరుకున్నాయనుకున్నప్పటికీ అమెరికా స్టాక్ మార్కెట్ల ప్రభావం కారణంగా దేశీయ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. ఎన్ఎస్ఈలో ఎస్ బ్యాంక్, అరబిందో ఫార్మా,ఎస్ బీఐ, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. హెచ్ సీఎల్ టెక్నాలజీస్, లుపిన్, ఏషియన్ పెయింట్స్, సిప్లా, టాటా స్టీల్ సంస్థల షేర్లు ఫర్వాలేదనిపించాయి. కాగా, నిన్నటి ట్రేడింగ్ లో అమెరికా మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. దీని ప్రభావం దేశీయ మార్కెట్లపై పడటంతో నిన్న కూడా నష్టాలను చవిచూసింది. వరుస నష్టాల నుంచి తేరుకున్నాయనుకునేలోపే అమెరికా మార్కెట్ల రూపంలో మళ్లీ బెంబేలెత్తాయి. దీనికి తోడు బ్యాంకింగ్ షేర్లు కూడా కకావికలం కావడం మార్కెట్ సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బతీసింది. దీంతో శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. గురువారం నాటి ట్రేడింగ్‌లో అమెరికా మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. ఆ ప్రభావం దేశీయ మార్కెట్లపై పడటంతో ఆరంభంలోనే సూచీలు నష్టాల బాట పట్టాయి. ప్రీ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ దాదావు 500 పాయింట్లు దిగజారింది. ఆ తర్వాత కాస్త కోలుకున్నట్లు కన్పించినా.. బ్యాంకింగ్ షేర్ల పతనంతో నష్టాల నుంచి బయటపడలేకపోయింది.

అమెరికా ఆర్థిక బిల్లుకు సెనెట్ ఓకే




న్యూయార్క్: ఎట్టకేలకు అమెరికా ఆర్థిక బిల్లుకు యూఎస్ సెనెట్, ప్రతినిదుల సభ ఆమోద, పలికాయి. అంతకుముందు యూఎస్‌లో సెనెట్, హౌస్ ఆఫ్ కామన్స్, వైట్ హౌస్ తన నియంత్రణలోనే ఉన్నా, డొనాల్డ్ ట్రంప్ కు మరోసారి షాక్ తగిలింది. ఆయన మాటను ప్రతినిధులు అంగీకరించే పరిస్థితులు లేకపోవడంతో, మూడు వారాల వ్యవధిలో యూఎస్ గవర్నమెంట్ మరోసారి షట్ డౌన్ స్థితిలోకి వెళ్లిపోయింది. కీలకమైన ఆర్థిక బిల్లును సెనెట్ తిర్కరించింది. ఫెడరల్ ఫండింగ్ బిల్లు గత రాత్రో ముగిసిపోగా, కొత్త ద్రవ్య పరపతికి ఆమోదం లభించక పోవడంతో అర్ధరాత్రి నుంచి ప్రభుత్వ కార్యాలయాలు మూతబడ్డాయి. ఒక్క డాలర్ కూడా బయటకు వెళ్లే అవకాశాలు లేకపోవడంతో సంక్షేమ పథకాలకు నిధులు లేని పరిస్థితి. నెనెట్ తో పాటు హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ కూడా కొత్త బిల్లుకు ఆమోదం తెలపాల్సి వుండటంతో తాజా సంక్షోభం ఎన్ని రోజులు కొనసాగుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కాగా, జనవరిలో ఆర్థిక బిల్లుకు ఆమోదం లభించకమూడు రోజుల పాటు ప్రభుత్వం స్తంభించిన సంగతి తెలిసిందే.

17న మిస్ ఇండియా ఆడిషన్స్

హైదరాబాద్: ఇండియాలో జరిగే అతిపెద్ద ఫ్యాషన్ ఈవెంట్ మిస్ ఇండియాలో పాల్గొనాలని భావించే యువతుల కోసం ఆడిషన్స్ ఈనెల 17న హైదరాబాద్‌లో జరగనుంది. ఈ విషయాన్ని ఫెమీనా వెల్లడించింది. నగరంలోని అమీర్‌పేటలోగల ఎఫ్‌బీబీలో ఈ ఆడిషన్స్ జరుగుతాయని నిర్వాహకులు వెల్లడించారు. పాల్గొనాలని భావించేవారు బర్త్ సర్టిఫికెట్, ప్రస్తుతం నివశిస్తున్న రాష్ట్రం, స్వరాష్టం తదితర తదితర ధ్రువపత్రాలతో హాజరు కావాలని, డిసెంబర్ 2018 నాటికి 18 నుంచి 25 సంవత్సంరాలలోపు వయసు, కనీసం 5.5 అడుగుల ఎత్తు కలిగివుండాలని తెలిపారు.

'ఇండియన్ రిజర్వ్ బ్యాన్'ను నమ్మొద్దు

- నకిలీ వెబ్‌సైట్ నడుస్తోంది
- ఆన్ లైన్ మోసాలకు పాల్పడుతున్న సైట్
- ఎటువంటి బ్యాంకు వివరాలనూ వెల్లడించకండి
- ఖాతాదారులకు రిజర్వ్ బ్యాంక్ హెచ్చరిక



న్యూఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరిట ఓ నకిలీ వెబ్ సైట్ ప్రారంభమై ఆన్ లైన్ మోసాలకు పాల్పడుతోందని, 'ఇండియన్ రిజర్వ్ బ్యాన్ డాట్ ఓఆర్జీ' పేరిట అది నడుస్తోందని ఆర్బీఐ ఓ ప్రకటనలో హెచ్చరించింది. ఈ వెబ్ సైట్ ను నమ్మరాదని పేర్కొంది. ఖాతాదారుల నుంచి వివరాలను సేకరిస్తున్న ఈ వెబ్ సైట్ పై ఇప్పటికే పలు కేసులు ఉన్నాయని వెల్లడించింది. ఈ వెబ్ సైట్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, దీనికి బ్యాంకు ఖాతాదారులు ఎవరూ తమ తమ బ్యాంకు వివరాలను వెల్లడించరాదని సూచించింది. తాము సైబర్ పోలీసుల విభాగానికి ఫిర్యాదు చేశామని వెల్లడించింది. ఆర్బీఐ ఎన్నడూ వినియోగదారుల వివరాలను అడగబోదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని కోరింది. ఈ వెబ్ సైట్ హోమ్ పేజీ ఆర్బీఐ వెబ్ సైట్ హోమ్ పేజీని పోలి ఉండటంతోనే ఖాతాదారులు సులువుగా మోసపోతున్నారని అభిప్రాయపడింది. ఇదిలావుండగా, 2016 నవంబర్ లో పెద్ద నోట్లను రద్దు చేసిన తరువాత, రిజర్వ్ బ్యాంక్ పేరిట ఆన్ లైన్ మోసం చేసే ముఠాలు రంగంలోకి దిగిన సంగతి తెలిసిందే. క్రెడిట్ కార్డుల జారీ, యాప్ ద్వారా నగదు బదిలీ పేరిట కొన్ని కోట్ల రూపాయల డబ్బును ఇవి దోపిడీ చేశాయి. వీటిల్లో ఎన్నో కేసులింకా పెండింగ్ లో ఉన్నా, ఎప్పటికప్పుడు నకిలీ వెబ్ సైట్లు పుట్టుకొస్తుండటం గమనార్హం.

ఎంఎస్ఎంఈలకు పెద్దపీట: కమల్ కొఠారీ

ముంబై: గతవారంలో పార్లమెంట్ ముందుకు వచ్చిన బడ్జెట్ ప్రతిపాదనల్లో ఎంఎస్ఎంఈ కంపెనీలకు పెద్దపీట వేశారని గిన్నిస్ కార్పొరేట్ అడ్వయిజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రమోటర్ కమల్ కొఠారీ వ్యాఖ్యానించారు. రూ. 350 కోట్లలోపు టర్నోవర్ ఉన్న కంపెనీలపై కార్పొరేట్ పన్నును 25 శతానికి తగ్గించడం ఈ రంగానికి ప్రోత్సాహకరమని అన్నారు. ఈ సెక్టార్‌లో రూ. 3,794 కోట్లను రుణాలిచ్చేందుకు అంగీకరించడం శుభపరిణామమని, బడ్జెట్ ప్రతిపాదనల వల్ల ఈ రంగానికి మేలు కలుగుతుందని అన్నారు. ముద్రా రుణాలకు రూ. 3 లక్షల కోట్లుకు చేర్చడం కూడా మంచి నిర్ణయమని అన్నారు.

సౌదీ గగనతలం మీదుగా ఎయిరిండియా విమానాలు



- తమ దేశ గగనతలంపై భారత విమానాలు వెళ్లొచ్చన్న సౌదీ
- ఈ మేరకు ఇజ్రాయెల్ పత్రిక కథనం
- రెండు గంటలకు పైగా తగ్గనున్న ప్రయాణ సమయం
- ఇంకా, ధ్రువీకరించని భారత విమానయాన శాఖ, ఎయిర్ ఇండియా అధికారులు

న్యూఢిల్లీ: ఇజ్రాయెల్ కు.. అరబ్ దేశాలు, ఇస్లామిక్ దేశాలకు అస్సలు పడదు. చివరకు, తమ గగనతలం నుంచి కూడా ఇజ్రాయెల్ కు విమానాల రాకపోకలను ఆయా దేశాలు అంగీకరించవు. కానీ, తమ దేశ గగనతలం మీదుగా మన దేశ విమానాలు ఇజ్రాయెల్ కు వెళ్లేందుకు సౌదీ అరేబియా అంగీకరించింది. ఢిల్లీ నుంచి ఇజ్రాయెల్ లోని టెల్ అవీవ్ కు వెళ్లే ఎయిర్ ఇండియా విమానాలకు ఈ అనుమతి లభించింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ కు చెందిన ఓ పత్రిక వెల్లడించింది. అయితే, భారత విమానయాన శాఖ గానీ, ఎయిర్ ఇండియా అధికారులు గానీ ఇంకా ధ్రువీకరించలేదు. మార్చి నుంచి ఢిల్లీ-టెల్ అవీవ్ ల మధ్య వారానికి మూడుసార్లు విమానం నడిపేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)ను ఎయిర్ ఇండియా అనుమతి కోరిందని, ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోను, టెల్ అవీవ్ లోని బెన్ గురియాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలోను తమ విమాన సర్వీసులకు స్లాట్ల కోసం ఎదురు చూస్తున్నామని సంబంధిత అధికారి తెలిపారు. కాగా, ప్రస్తుతం టెల్ అవీవ్ నుంచి ముంబై వచ్చే విమానాలు ఎర్రసముద్రం, గల్ఫ్ ఆఫ్ అడెన్ మీదుగా చాలా దూరం ప్రయాణించి భారత్ కు రావాల్సి వస్తోంది. సౌదే అరేబియా తమ గగనతలాన్ని ఉపయోగించుకునే అమనుతి ఇవ్వడంతో టెల్ అవీవ్ వెళ్లే ప్రయాణ సమయం దాదావు రెండున్నర గంటలు తగ్గుతుంది.

డ్యూయల్ ఏబీఎస్‌తో యమహా వైజడ్‌ఎఫ్-ఆర్3



న్యూఢిల్లీ: దేశ రాజధానిలో జరుగుతున్న వాహన ప్రదర్శనలో యమహా సంస్థ సరికొత్త వైజడ్‌ఎఫ్-ఆర్3ని విడుదల చేసింది. బాలీవుడ్ స్టార్ జాన్ అబ్రహం ఈ బైక్‌ను విడుదల చేశారు. దీని ధర రూ. 3.48 లక్షల నుంచి ప్రారంభమవుతుందని యమహా ప్రతినిధులు వెల్లడించారు. డ్యూయల్ యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్ సాంకేతికతతో ఈ బైక్‌ను తయారు చేశామని, రెండు రంగుల్లో ఇది లభ్యమవుతుందని తెలిపారు. 4 స్ట్రోక్ ఇంజన్, 2 సిలిండర్ ఫ్యూయల్ ఇంజెక్టెడ్ సిస్టమ్ దీని సంస్థ చైర్మన్ మోడోఫుమి షితార వెల్లడించారు.

గూగుల్‌పై 136 కోట్ల జరిమానా

న్యూఢిల్లీ: సెర్చ్ ఇంజన్ దిగ్గజం గూగుల్ కు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) 136 కోట్ల రూపాయల జరిమానా విధించింది. 2012లో గూగుల్ పై అనుచిత వ్యాపార ధోరణుల కేసు దాఖలయింది. గూగుల్ కు చెందిన ఆల్ఫాబెట్ కంపెనీ వెబ్ సెర్చ్ లో, అడ్వర్టైయిజ్ మెంట్స్ లో పైచేయి సాధించేందుకు అనుచిత విధానాలు వినియోగించినట్టు తేలింది. దీనివల్ల పోటీ సంస్థలు, యూజర్లు నష్టపోయారని సీసీఐ తేల్చిచెప్పింది. దీంతో ఈ జరిమానా విధించినట్టు తెలిపింది. జరిమానా చెల్లించేందుకు రెండు నెలల గడువును ఇచ్చింది. అన్ని కోణాల నుంచి సునిశితంగా పరిశీలించిన తరువాతే జరిమానా విధించామని సీసీఐ స్పష్టం చేసింది.

స్పైస్ జెట్ విమానానికి తప్పిన ముప్పు

చెన్నై: స్పైస్ జెట్ విమానానికి పెను ప్రమాదం తప్పింది. 199 మంది ప్రయాణికులతో చెన్నై నుంచి ఢిల్లీకి బయల్దేరిన విమానం టైర్లను ముడుచుకునే హైడ్రాలిక్ సిస్టమ్ లో సాంకేతిక సమస్య ఏర్పడింది. దీంతో విమానం చెన్నై ఎయిర్ పోర్టు నుంచి టేకాఫ్ అవుతున్న సమయంలో దాని టైరు పేలిపోయింది. దీంతో అప్రమత్తమైన పైలట్ విమానాన్ని సురక్షితంగా తిరిగి చెన్నై విమానాశ్రయంలో ల్యాండ్ చేశారు. అనంతరం టెర్మినల్ బిల్డింగ్ కు తీసుకెళ్లగా విమానం టైరును మార్చారు. కాగా, విమానం పేలుడు ధాటికి మెయిన్ రన్ వే పాడైపోయింది. దాని మరమ్మతుల కోసం మెయిన్ రన్ వేను మూడు గంటలసేపు ఆపేసి బాగుచేశారు. పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు హాయిగా ఊపిరి పీల్చుకున్నారు.

ఇక సోలార్ పవర్ వాడకం; కోకకోలా



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని అన్ని బీవరేజ్ ప్లాంట్లలో సౌర విద్యుత్‌ను వినియోగించుకోనున్నట్టు కోకకోలా ఉత్పత్తులను తయారు చేస్తున్న హిందుస్థాన్ బీవరేజస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రకటించింది. అమీన్‌పూర్, విజయవాడ, శ్రీకాళహస్తి ప్రాంతాల్లోని తమ ప్లాంట్లలో సోలార్ పవర్ వాడకం ప్రాథమికంగా ప్రారంభమైందని సంస్థ సీఈఓ క్రిస్టినా రుగిరో ఎండీ మార్విన్ టిన్ వెల్లడించారు. ఈ ఫ్యాక్టరీల నుంచి 1.2 కోట్ల యూనిట్లను తాము తయాజురు చేస్తున్నామని వెల్లడించారు.

స్థూలకాయుల దుస్తుల కోసం ఓ యాప్



హైదరాబాద్: స్థూలకాయులకు నేటి తరం ఫ్యాషన్‌కు అనుగుణంగా దుస్తులను అందదించేందుకు ఎక్సలెంట్ డాక్ కామ్ పేరిట ఓ సరికొత్త యాప్ అందుబాటులోకి వచ్చిందది. దీనిలో అందుమాటులో ఉంచిన ప్లస్ సైజ్ దుస్తుల నుంచి తమకు నచ్చిన వాటిని కస్టమర్లు ఎంచుకోవచ్చిన ఎక్సలెంట్ సీఈఓ రక్షా షెట్టి వెల్లడించారు. కస్టమర్లందరికీ సంతృప్తిని కలిగించాలన్న ఉద్దేశంతో ఈ తరహా దుస్తులను అందుబాటులోకి తెచ్చినట్టు ఆమె తెలిపారు.

పెగా సిస్టమ్స్‌కు డిజిటల్ ట్రాన్స్‌పర్మేషన్ ప్రాజెక్టు



హైదరాబాద్: ప్రపంచవ్యాప్తంగా పలు కంపెనీలకు కస్టమర్ ఎంగేజ్‌మెంట్ సేవలను అందిస్తున్న తెలంగాణ సంస్థ పెగాసిస్టమ్స్‌కు మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు లభించింది. పౌరులు, వ్యాపార సంస్థలు షన్ని విభాగాల్లో ప్రభుత్వం అందించే సేవలను ఉపయోగించుకునేందుకు అనువుగా సింగిల్ పాయింట్ యాక్సెస్‌ను సృష్టించేందుకు తాము అందిస్తున్న సాఫ్ట్‌వేర్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాడుతోందని సంస్థ ఎండీ సుమన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీ ప్రభుత్వం ప్రారంభించిన నూతన కేంద్రీకృత ప్రభుత్వ పోర్టల్, అన్ని శాఖలు, స్ట్రీమ్‌లైన్ సేవలను అందిస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 33 శాఖలు, 315 ఏజన్సీలు 745 పౌర సేవలు ప్రయోజనం పొందుతున్నాయని తెలిపారు.

గ్రీన్‌కార్డుల పెండింగ్‌కు చెక్


వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదిస్తున్న వలస విధానంతో గ్రీన్‌కార్డుల పెండింగ్ తగ్గిపోతుందని అధ్యక్ష నివాసం వైట్‌హౌస్ వెల్లడించింది. లాటరీ విధానాన్ని రద్దు చేసి ప్రతిభ ఆధారిత వీసాలు ఇవ్వాలని ట్రంప్ మద్దతిస్తున్న వలస విధానంతో నైపుణ్యం గల ఉద్యోగుల గ్రీన్ కార్డుల దరఖాస్తులు పెండింగ్ తగ్గిపోయే అవకాశముందని తెలిపింది. గ్రీన్ కార్డుల విషయంలో ఒక్కో దేశానికి ఇచ్చే కోటాను రద్దు చేయాలని భారతీయ హెచ్1బీ వీసాదారులు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో వైట్‌హౌస్ ఈ ప్రకటన చేసింది. హెచ్1బీ వీసాల ద్వారా అమెరికాకు వెళ్లిన చాలా మంది భారతీయ అమెరికన్లు గ్రీన్ కార్డుల విషయంలో దేశాల వారీ కోటా కారణంగా చాలా ఇబ్బంది పడుతున్నారు. లక్షలాది మంది భారతీయ అమెరికన్ల గ్రీన్‌కార్డు దరఖాస్తులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండిపోతున్నాయి.

అమెరికాలోని వివిధ ప్రాంతాల్లో పలురకాల వీసాలపై వచ్చిన భారతీయులు ఉద్యోగాలు చేస్తున్నారు. వీరిలో పలువురు వాషింగ్టన్ చేరుకుని గత వారం రోజులుగా వలస విధానాల్లో మార్పు తీసుకురావాలని ట్రంప్‌ను, కాంగ్రెస్‌ను డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుత వలస విధానానికి స్వస్తి పలకడం ద్వారా మన ఆర్థిక వ్యవస్థకు కలుగుతున్న నష్టాన్ని నివారించనున్నామని వైట్‌హౌస్ ఈ నేపథ్యంలో ప్రకటించింది. దీనిపై ట్రంప్ కూడా ట్విటర్ ద్వారా స్పందించారు. లాటరీ విధానాన్ని రద్దు చేసే సమయం వచ్చింది, కాంగ్రెస్‌కు భేషైన వలస విధానాన్ని రూపొందించాల్సిన, అమెరికన్లను కాపాడాల్సిన అవసరముందని ట్రంప్ ట్వీట్ చేశారు. ప్రతిభ ఆధారిత వలసల ద్వారా ట్రంప్ ప్రపంచ వ్యాప్తంగా ప్రతిభావంతుల్ని, నిపుణులను అమెరికాకు వచ్చేలా ఆకర్షించాలని భావిస్తున్నారు.

డివిడెండ్‌ను ప్రకటించిన షెఫ్లర్ ఇండియా

న్యూఢిల్లీ: డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను వెల్లడించిన షెఫ్లర్ ఇండియా, ఒక్కో ఈక్విటీ వాటాపై రూ. 17 డివిడెండ్‌ను ప్రకటించింది. బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మూడు నెలల కాలంలో సంస్థ ఆదాయం 8.8 శాతం పెరిగి 52.46 కోట్ల రూపాయలకు పెరిగిందని సంస్థ ఎండీ దర్మేష్ అరోరా వెల్లడించారు. జీఎస్టీ అమలులోకి వచ్చిన తరువాత ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి వచ్చిందని, అయినప్పటికీ సంస్థ సంతృప్తికర పనితీరును ప్రదర్శించిందని అన్నారు. నికర ఆదాయం 10.8 శాతం పెరిగిందని ఆయన అన్నారు.

13 కోట్ల మంది యాక్టివ్ యూజర్లు: యూసీ



న్యూఢిల్లీ: యూసీ వెబ్ అందిస్తున్న యూసీ బ్రౌజర్‌ను ప్రతినెలా 13 కోట్ల మంది వినియోగిస్తున్నారు. ఈ విషయాన్ని సంస్థ అలీబాబా మొబైల్ బిజినెస్ గ్రూప్ యూసీ బ్రౌజర్ హెడ్ షల్లియా వెల్లడించారు. ఇటీవలే సరికొత్తగా వర్షన్ 12.0ను విడుదల చేశామని దీనివల్ల వీడియోలు మరింత వేగంగా బఫర్ అవుతాయని తెలిపారు. ప్రస్తుతం తమకు బ్రౌజర్ విభాగంలో 43 శాతం మార్కెట్ వాటా ఉందని, దీన్ని మరింతగా పెంచుకునేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.



విభజన హామీల కోసం రాజీనామా చేయండి : టీడీపీ ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్



కర్నూలు,సూర్యబ్యూరో: కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై టీడీపీ నేతలు మండిపడుతున్నారు. ఉభయసభల్లో ఎంపీలు ఆందోళన నిర్వహిస్తుంటే వారికి మద్దతుగా ఏపీలో టీడీపీ నేతలు తమ ఆందోళనను ఉధృతం చేస్తున్నారు. శుక్రవారం ఏపీ బంద్‌కు ప్రతిపక్షాలు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ బంద్‌లో టీడీపీ నేతలు ఎలాంటి ఆందోళనలు నిర్వహించకుండా శాంతియుతంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేశారు. మరోవైపు టీడీపీ ఎంపీలు ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అయిదు రోజులుగా నిరసనల ఉధృతి పెంచారే తప్ప తగ్గించలేదు. స్పీకర్ సుమిత్రా మహాజన్ వారించినా, కేంద్ర మంత్రులు సర్దిచెప్పాలని చూసినా వెనకడుగు వేయలేదు. సభ ప్రారంభమైనప్పటి నుంచి ముగిసేవరకూ నినాదాలు చేశారు. స్పీకర్ పోడియం చుట్టుముట్టి ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఏపీకి జరిగిన అన్యాయాన్ని తెలియజేశారు. కేంద్రం ఎంతకూ దిగిరాకపోవడంతో ఆందోళనను మరింత ఉధృతం చేసే యోచనలో టీడీపీ ఉన్నట్లు తెలుస్తోంది. చివరిగా రాజీనామా అస్త్రాన్ని టీడీపీ ప్రజాప్రతినిధులు ప్రయోగిస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ ఊహాగానాలకు బలం చేకూర్చే విధంగా ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనం రేపుతున్నాయి. ఇందులో భాగంగా ఆయన విభజన హామీల కోసం రాజీనామా చేయాలని టీడీపీ ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. తాను ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. ఇంతకు ముందు ఢిల్లీలో మీడియాతో ఎంపీలు టీజీ వెంకటేష్, కొనకళ్ల నారాయణ మాట్లాడారు. కేంద్రంతో తాడో పేడో తేల్చుకునేందుకు తాము సిద్ధమని, అవసరమైతే పదవులను సైతం వదులుకుంటామని స్పష్టం చేశారు. తమ ఆందోళనను కేంద్రం పట్టించుకోలేదని, స్నేహధర్మం పాటించలేదని కొనకళ్ల నారాయణ, టీజీ వెంకటేష్ దుయ్యబట్టారు.

ఎన్నికల్లో 'కోదండ' ఎవరివైపు?

- టీఆర్ఎస్ సర్కార్ విధానాలను నిరసిస్తూ
- కాంగ్రెస్‌కు దన్నుగా నిలుస్తారన్న ఊహాగానాలు
- ఆ ఊహాగానాలకు తెరదించుతూ పార్టీ ఏర్పాటుకు నిర్ణయం
- టీ-జాక్‌ను కొనసాగిస్తూనే, రాజకీయ పార్టీ ఏర్పాటుకు సన్నాహాలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రానున్నా ఎన్నికల్లో టీ-జాక్ ఛైర్మన్ కోదండరామ్ ఎవరిపక్షం వహించనున్నారన్నది రాష్ట్ర రాజకీయాల్లో హాట్‌టాఫిక్‌గా మారింది. టీ-జాక్ ఛైర్మన్‌గా ఉద్యమసమయంలో టీఆర్ఎస్‌తో అంటకాగిన కోదండ, ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం అనంతరం టీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలతో విభేదించి, కాంగ్రెస్‌కు చేరువ అవతున్నట్లు కనిపించారు. అయితే ఆయన రానున్నా ఎన్నికల్లో రెండు పార్టీలకు సమదూరం పాటిస్తారా? లేకపోతే టీఆర్ఎస్ సర్కార్ విధానాల్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఆయన, కేసీఆర్ వ్యతిరేక శక్తులను ఏకతాటిపైకితీసుకువచ్చే ప్రయత్నంలో కాంగ్రెస్‌కు దన్నుగా నిలుస్తారనే ఊహగహానాలు నిన్న, మొన్నటి వరకు వినిపించాయి. అయితే ఆ ఊహగహానాలన్నింటికీ తెరదించుతూ, కోదండరామ్ త్వరలోనే నూతన పార్టీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో తెలంగాణ రాష్ట్ర రాజకీయ యవనికపై ఎన్నికల నాటికి మరో కొత్త పార్టీ ఆవిర్భవించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు లేవంటూ ప్రాజెక్టుల కోసం బలవంతపు భూసేకరణను నిరసిస్తూ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్న డిమాండ్‌తో ఇప్పటికే టీఆర్ఎస్ ప్రభుత్వంతో పోరాటం చేస్తున్న టీ-జాక్ ఛైర్మన్ కోదండరామ్, త్వరలోనే నూతన పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు ఇటీవల రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్‌లో నిర్వహించిన టీ-జాక్ స్టీరింగ్ కమిటీ సమావేశ అనంతరం పేర్కొన్నారు.



ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం కూడా ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు కనిపించలేదని భావిస్తోన్న కోదండరామ్, నూతన రాజకీయపార్టీ ఏర్పాటుకు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో టీ జేఏసీని రాజకీయ పార్టీగా మార్చాలన్న టీ-జాక్ నేతలు పలువురు కోదండరామ్‌కు సూచించారు. అయితే ఆయన, టీ-జాక్‌ను ఉద్యమం సంస్థగా కొనసాగించడానికి మొగ్గు చూపారు. కొత్త పార్టీ పెట్టాలని ప్రజలు కోరినా ముందు సున్నితంగా తిరస్కరించిన కోదండరామ్, ఇప్పుడు మారిన పరిస్థితులు నేపథ్యంలో నూతన పార్టీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. అయితే టీ-జాక్‌ను యథావిధిగా కొనసాగిస్తూనే, నూతన రాజకీయ పార్టీ ఏర్పాటు చేయాలని కోదండరామ్ నిర్ణయించారు. రాజకీయాల్లో మార్పు కోసం పార్టీ పెట్టాలని టీ జాక్ భావిస్తోంది. ప్రజల సహకారంతో నూతన పార్టీని నడుపుతూ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించింది. తెలంగాణ ఉద్యమంలో టీ-జాక్ కీలక పాత్ర నిర్వహించింది. ప్రజాభిప్రాయాన్ని ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి అనుకూలంగా మలచడంతో కీలక భూమిక పోషించింది. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ నేతృత్వంలో నిర్వహించిన మిలియన్ మార్చ్, సకలజనుల సమ్మె వంటి కార్యక్రమాలను విజయవంతం చేయడంలో టీ-జాక్ పాత్ర మరిచిపోలేనిది. తెలంగాణ ఆవిర్భావ అనంతరం 2014లో జరిగిన సాధారణ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు, టీ-జాక్ బహిరంగానే మద్దతు ప్రకటించింది. అయితే ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్, కోదండరామ్‌కు అంతగా ప్రాధాన్యతనివకపోవడంతో ఇరువురి మధ్య విభేదాలు బహిర్గతమయ్యాయి. టీఆర్ఎస్ విధానాలపై పోరాడే క్రమంలో ఆయన్ని అధికార పార్టీ నేతలు కాంగ్రెస్ ఏజెంటుగా విమర్శలు గుప్పించారు. ఒకదశలో కోదండరామ్ కాంగ్రెస్ చేరువవుతున్నట్లు కనిపించారు. అయితే ఎన్నికల నాటికి నూతన పార్టీ ఏర్పాటు ద్వారా అటు అధికార టీఆర్ఎస్, ఇటు ప్రధానప్రతిపక్షం కాంగ్రెస్‌కు సవాల్ విసిరేందుకు రె'ఢీ' అవుతున్నారు.

మూడు దేశాల పర్యటనకు బయలుదేరిన ప్రధాని మోడీ

పాలస్తీనాలో పర్యటిస్తున్న తొలి భారత ప్రధాని మోడీ

ఆరు నెలల క్రితం పాలస్తీనా బద్ధశత్రువు ఇజ్రాయెల్‌లో పర్యటించిన మోడీ

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ పాలస్తీనా, యూఏఈ, ఒమన్ దేశాల పర్యటనకు బయలుదేరారు. పాలస్తీనాకు బయలుదేరిన ప్రధాని ఆ దేశ బద్ధశత్రువైన ఇజ్రాయెల్ పర్యటనకు ఆరు నెలల క్రితం వెళ్లిన సంగతి తెలిసిందే. కాగా, పాలస్తీనా వెళుతున్న తొలి భారత ప్రధాని మోడీ కావడం విశేషం. పాలస్తీనా నుంచి మోడీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వెళ్లనున్నారు. ఆ పర్యటన ముగిసిన అనంతరం ఆయన ఒమన్‌లో పర్యటించనున్నారు. సోమవారం నాటికి ప్రధాని పర్యటన ముగియనుంది. ఢిల్లీ నుంచి బయలుదేరిన ప్రధాని జోర్డాన్ రాజధాని అమ్మాన్ చేరుకోనున్నారు.

ప్రధాని మోడీ చారిత్రక పాలస్తీనా పర్యటన నేడే

పాలస్తీనా ప్రజలకు మౌలిక వసతుల కల్పనపై మోడీ దృష్టి

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ శనివారం పాలస్తీనాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ దేశానికి మద్దతుతో పాటు పలు వరాలు ప్రకటించనున్నారు. రమల్లాలో వంద పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, స్కూళ్ల నిర్మాణానికి సంబంధించి మోడీ ప్రకటన చేసే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పర్యటన వెనుక ఎటువంటి రాజకీయ ఉద్దేశమూ లేదని చెబుతున్నారు. ఆ దేశానికి ప్రేమపూర్వకమైన మద్దతు అందించేందుకు, పాలస్తీనాకు తామున్నామని భరోసా ఇచ్చేందుకే మోడీ వెళుతున్నట్టు చెబుతున్నారు. అలాగే విద్య, వైద్యం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాల్లో ఇరు దేశాల మధ్య ఒప్పందం జరిగే అవకాశం ఉంది. మోడీ తన పర్యటనలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కెపాసిటీ బిల్డింగ్‌పై దృష్టి సారించే అవకాశం ఉంది. అంతర్జాతీయ స్థాయి విద్యకు, వైద్యానికి దూరంగా ఉన్న పాలస్తీనా ప్రజలకు అవి అందించాలన్న పట్టుదలతో మోడీ ఉన్నట్టు తెలుస్తోంది. జెరూసెలంను ఇజ్రాయెల్ రాజధానిగా అమెరికా ప్రకటించిన తరువాత దీనిని వ్యతిరేకిస్తూ ఐక్యరాజ్య సమితిలో భారత్ వోటు వేసింది. అంతే కాదు, తాము ఏ వైపు ఉంటామో తేల్చిచెప్పింది.

రాజ్యసభలో కేవీపీతో జత కలిసిన సీఎం రమేష్, టీజీ వెంకటేష్ :లైవ్‌లో చూపవద్దన్న వెంకయ్య

న్యూఢిల్లీ : గడచిన నాలుగు రోజులుగా రాజ్యసభలో ఒంటరిగా వెల్‌లో నిలబడి, ఆంధ్ర ప్రదేశ్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావుకు శుక్రవారం తెలుగు దేశం సభ్యుల నుంచి అనూహ్య స్పందన లభించింది. టీడీపీ రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్, టీజీ వెంకటేష్, మోహన్ రావు తదితరులు వెల్‌లోకి వచ్చి నినాదాలు చేశారు. నలుగురు సభ్యులు వెల్‌లో నిలవడంతో సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. తనకు జీరో అవర్, క్వశ్చన్ అవర్ సాగడమే ముఖ్యమని స్పష్టం చేసిన ఛైర్మన్ వెంకయ్య నాయుడు సభ్యులను సముదాయించేందుకు ప్రయత్నించారు. ఆపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, సభ్యులు చేస్తున్న ఈ తరహా నిరసనలను ప్రజలు చూడాలని తాను భావించడం లేదని చెప్పారు. వారి వైపు కెమెరాలు తిప్పవద్దని ఆదేశించారు. ఇది పార్లమెంట్ సంప్రదాయాలకు వ్యతిరేకమని, తన సూచనలను పాటించాలని, లేకుంటే తన ముందు వారిని సస్పెండ్ చేయడం లేదా సభను వాయిదా వేయడం మినహా మరో మార్గం లేదని అన్నారు. అపై సభను మధ్యాహ్నం ఒంటి గంట వరకూ వాయిదా వేస్తున్నట్టు వెంకయ్య నాయుడు ప్రకటించారు.

పాస్‌బుక్‌పై రైతు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రైతులకు ఇచ్చే కొత్త పాస్ పుస్తకాల(భూమి హక్కు)పై తన ఫోటో ముద్రించవద్దని ముఖ్య మంత్రి కె.చంద్రశేఖర్ రావు అధికారులకు సూచించారు. కొత్తగా ఇచ్చే పాస్ పుస్తకాల నమూనాలను శుక్రవారం ప్రగతి భవన్ లో అధికారులు ముఖ్యమంత్రికి సూచించారు. పంటలకు గుర్తుగా ముదురు ఆకుపచ్చ రంగు లో ఉన్న పాస్ పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఎంపి క చేశారు. పాస్ బుక్ లో ముఖ్యమంత్రి ఫో టో ఉన్న నమూనాలను కూడా ముఖ్య మం త్రికి చూపించారు. దీనిపై స్పందించిన సిఎం కేసీఆర్.. పాస్ పుస్తకంపై రైతు ఫోటో తప్ప మరెవ్వరి ఫోటో వద్దు. రాజకీయ నాయకుల ఫోటోలు అవసరం లేదు. కేవలం రైతు ఫోటో, తెలంగాణ ప్రభుత్వం ముద్ర మాత్రమే పాస్ పుస్తకంపై ఉండాలి అని స్పష్టంగా చెప్పారు. తెలంగాణాలోని బోదకాలు వ్యాధితో బాధప డుతున్న వారికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బంఫర్ భోనంజా ప్రకటించారు. బోదకాలు వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతూ...నెల నెల మందులకు డబ్బులులేక అల్లాడిపోతున్నవారికి తానున్ననంటూ భరోసా ఇచ్చారు. బోదకాల బాధితులకు ప్రతీ నెలా రూ.వెయ్యి పెన్షన్ ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. రాష్ట్రంలోని 47వేల మంది బోదకాల బాధితులకు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పెన్షన్ అందించేందుకు వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తమని సీఎం వెల్లడించారు. వైద్య, ఆరోగ్యశాఖపై ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం ప్రగతి భవన్ లో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్ శర్మ, ముఖ్య కార్యదర్శులు నర్సింగ్ రావు, శాంతకుమారి, మెడికల్ అండ్ హెల్త్ డైరెక్టర్ వాకాటి కరుణ, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ లలితకుమారి, సిఎంఓ ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్ వేముల ప్రశాంత రెడ్డి, ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే సంజీవరావు, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, కార్పొరేషన్ల ఛైర్మన్లు శేరి సుభాష్ రెడ్డి, గ్యాదరి బాలమల్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ గ్రామం యూనిట్‌గా ప్రజలందరికీ ప్రభుత్వ ఖర్చుతోనే రోగ నిర్ధారణ పరీక్షలు చేయించాలని సీఎం అన్నారు. గ్రామస్థాయిలో పనిచేసే వైద్యాధికారులు, సిబ్బంది సేవలను వినియోగించుకునేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

తెలంగాణ వ్యాప్తంగా సర్వే నిర్వహించి బోదకాల బాధితుల వివరాలు తెలుసుకోవాలని అధికారులకు సీఎం నిర్దేశించారు. వ్యాధి మొదటి దశలో గుర్తిస్తే నయం చేయడం తేలిక అవుతుంది. ప్రతీ గ్రామంలో ప్రతీ ఒక్కరికి క్రమం తప్పకుండా ప్రభుత్వమే వైద్య పరీక్షలు చేయిస్తుంది. రోగం గుర్తించిన వెంటనే ప్రభుత్వపరంగానే చికిత్సచేయాలి. వెంటనే మందులు అందించాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీచేశారు. దీనికోసం ఎంత ఖర్చైనా వెనుకాడేది లేదన్నారు. పేద ప్రజల ఆరోగ్యం కాపాడడం కన్నా మించిన ప్రాధాన్యత ప్రభుత్వానికి ఏదీ లేదని సీఎం స్పష్టం చేశారు. ప్రజారోగ్యం విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఆశావర్కర్లకు మరోసారి జీతాలు పెంచుతమన్నారు. సెకండ్ ఏఎన్ఎంలకు కూడా జీతాలు పెంచనున్నట్లు సీఎం చెప్పారు.

తుమ్మల, కవిత చొరవతో కదలిక....

తాము ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాల్లో బోదకాలు బాధితులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, వారు కాలు తీసి కాలు వేయలేని పరిస్థితుల్లో ఉన్నారని, వారిని ఆదుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, నిజామాబాద్ ఎంపి కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రికి విన్నవించారు. ప్రభుత్వం వారికి అండగా నిలవాలని, సరైన వైద్యం అందించాలని, బోదకాలు వ్యాధి ప్రబలకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. ప్రభుత్వ అధికారులపై కూడా వత్తిడీ తెచ్చారు. వారి చొరవతో ప్రభుత్వంలో కదలిక వచ్చింది. తన సొంత జిల్లాలో కూడా బోదకాలు బాధితులు ఎక్కువగానే ఉన్నారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని భావించిన ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. బోదకాలు వ్యాధి గ్రస్తులకు అవసరమైన మందులు, ఇతర వైద్య సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ వ్యాప్తంగా బోదకాలు బాధితుల సమగ్ర సర్వే నిర్వహించాలని, గ్రామాల్లో వారి వివరాలు తీసుకోవాలని సిఎం కోరారు.

ప్రతీ గ్రామంలో క్రమం తప్పకుండా రోగ నిర్ధారక పరీక్షలు...

అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతీ ఒక్కరు ఎప్పటికప్పుడు రోగ నిర్ధారక పరీక్షలు చేయించుకుంటారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రతీ ఒక్కరికి అలాంటి ఆరోగ్య అవగాహన అలవాటు చేయించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అవగాహన ఉన్నవారు, ఆర్థిక స్థోమత కలిగిన వారు పరీక్షలు చేయించుకుంటున్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో, మారుమూల ప్రాంతాలో ఉన్నవారు, ముఖ్యంగా పేదలు రోగమొచ్చినప్పుడు తప్ప ఆసుపత్రులకు వెళ్ళరు. వైద్య పరీక్షలు చేయించుకోరు. దీనివల్ల చాలా వ్యాధులను ప్రాథమిక స్థాయిలో గుర్తించలేకపోతున్నారు. వ్యాధి మొదటి దశలోనే గుర్తిస్తే నయం చేయడం తేలిక అవుతుంది. ముదిరిన తర్వాత నయం చేయడం చాలా కష్టం. బోదకాలు కూడా అలాంటిదే. ప్రారంభ దశలో గుర్తిస్తే నయం చేయవచ్చు. కానీ ముదిరే దాక గుర్తించరు. చాలా రోగాల విషయాల్లో ఇలాగే జరుగుతుంది. ఇకపై అలా జరగడానికి వీలులేదు. ప్రతీ గ్రామంలో ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వమే క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయిస్తుంది. రక్త నమూనాలు సేకరించి, అన్ని రకాల రోగ నిర్ధారక పరీక్షలు చేయించాలి. రోగం గుర్తించిన వెంటనే ప్రభుత్వ పరంగానే చికిత్స చేయాలి. మందులు అందించాలి. దీనికోసం ఎంత ఖర్చయినా వెనుకాడేది లేదు. పేద ప్రజల ఆరోగ్యం కాపాడడం కన్నా మించిన ప్రాధాన్యత ప్రభుత్వానికి ఏదీ లేదు. ముందస్తు పరీక్షలు చేయడం తోపాటు వివిధ రకాల రోగాలు ప్రబలకుండా ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు చేపట్టాలి అని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ వైద్యం తీరు మారింది. ప్రభుత్వ ఆసుపత్రులు కూడా ఎంతో మెరుగయ్యాయి. కేసీఆర్ కిట్స్ పథకం అద్భుతంగా అమలవుతున్నది. కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రం తీసుకున్న చర్యలను ప్రశంసించింది. వైద్యాధికారులు తీసుకున్న చర్యల ఫలితంగా మలేరియా, డెంగ్యూ మరణాలు తగ్గాయి. ఈ ఒరవడి, స్ఫూర్తి కొనసాగాలి. గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లోని నిరుపేదల ముంగిట్లోకే వైద్యం చేరాలి. స్థానికంగానే వారికి వైద్య సేవలు అందాలి. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో పలు విధాలైన వైద్య అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారు.

జిల్లాల వారీగా బోదకాల వ్యాధి బాధితులు

జగిత్యాల	6463,
సిద్దిపేట	5199,
సూర్యాపేట	4587,
కామారెడ్డి	3342
ఖమ్మం	2886
సిరిసిల్ల	2350
జనగాం	2189
కరీంనగర్	1892
నిజామాబాద్	1847
వికారాబాద్	1823
వరంగల్ (రూరల్)	1777
మహబూబాబాద్	1682
నల్గొండ	1567
సంగారెడ్డి	1464
యాదాద్రి	1410
వరంగల్ అర్బన్	1051
మెదక్	1047
పెద్దపల్లి	913
అదిలాబాద్	673
మహబూబ్ నగర్	644
అసిఫాబాద్	479
నిర్మల్	292
మంచిర్యాల్	274
జయశంకర్	174
కొత్తగూడెం	142
నాగర్ కర్నూల్	112
మేడ్చల్	71
రంగారెడ్డి	55
గద్వాల్	39
వనపర్తి	32
హైదరాబాద్	0
మొత్తం	**46,476**

మొదటి పేజీ తరువాయి

నిరసనల మధ్య పార్లమెంట్ వాయిదా

లోక్‌సభలో టీడీపీ సభ్యులతో భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత ఎల్‌కె అద్వానీ మాట్లాడారు. సుమారు 10 నిమిషాల పాటు అద్వానీ వారితో మాట్లాడినట్లు సమాచారం. అద్వానీకి తమ నిరసనలపైన, ఏపీ పరిణామాలపైన టీడీపీ ఎంపీలు వివరించారు. దీంతో ఆంధ్ర ప్రదేశ్‌కు న్యాయం చేయాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే సభా మర్యాదలు కాపాడాలని అద్వానీ వారికి సూచించారు. ఏపీ వ్యవహారంపై తాను అరుణ్ జైట్లీతో మాట్లాడతానని చెప్పారు.

మాలేపై ఏం చేద్దాం?




భారత సాయాన్ని అర్థించారు. ఈ నేపథ్యంలో భారత ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చర్చించడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా, మోడీ, ట్రంప్ చర్చల్లో ఉత్తర కొరియా అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది. అలాగే, 2017 జూన్‌లో వైట్‌హౌస్‌లో మోడీ, ట్రంప్ మధ్య జరిగిన 2/2 చర్చల అంశాన్ని కూడా ఇరు దేశాధినేతలు ప్రస్తావించినట్టు శ్వేతసౌధం వివరించింది.

మొదటి పేజీ తరువాయి

మళ్లీ అదే పాట

ఆయన ఎలాంటి ప్రకటన చేయకపోగా పాత పాటే పాడారు. లోక్‌సభలోని సీన్ రాజ్యసభలోనూ పునరావృతమైంది. లోక్‌సభలో చెప్పిన విషయాలనే రాజ్యసభలోనూ మళ్లీ సేమ్ టూ సేమ్ రిపీట్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం జైట్లీతో రెండున్నర గంటలపాటు కేంద్రమంత్రి సుజనాచౌదరి చర్చించారు. రాజ్యసభలోనైనా మార్పు వస్తుందని టీడీపీ ఎంపీలు ఆశించారు. జైట్లీ ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో ఎంపీలు తీవ్ర నిరాశకు గురయ్యారు. విభజన సమయంలో ఏపీకి న్యాయం చేయాలని కోరామని, విభజన కారణంగా ఏపీ భారీగా ఆదాయం కోల్పోయిందని చెప్పారు. రాజధాని, పోలవరం, వెనుకబడిన ప్రాంతా లకు నిధులు ఇచ్చామని, రెవెన్యూలోటు ఎంత అనే విషయంపై చర్చలు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. రైల్వేజోన్, దుగరాజపట్నం పోర్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, పారిశ్రామిక కారిడార్‌పై ఆయా శాఖలు పరిశీలిస్తున్నాయని జైట్లీ తెలిపారు. కొత్త విషయాలు ప్రకటించకుండా ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

జైట్లీ మళ్లీ మళ్లీ అదే పాట : కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ మళ్లీ మళ్లీ చెప్పిందే చెప్పారు. బడ్జెట్‌పై చర్చకు సంబంధించి ఏపీకి ఇచ్చిన హామీలపై స్పష్టత, గడువు గురించి రాజ్యసభలోనైనా ప్రకటన చేస్తారని ఆశించిన ఆంధ్ర ఎంపీలకు మరోసారి నిరాశే ఎదురైంది. గురువారం లోక్‌సభలో ఏదైతే చెప్పారో మళ్లీ రాజ్యసభలోనూ అదే విషయాన్ని చెప్పారు. గత కొన్ని రోజులుగా ఏపీ ఎంపీలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ రాజ్యసభలో మాట్లాడుతూ రాజధాని, నిర్మాణానికి, వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇచ్చాం. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిధులు సమకూరుస్తూనే ఉన్నాం. రెవెన్యూలోటుకు సంబంధించి కొంత ఇచ్చాం. బకాయిలపై చర్చించి చెల్లిస్తాం. ఉక్కు కర్మాగారం, ఓడరేవులు తదితర అంశాలకు సంబంధించి సంబంధిత శాఖలు పనిచేస్తున్నాయి. మరోవైపు పోలవరం పనులు కొనసాగుతున్నాయి. ఏపీ విభజన సమయంలో అధిక ఆదాయాన్ని తెలంగాణ పొందింది. ఏపీ కోల్పోయిన లోటును భర్తీ చేయాల్సి ఉంది. రైల్వేజోన్, స్టీల్ ప్లాంట్, దుగ్గరాజ్పట్నం పోర్టు ఏర్పాటుపై వివిధ శాఖ్లో చ్రలు జరుపుతున్నాం. రాజధాని, పోలవరం నిర్మాణం కోసం నిధులిచ్చాం. విశాఖ్-చెనై ్న ఇండ్ట్రియ్ల కారిడార్‌పై దృష్టి పెట్టాల్ని చెప్పాం. 2014-15 సంవ్సరానికి ఏపీకి రూ.3,979 కోట్లు సాయం చేశాం అంటూ లోక్‌సభ తరహాలోనే తన ప్రసంగాన్ని కొనసాగించారు. అంతకుముందు గత కొన్ని రోజులుగా నిరసన తెలుపుతున్న ఎంపీలు రాజ్య సభలో జైట్లీ ప్రకటన చేస్తున్నప్పుడు మాత్రం నిరసన తెలుపలేదు. అయితే, ఇది చర్చలకు వేదిక అని, ఆందోళనలు చేయడానికి కాదని, సభ్యులు హుందాగా వ్యవహరించాలంటూ జైట్లీ ప్రసంగానికి ముందు రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యానా



యుడు కోరారు. అంతకుముందు పార్లమెంట్‌లో తెలుగుదేశం పార్టీ ఎంపీలు చేస్తున్న ఆందోళనకు ముగింపు పలికేందుకు ఉపరాష్ట్రపతి వెంకయ్య చొరవ తీసుకున్నట్లు సమాచారం. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత సుమారు రెండున్నర గంటల పాటు చర్చించారని తెలిసింది. చర్చలో జైట్లీ, అమిత్ షా, సుజనా చౌదరి, ఇతర ఎంపీలు పాల్గొన్నట్లు తెలుస్తోంది. అయితే, ఎంపీల ఆందోళన విరమించేందుకు కృషి చేశారే తప్ప వారిని సంతృప్తి పరిచే రీతిలో ప్రకటన చేయడంలో మాత్రం జైట్లీ మరోసారి విఫలమయ్యారు.

పార్లమెంట్ ఆవరణలో టీడీపీ ఎంపీల నిరసన

కేంద్ర బడ్జెట్లో ఏపీకి జరిగిన అన్యాయంపై పార్లమెంట్ ఆవరణలో టీడీపీ ఎంపీలు శుక్రవారం కూడా నిరసన కొనసాగించారు. పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఎంపీలు ఉదయం నిరసన చేపట్టారు. వెంకటేశ్వరస్వామి పాదాల సాక్షిగా మోడీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఎంపీలు డిమాండ్ చేశారు. ఏపీకి న్యాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విభజన హామీలు అమలుచేయాలని డిమాండ్ చేశారు.

వినూత్న వేషధారణలో శివప్రసాద్ : ఈ నిరసన కార్యక్రమంలో వినూత్న వేషధారణలో ఎంపీ శివప్రసాద్ పాల్గొన్నారు. వెంకటేశ్వరస్వామి, విజయవాడ కనకదుర్గమ్మ తనను ఆవహించారని ఆయన చెప్పారు. వెంకటేశ్వరస్వామి సన్నిధిలో మోడీ హామీలు ఇచ్చి మరిచిపోయారని, ఇందుకు పార్లమెంట్ సాక్షిగా హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కేంద్రం లెక్కచేయడం లేదని అన్నారు. ఏపీలో కాంగ్రెస్‌కు ఎలాంటి గతిపట్టిందో, బీజేపీకికూడా అలాంటి పరిస్థితే వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రానికి న్యాయం చేయాలంటూ రోజూ వినూత్నంగా నిరసన తెలిపిన చిత్తూరు ఎంపీ శివప్రసాద్ దానిని కొనసాగించారు. తప్పెటగుళ్ల కళాకారుడి వేషంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయం, అమలు చేయాల్సిన హామీలను పాట రూపంలో ఎలుగెత్తి చాటారు.

సుజనా, జైట్లీ మధ్య వాగ్వివాదం : ఏపీకి కేంద్ర ప్రభుత్వ సాయంపై ఆర్థిక మంత్రి జైట్లీ ప్రకటనతో కేంద్ర మంత్రి సుజనా చౌదరి తీవ్ర నిరాశకు గురయ్యారు. దీంతో ఆయన రాజ్యసభ లాబీలో అరుణ్ జైట్లీతో వాగ్వాదానికి దిగారు. రెండుసార్లు ప్రకటనలు చేసినా ఎందుకు సంతృప్తి లేదని జైట్లీ ప్రశ్నించారు. దీనికి కేంద్ర మంత్రి సుజనా చౌదరి ప్రతిస్పందిస్తూ డొల్ల ప్రకటనలతో ప్రజలను మోసం చేయలేరు. పార్టీలు ఉంటాయి. పోతాయి. కానీ, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి. పార్టీలకు విలువ ఇవ్వాలని, సంఖ్యాబలానికి కాదని వ్యాఖ్యానించారు. ఈ వాదనతో జైట్లీ అక్కడి నుంచి మౌనంగా నిష్క్రమించారు.

ఎందుకిలా ప్రవర్తిస్తున్నారో అర్థం కావట్లేదు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై లోక్సభలో ఆందోళన కొనసాగిస్తున్న టీడీపీ ఎంపీలతో బీజేపీ సీనియర్ నేత ఎల్.కే అద్వానీ మాట్లాడారు. సుమారు 10 నిమిషాల పాటు టీడీపీ సభ్యులతో ఏపీ సమస్యలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా విభజన హామీలు, సభలో ఎందుకు నిరసన తెలుపుతున్నామో, ఇతర పరిణామాల గురించి టీడీపీ నేతలు అద్వానీకి వివరించారు. అనంతరం అద్వానీ వారితో మాట్లాడుతూ ఏపీకి కేంద్రం న్యాయం చేయాల్సి ఉందని అభిప్రాయపడినట్లు సమాచారం. ఒకరినొకరు గౌరవించుకోవాలని, సభా మర్యాదలు కాపాడుకోవాలని అన్నట్లు తెలుస్తోంది. ఏపీ వ్యవహారంపై ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీతోనూ మాట్లాడానని ఎంపీలతో చెప్పారు. ఎందుకిలా ప్రవర్తిస్తున్నారో అర్థం కావట్లేదంటూ ఆయన ఎంపీల వద్ద నిరాశ వ్యక్తపరిచినట్లు సమాచారం.

రాజ్యసభలో వెంకయ్య తీవ్ర అసంతృప్తి : రాజ్యసభ జరుగుతున్న తీరుపై ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తీవ్ర అసంతృప్తి లోనయ్యారు. ఆందోళన చేయవద్దని పదేపదే చెప్పినప్పటికీ సభ్యులు వినకపోవడంతో ఒకింత ఆగ్రహానికి, అసంతృప్తికి లోనైన ఆయన సభ సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని కోరారు. సభా గౌరవం పెరిగేలా సభ్యులు వ్యవహరించాలని సభ్యులను కోరగా దీంతో టీడీపీ ఎంపీలు ఆందోళన విరమించుకున్నారు.

వారసత్వం ఈజీ కాదు



అనుమతి ఇచ్చా మని చెప్పారు. లక్షా 20వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించినట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో ప్రారంభమయే ప్రతీ అంతర్జాతీయ సదస్సు విజయ వంతమవుతుందన్నారు. కొత్త పరిశ్రమల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి లభించిందన్నారు. దేశంలోని ప్రధాన నగరాలకు దీటుగా హైదరాబాద్‌లో వ్యాపారం, మార్కెటింగ్‌కు అవకాశాలున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పారిశ్రామిక రంగంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చిందని వివరించారు. యూత్‌కాన్-2018 కూడా సక్సెస్ అవుతదని కేటీఆర్ అన్నారు. రాజకీ యాల కంటే ఆర్థికపరమైన అంశాలే కీలకమైనవి. రాష్ట్రం ఏర్పడిన మూడున్నరేళ్లలో ఎంతో ప్రగతి సాధించినమన్నారు. స్టార్టప్ నుంచి రియల్ ఎస్టేట్ వరకు ట్రెండ్ సెట్టర్‌గా నిలిచినట్లు పేర్కొన్నారు. భారత్‌లో యువశక్తి ఎక్కువగా ఉంది. దేశాన్ని యువత శాసిస్తోంది అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. రియాల్టీ రంగాన్ని కేంద్రం ప్రోత్సహించాలి. వ్యవస్థను మార్చే బాధ్యత యువతదేనన్నారు.

శ్రీవారి సేవా సదన్ నిర్మాణ పనులపై జెఈవో సమీక్ష

తిరుమల, మేజర్‌న్యూస్ : తిరుమలలో నిర్మాణంలో ఉన్న శ్రీవారి సేవాసదన్ పనుల పురోగతిపై జెఈవో కె.ఎస్. శ్రీనివాసరాజు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో గల ఐటి కాన్ఫ రెన్స్ హాల్లో శుక్రవారం ఈ సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా జెఈవో విభాగాల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా ఇఇ-1 ప్రసాద్ 3డిలో రూపొం దించిన భవనం నమూనాను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఇందులో పలు మార్పు లను జెఈవో సూచించారు. నూతన భవనంలో ఆర్‌వో తాగునీటి ప్లాంట్లు, సోలార్ హీటర్లు, భవనం చుట్టూ ఆహ్లా దంగా ఉద్యానవనం, సిసిటివిలు, సేవకుల శిక్షణ కోసం ఎల్ఇడి స్క్రీన్లు, స్పీకర్లు, అన్నప్రసాద వితరణశాల తదితర వసతులు కల్పించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. భవిష్యత్తులో ఒక రోజుకు సుశిక్షితులైన 2 వేల మంది శ్రీవారి సేవకులను వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని పిఆర్‌వో టి.రవిని ఆదేశిం చారు. ఈ సమావేశంలో టిటిడి ఎఫ్ఎ,సిఏవో ఓ.బాలాజి, చీఫ్ ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఇ-2 రామచంద్రరెడ్డి, ఎస్ఇ (ఎలక్ట్రికల్స్) వేంకటేశ్వర్లు, ఐటి విభాగాధిపతి శేషారెడ్డి, విఎస్‌వో రవీందర్రెడ్డి, డిఇ (ఎలక్ట్రికల్స్) శ్రీమతి సరస్వతి, ఇడిపి ఓఎస్‌డి శ్రీ బాలాజి ప్రసాద్, ఉద్యానవన విభాగం అధీక్షకులు శ్రీనివాస్ అధికారు లు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా రూపొందించాలి

రాష్ట్ర ఓటర్ల జాబితాల నమోదు పరిశీలకుడు ఆర్‌ఎస్‌ఎస్ రావత్

శ్రీకాకుళం,సూర్యబ్యూరో : జిల్లాలో ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా రూపొందించాలని ఓటర్ల నమోదు అధికారులను సాంఘిక సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి, రాష్ట్ర ఓటర్ల జాబితాల నమోదు పరిశీలకులు ఆర్‌ఎస్‌ఎస్ రావత్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఓటర్ల నమోదు అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రావత్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటర్ల నమోదు అత్యంత కీలకమైన ప్రక్రియని అన్నారు.

రేణుకాచౌదరిపై కాంగ్రెస్ అధిష్ఠానం గుస్సా

- బీజేపీ అసమ్మతి నేతల సమావేశానికి వెళ్లటంపై సీరియస్
- రాహుల్ కోటుపై జోక్యం పట్ల అసంతృప్తి
- ప్రధాని ప్రసంగం సందర్భంగా రాజ్యసభలో వ్యవహరించిన తీరుపై అభ్యంతరం



ఖమ్మం, సూర్యబ్యూరో: మాజీ కేంద్ర మంత్రి రాజ్యసభ సభ్యురాలు పవర్‌ఫుల్ లేడిగా పేరొందిన రేణుకాచౌదరి తీరుపై కాంగ్రెస్ అధిష్టానం గుస్సాగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఫైర్ బ్రాండ్‌గా పేరున్న రేణుకా చౌదరి ఏదిచేసినా సంచలనమేననే అభిప్రాయాలున్నాయి. తన తీరుతో నలుగురిని ఆకట్టు కోవటం ఆమె నైజం. అంతకు ముందు తెలుగుదేశంలో కాని తరువాత కాంగ్రెస్‌లో గాని ఆమెది ప్రత్యేకమైన తీరు. ఎక్కడికైనా చొచ్చుకొని పోవటం , దేనిపైనైనా తన స్టైల్లో నిగ్గతీయటం ఆమె అలవాటు. హిందీ, ఇంగ్లీషులలో అనర్గళంగా మాట్లాడ గలగటం ఆమెకు ఆదనపు అర్హత కావటంతో ఢిల్లీలో అధిష్టానంకు దగ్గరయ్యారు. రాష్ట్రానికి చెందిన హేమాహేమీలు సోనియా గాంధీని కలుసుకునేందుకు గంటల కొద్దీ వేచి ఉండే సందర్బంలో కూడా ఆమె నేరుగా వెళ్ళి కలిసి వచ్చిన సందర్బాలు అనేకం. అందుకే దేశంలో పార్లమెంట్‌కు పోటిచేసి ఓడిపోయిన వారికి ఎవరికి రాజ్యసభ టిక్కెట్ ఇవ్వకపోయినా ఆమెకు కాంగ్రెస్ అధిస్టానం టిక్కెట్ ఇచ్చి రాజ్యసభకు పంపించింది. ఒక సందర్బంలో ఎఐసిసి అధికార ప్రతినిధుల్లో చోటు సంపాదించారు. కాని కొద్ది కాలానికే దాన్ని నుంచి తప్పు కోవల్సి వచ్చింది. ప్రధానులు, రాష్ట్రపతి, సోనియా ఇతర కేంద్ర మంత్రుల వద్దకు అపాయింట్‌మెంట్ లేకుండా వెళ్ళగలిగే అతి కొద్దిమంది నేతల్లో ఆమె కూడా ఉన్నారు. ఆమెది దక్షణ భారతదేశం అయినప్పటికీ ఉత్తర భారతానికి చెందిన మహిళగానే గుర్తింపు పొందారు. తల్లిదండ్రులు ఉన్నత పదవుల్లో ఉన్నందున చాలాకాలం ఆంధ్రప్రదేశ్‌కు దూరంగా ఉండటంతో తెలుగుకూడా పట్టిపట్టి మాట్లాడుతుంటారు. తెలుగుదేశం హయంలో కేంద్ర మంత్రిగా ఉన్న రేణుకా చౌదరి యుపిఎ ప్రభుత్వం లోనూ కేంద్ర మంత్రిగా కొనసాగారు. ఉన్నతమైన పదవులు అలంకరిస్తున్నప్పటికీ కొన్ని సందర్బాల్లో ఆమె వ్యవహరిస్తున్న తీరు ఇబ్బంది కరంగా మారుతుందనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇటీవలనే బిజెపి అసమ్మతి నేతలు ఢిల్లీలో రాష్ట్ర మంచ్ పేరుతో ఒక సమావేశం నిర్వహించారు. దానికి యశ్వాంత్ సిన్హా, శత్రఘ్న సిన్హా తోపాటు త్రుణమూల్ కాంగ్రెస్‌కు చెందిన అసమ్మతి ఎంపి దినేష్ తివేది, ఎన్‌సిపి కి చెందిన మజీద్ మెమన్, ఆఫ్ ఎంపి సంజీయ్‌సింగ్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి సురేష్ మెహతా, జెడియుకి చెందిన పవన్ వర్మ ఇతర నాయకులు హాజరు కాగా కాంగ్రెస్ రాజ్యసభ సభ్యురాలుగా ఉన్న రేణుకా చౌదరి కూడా హాజరైయ్యారు. పార్టీకి ఏమాత్రం సమాచారం ఇవ్వ కుండా ఆమె ఆసమావేశంలో పాల్గొన్నట్లు తెలుస్తుంది. ఈ విషయం తెలుసు కున్న కాంగ్రెస్ అధిష్టానం ఆమె తీరుపై మండిపడినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ఒకవేళ అలాంటి సమావేశానికి వెళ్లాల్సి వస్తే పార్టీ పర్మిషన్ తప్పనిసరి. అది ఎవరు వెళ్లాలనే విషయం పార్టీనే నిర్ణయిస్తుంది. హైకమాండ్ అనుమతి లేకుండా ఒక రాజ్యసభ సభ్యురాలు సమా వేశానికి వెళ్లటం ఏమిటనే దానిపై అధిష్టానం పెద్దలు గరం గరంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ మెఘాలయ పర్యటన సందర్బంగా అక్కడ కాంగ్రెస్ నేతలు ఆయనకు ఒక కోటును బహుమానంగా ఇచ్చారు. దాన్ని ధరించటంపై బీజేపీ పెద్ద దుమారం లేపింది. గతంలో రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్రమోడీ కోటుపై విమర్శలు గుప్పించిన నేపద్యంలో బిజెపి నేతలు దీన్ని ఆదునుగా తీసుకుని రాహుల్‌కోటు 70 వేల రూపాల ఖరీదైందని అలాంటి కోటు ఆయన ఏలా వేసుకున్నారంటూ విమర్శలు గుప్పించింది. దీనిపై ఏ కాంగ్రెస్ నాయకుడు లేదా ఎఐసిసి అధికార ప్రతినిధులు మాట్లాడ లేదు. రేణుకాచౌదరి మాత్ర కోటు విలువ కేవలం 700 రూపాయాలు మాత్రమే నని చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ వార్తలను ఆధారం చేసుకున్న బీజేపీ నేత ఒకరు రేణుకాచౌదరికి 700 రూపాయలు పంపిస్తూ రాహుల్ గాంధీ ధరించిన జాకెట్‌నుతనకు ఇప్పించవల్సిందిగా కోరారు. దానికి ఆమె దగ్గర నుంచి సమాధానం లేక పోవటం విమర్శలకు దారి తీసింది. దీనిపైన అధిష్టానం చాలా సీరియస్ అయినట్లు తెలుస్తుంది. ఆమె వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తి తో ఉన్నట్లు సమాచారం. ఇక మొన్న రాజ్యసభలో రాష్ట్ర పతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని ప్రసంగిస్తూండగా రేణుకాచౌదరి బిగ్గరగా నవ్వారు. దానిపై రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడు తీవ్రంగా స్పందించారు. రేణుకాచౌదరి మీకేమైంది? సభలో అమర్యాదగా ప్రవర్తిస్తే విచ`క్షణ లేని మాటలకు అనుమతించం. ఏమైనా ఇబ్బందులు ఉంటే డాక్టరు దగ్గర కు వెళ్లాలని చురకలు అంటించారు. ప్రధాని జోక్యచేసుకుని ఆమె నవ్వును ఆపకండి. రామాయణం టీవీ సీరియల్ తర్వాత మళ్ళీ అలాంటి నవ్వును చూసే భాగ్యం ఇప్పుడే కలిగిందని అని ఆనటంతో సభ్యులంగా గొల్లున నవ్వారు. దీనిపై కూడా కాంగ్రెస్ సీరియస్ కూడా ఉన్నట్లు తెలుస్తుంది.

రానున్న ఏప్రిల్ నెలలో ఆమె రాజ్యసభ సభ్యత్వం ముగుస్తుంది. తిరిగి ఆమె ఖమ్మం నుంచి పార్లమెంట్‌కు లేదా అసెంబ్లీకి పోటి చేయాలనే యోచనలో ఉన్నారు. ఇటీవలనే ఆమె ఖమ్మంలో పర్యటించి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేశారు. దానికి కొంతమంది మాత్రమే హాజరైయ్యారు. పైగా ఖమ్మంలో ఆమె టాస్కఫోర్సు పేరుతో కాంగ్రెస్ జిల్లా కమీటిని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల వేళ సీనియర్ నాయకురాలుగా సమన్వయం చేయాల్సింది పోయి కొంతమందిని ప్రోత్సహిస్తున్నారంటూ ఆమెపై కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారు. ఇప్పటికి రానున్న ఎన్నికల్లో మిగతా పార్టీలన్నీ అభ్యర్థుల వేటలో ఉండగా కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు మైనస్‌గా మారే అవకాశం ఉందనే ఆందళనలో కార్యకర్తలు ఉన్నారు.

'చంద్రబాబు ఎందుకు నోరు మెదపడం లేదు'



నెల్లూరు, మేజర్‌న్యూస్: కేంద్ర బడ్జెట్‌పై ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వంద ప్రమాణాలు అవలంబిస్తున్నారని వైసీపీ పార్లమెంట్ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. బీజేపీ నేతల ప్రశ్నలకు చంద్రబాబు ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారు. టీడీపీ ఎంపీలు పార్లమెంట్‌లో ఒకలా, బయట మరోలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు విదేశీ పర్యటనల వల్ల ఏమీ ప్రయోజనం లేదని, విదేశీ పర్యటన కేవలం తన అవినీతి సొమ్ము దాచుకొనేందుకే తప్ప రాష్ట్ర ప్రజల కోసం కాదన్నారు.

చంద్రబాబు ఇంకెన్నాళ్లు మోసం చేస్తారు



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్‌: వైసీపీ ఎంపీల నినాదాలతో పార్లమెంట్ దద్దరిల్లింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని హామీల అమలుకు వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌లో గళమెత్తారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ వెల్‌లోకి వెళ్లి నినాదాలు చేశారు. విభజన జరిగి నాలుగేళ్లైనా హామీలు అమలు కాలేదంటూ నిరసనలు వ్యక్తం చేశారు. రైల్వేజోన్, కడప ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం పోర్టులు మంజూరు చేయాలంటూ ధర్నాకు దిగారు. సభ్యుల ఆందోళనతో లోక్‌సభ ప్రారంభమైన ఐదు నిమిషాలకే వాయిదా పడింది. ఈసందర్భంగా వైసీపీ సభ్యులు మీడియాతో మాట్లాడారు. గత నాలుగేళ్లుగా ఆంధ్రపదేశ్ అన్నివిధాలుగా నష్టపోయిందని, వెంటనే ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోవాలని వైసీపీ ఎంపీ వర్రపసాద్ డిమాండ్ చేశారు. చంద్రబాబుకు స్వప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవంటూ విమర్శించారు. రాష్ట్రం కోసం ప్రజలంతా రోడ్డెక్కితే చంద్రబాబుకు చీమకుట్టినట్లుగానైనా లేదంటూ మండిపడ్డారు. నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి అబద్దాలతో అరచేతిలో స్వర్గం చూపిస్తున్నారని, ఇంకెన్ని రోజుల ప్రజలను మోసం చేస్తారంటూ వర్రపసాద్ ప్రశ్నించారు. అరుణ్ జైట్లీ కొత్తగా ఏమీ చెప్పకపోయినా సుజనా చౌదరి, తెలుగుదేశం ఎంపీలు చప్పట్లు కొట్టడం ఏంటని విమర్శించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడకుండా మంత్రులు అశోక్ గజనతి రాజు, సుజనా చౌదరి, ఇంకా మంత్రి పదవుల్లో ఎందుకు కొనసాగుతున్నారంటూ మండిపడ్డారు. ఇప్పటికైనా తెలుగుదేశం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు చేస్తున్న అన్యాయాన్ని గుర్తించాలన్నారు.

ప్రజాసంకల్పయాత్ర 83వ రోజు షెడ్యూల్



నెల్లూరు, మేజర్‌న్యూస్: వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర 83వ రోజు షెడ్యూల్ ఖరారు అయింది. ఈ మేరకు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం పాదయాత్ర షెడ్యూల్‌ను విడుదల చేశారు. శనివారం ఉదయం వైఎస్ జగన్ కావలి నియోజకవర్గం దుండిగం క్రాస్ రోడ్డు నుంచి పాదయాత్రను ప్రారంభిస్తారు. అక్కడి నుంచి దుండిగం, ఇతంపాడు క్రాస్‌రోడ్డు మీదుగా , మునుబోలుపాడు వరకు పాదయాత్ర కొనసాగుతుంది. అక్కడ వైఎస్ జగన్ దివంగత నేత వైఎస్‌ఆర్ విగ్రహంతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భోజన విరామం తీసుకుంటారు. మధ్యాహ్నం 2.45 గంటలకు పాదయాత్ర తిరిగి ప్రారంభమౌతుంది. లింగాలపాడు క్రాస్ రోడ్డు మీదుగా బోదగుడి చేరుకుంటుంది. దివంగత నేత వైఎస్‌ఆర్ విగ్రహం ఆవిష్కరించడంతో పాటు పార్టీ జెండాను ఎగురవేస్తారు. అనంతరం బహిరంగ సభలో వైఎస్ జగన్ ప్రసంగిస్తారు. రాత్రికి అక్కడే బసచేస్తారు

హెూదాతో ఉద్యోగాలు ఆకాశం నుంచి ఊడిపడవు

బీజేపీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ

రాజమహేంద్రవరం,సూర్యబ్యూరో: పార్లమెంట్‌లో ఎంపీ జయదేవ్ అవాస్తవాలు మాట్లాడారని రాజమండ్రి అర్బన్ బీజేపీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేకహోదా వల్ల పారిశ్రామికవేత్తలకే ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఉద్యోగాలు ఆకాశం నుంచి ఊడిపడవని వ్యాఖ్యానించారు. సీనియర్ నాయకుడైన చంద్రబాబు ప్రస్తుత పరిస్థితులపై కంగారు పడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే ఆకుల హితవు పలికారు.

దూస్తే దండనే



- పరుష పదజాలంతో తిట్టడం, కించపరచడం నేరం
- సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టింగులు శిక్షార్హమే
- కోర్టు అనుమతి అవసరం లేకుండానే కేసుల నమోదు
- కోర్టు అనుమతి నుంచి 506, 507 సెక్షన్లకు మినహాయింపు

కరీంనగర్-సూర్యప్రతినిధి : నోటికొచ్చినట్లు తిడితే ఇక కటకటాలు లెక్కించక తప్పదు. నేరుగానే కాదు సామాజిక మాధ్యమాల ద్వారా సభ్యత మరిచి ఇతరులను దూషిస్తే, కించపరిస్తే జైలుకు వెళ్లాల్సిందే, కేసు నమోదు చేయడానికి కోర్టు అనుమతి తీసుకోవడం వంటి సంప్రదాయాలేమి పాటించ నక్కర్లేదు. ఫిర్యాదు అందిన వెంటనే నేరుగా పోలీసులు కేసు నమోదు చేస్తారు. సదరు వ్యక్తిని అరెస్టు చేస్తారు. ఈ మేరకు ఐపిసి చట్టంలోని సెక్షన్లు 506, 507 కింద పేర్కొన్న నేరాలను కోర్టు అనుమతి లేకుండానే విచారించదగినవిగా తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. సంబంధిత ఫైలుపై సీఎం కేసిఆర్ సంతకం చేశారు. పరుష పదజాలతో దూషించడం, బెదిరించడం, తిట్టడం, కించపరచడం వంటి ప్రత్యక్ష బెదిరింపులు సెక్షన్ 506 కిందకు వస్తాయి. నేరాన్ని ప్రేరేపించడం వంటి పరోక్ష బెదిరింపులు సెక్షన్ 507 ఇంటిమిడేషన్ బై అనానిమసప్ కమ్యునికేషన్ పరిధిలోకి వస్తాయి. నిజానికి, సోషల్ మీడియా విసృతి పెరిగిన తర్వాత వ్యక్తిగత దూషణల తీవ్రత కూడా పెరిింది. ప్రభుత్వాన్ని, ప్రభుత్వంలోని వారిని, ఇతర నాయకులను ఇష్టం వచ్చినట్లు తిట్టేసి వీడియోలను యూట్యూబ్, వాట్సప్, ఫేస్‌బుక్‌వంటి సామాజిక మాధ్యమాలో అప్‌లోడ్ చేస్తున్నారు. వాటిలో కొన్నింటిలో అయితే నైతికత, ఔచిత్యం, సభ్యత వంటివి ఏవి ఉండడం లేదు. అన్ పార్లమెంటరీ పదాలను అలవోకగా వాడేస్తున్నారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారిపై సీనియర్ నేతలు కూడా తీవ్రస్థాయిలో దూషణలు, వ్యక్తిగత నిందారోపణలు చేస్తున్నారు. ఆధారాల్లేకుండా ఆరోపణలు చేస్తే ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కేసులు పెడుతామని, ఈ మేరకు చట్టం తీసుకోస్తామని సీఎం కెసిఆర్ గతంలో అనేకసార్లు హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల జరిగిన పోలీసు అధికారుల సమావేశంలో సీఎం ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు సమాచారం. ప్రజా జీవితంలో ఉన్న వారిపై నేరుగాను, సామాజిక మాధ్యమాల్లోను చేస్తున్న దూషణ లను పెడుతున్న పోస్టింగులను అడ్డుకోలేమా అని ఆయన సీనియర్ పోలీసు అధికారులను ఆరా తీశారు. ఇటువంటి వారిని ఎందుకు అరెస్టు చేయరాదని సీఎం ప్రశ్నించినట్లు తెలిసింది. అయితే ఇలాంటి ఆరోపణలు ఐపిసిలోని సెక్షన్ 506, 507 పరిధిలోకి వస్తాయని పోలీసు అధికారులు ఆయనకు వివరించినట్లు సమాచారం.ఈ సెక్షన్లు దుర్వినియోగం కాకుండా చట్టంలోనే రక్షణ ఇచ్చారని, కోర్టు అనుమతి లేకుండా వీటి కింద కేసు నమోదు చేయలేమని వారు స్పష్టం చేశారు. కేసు నమోదుకు ముందుగా కోర్టు అనుమతి తీసుకోవాలని, అయితే కోర్టులు అలా అనుమతివ్వడం అరుదని పోలీసు అధికారులు వివరించినట్లు తెలిసింది. అయితే ఈ సెక్షన్ల కింద కేసు నమోదుకు కోర్టు అనుమతి తీసుకోవాలి, కోర్టు అనుమతి లేకుండానే కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలా అనే విషయం రాష్ట్ర ప్రభుత్వాల విచక్షణ కిందకు వస్తుందని చట్టాన్ని సవరించుకోవడం ద్వారా ఈ సెక్షన్లను కోర్టు అనుమతి నుంచి మినహాయించుకోవచ్చని వారు సూచించినట్లు సమాచారం. దీనిపై ఆయా రాష్ట్రాలే నిర్ణయం తీసుకోవచ్చని, తదనుగుణంగా చట్టంలో మార్పులు చేసుకోవచ్చని వారు సలహా ఇచ్చినట్లు తెలిసింది. దీంతో ఆ మేరకు ప్రతిపాదనలతో ఫైలు రూపొందించాలని సీఎం ఆదేశించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ మార్పులపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీని వల్ల ఈ సెక్షన్లు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని కొంతమంది అంటుంటే కోర్టు అనుమతిని మినహా యించడంతో సత్వర న్యాయం జరగనుందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.

సెక్షన్ 506 ఇదే..

నేర శిక్షాస్మృతిలోని సెక్షన్ 506 ప్రకారం నేరపూరితమైన బెదిరింపులకు పాల్పడితే అందుకు శిక్ష అనుభవించాలి. రెండేళ్ల జైలు, జరిమానా లేక రెండు విధించవచ్చు. అదే బెదిరింపు కనక వ్యక్తి మరణానికి దారితీసినా, అతను తీవ్రంగా గాయపడినా, వైకల్యానికి కారణమైన, ఆస్తి విధ్వంసానికి , అగ్ని ప్రమాదానికి ,మరణశిక్ష, జీవిత ఖైదు అనుభవించడానికి దారితీసినా, మహిళల గౌరవాన్ని కించపరిచేలా ఉన్న ఏడేళ్లజైలు శిక్ష, జరిమానా లేక రెండు విధించవచ్చు.

సెక్షన్ 507అంటే: పేరు, వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచి పరోక్ష బెదిరింపులకు పాల్పడినా నేరమే. అంటే ఫోన్ ద్వారానే సామాజిక మాధ్యమాల ద్వారా వేరే పేర్లతోనో, ఊరు పేరు లేని సంస్థల, వ్యక్తుల పేర్లతోనో బెదిరింపులకు పాల్పడితే రెండెళ్ల జైలు, జరిమానా, లేక రెండూ విధించవచ్చు. సెక్షన్ 506 కిందకు వచ్చే మిగి లిన అన్ని అంశాలు దీనికి కూడా వర్తిస్తాయి. సెక్షన్ 506 కంటే 507 మరింత తీవ్రమైంది.

దళితవాడల్లో ఎమ్మెల్యే పర్యటన



పోలవరం,సూర్యబ్యూరో: రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం చేపట్టిన కార్యక్రమాలు, అమలు చేస్తున్న పథకాలు వారికి ఎంత వరకు ఉపయోగపడుతున్నాయనే విషయం తెలుసుకునేందుకే దళిత తేజం కార్యక్రమాన్ని చేపట్టినట్లు పోలవరం ఎమ్మెల్యే ఎం. శ్రీనివాసరావు అన్నారు. పోలవరం మండలం గూటాల పంచాయతీ పరిధిలోని దళితవాడల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రూ.40 లక్షలతో దళితవాడల్లో సీసీ రోడ్డు వేయించినట్లు తెలిపారు. అనంతరం మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టిసీమరేవులో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.

శ్రీశైలం మల్లన్నకు పట్టువస్త్రాలు సమర్పించిన టిటిడి ఈవో



తిరుపతి, మేజర్‌న్యూస్ : ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీశైలంలోని శ్రీ మల్లికార్జునస్వామివారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ శుక్రవారం సాయంత్రం పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి ఈవోకు శ్రీశైలం ఆలయ ఈవో నారాయణ భరత్‌గుప్తా సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి పట్టు వస్త్రాలను స్వీకరించారు. ఫిబ్రవరి 6 నుండి 16వ తేదీ వరకు జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో ప్రముఖ రోజుల్లో స్వామివారికి ఈ పట్టు వస్త్రా లను అలంకరిస్తారు. ఈ కార్యక్ర మంలో టిటిడి శ్రీవారి ఆలయ ఓఎస్డీ శ్రీ పాల శేషాద్రి, శ్రీశైలం ఆలయ ప్రధాన అర్చకులు ఎం.మల్లికార్జున స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ, వైసీపీ ఎంపీలు రాజీనామా చేయాలి

ఏపిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి



విజయవాడ, సూర్య బ్యూరో : ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తుంటే, ఆ పార్టీకి టీడీపీ, జగన్ పార్టీలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు తెలుపుతున్నారని ఏపిసిసి అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డి మండిపడ్డారు. పార్లమెంట్ ప్రాంగణంలో కాంగ్రెస్ ఎంపీలతో కలిసి మీడియా తో రఘువీరారెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ఏపీ ప్రజల హక్కులను ఈ రెండు పార్టీలు నాశనం చేస్తున్నాయని విమర్శించారు. వెంకటే శ్వర స్వామి పాదాల చెంత ఇచ్చిన హామీలను ప్రధాని మోడీ తుంగలో తొక్కా రని, ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ఏకమై, కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయా ల్సిన అవసరం ఉందన్నారు. అందరం ఏకమై, బీజేపీని సంఘ బహిష్కరణ చేసి, రాష్ట్రం నుంచి తరిమికొడదామని రఘువీరా రెడ్డి అన్నారు. టీడీపీ, వైసీపీఎంలు మోడీని చూసి భయపడవద్దని, ఎంపీలంతా వెంటనే రాజీనామా చేయాలని సూచించారు. బీజేపీకి ఒకరు ప్రభుత్వంలో ఉన్న మిత్రపక్షమని, మరోకరు ప్రభుత్వం బయట ఉన్న మిత్రపక్షమని, అందుకే ఆ రెండు పార్టీలను ఈ మేరకు కోరుతున్నానని చెప్పారు. ఏపీ ప్రజల ఆకాంక్షకు అండగా నిలబడాల్సిన బాధ్యత మీ రెండు పార్టీలపై ఉందన్నారు. రాజకీయ లబ్ది కోసం తాము ప్రయత్నం చేయడం లేదని, ఇప్పటికే తాము పూర్తిగా నష్టపోయామని, ఇంత కన్నా నష్టపోయేది ఏమీలేదని తెలిపారు. రాజధాని నిర్మాణా నికి, పోలవరానికి కేంద్ర సంస్థల ఏర్పాటుకు వేలాది కోట్ల రూపాయలు అవస రమైతే ఇప్పటివరకు ముష్టి వేసినట్టు నిధులు ఇచ్చారంటూ బీజేపీపై మండిపడ్డారు.

శిరోమండనంతో నిరసన తెలిపిన కార్యకర్తలు

ఏపిసిసి ప్రధాన కార్యదర్శి మీసాల రాజేశ్వరరావు, అధికార ప్రతినిధి వి.గురునాథం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా మా కార్యకర్తలు గుండులు గీయించుకోవడం ద్వారా నిరసన తెలియచేశామన్నారు.

అక్రమంగా చెరువు తరలింపు



వరంగల్‌రూరల్-దుగ్గొండి సూర్య ప్రతినిధి : ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలకు కోట్లాది రూపాయలతో కాంట్రాక్టర్‌లకు అప్పగిస్తే వారు అక్రమంగా లాభాలు అర్జించడానికి ప్రభుత్వం చెరువులను ఎంచుకుంటున్నారు. ఇదే తరహాలో వరంగల్ రూరల్ జిల్లా దుగ్గొండి మండలంలో జరుగుతుంది. జిల్లా కేంద్రం నుండి చత్తీస్‌ఘడ్ వెళ్ళే జాతీయ రహదారికి కలుపుతూ జయశంకర్ జిల్లా మహమ్మద్‌గౌస్‌పల్లి నుండి దుగ్గొండి మండల కేంద్రం వరకు డబుల్ బిటి రోడ్డు పనులను సదరు కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం అప్పగించింది. దుగ్గొండి మండల కేంద్రానికి సమీపంలో రహదారిపై భారీ వంతెనను నిర్మాణం చేశారు. అందుకు సంబందించిన పనులను పూర్తి చేయడం కోసం మట్టి పనులు చేయడానికి దుగ్గొండి పెద్ద చెరువు నుండి అక్రమంగా గత కొన్ని రోజులుగా టాటా ఇటాచి, జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో సుమారుగా 5 వేల ట్రాక్టర్ల చెరువు మొరం మట్టిని తరలించి రోడ్డు పనులకు వాడుతున్నారు. ప్రభుత్వం భూముల్లో తీయాల్సిన సమయంలో సదరు కాంట్రాక్టర్ రెవేన్యూ శాఖ అదికారులతో పర్మిషన్లు తీసుకొని చెరువు మట్టికి రుసుము చెల్లించాల్సిన అవసరం ఉంటుందని పులువురు ఆరోపిస్తున్నారు.దీంతో ప్రభుత్వానికి భారీగా గండీ పడుతుందని ప్రజలు కోరుతున్నారు. రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించనప్పటికి ప్రభుత్వం చెరువుల్లోని మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని వారిపై రెవేన్యూ శాఖ అదికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మట్టి అక్రమ తవ్వకాలపై మేజర్‌న్యూస్ ప్రతినిది పరిశీలించగా జెసిబి సహాయంతో చెరువులోని మట్టిని అక్రమంగా తరలిస్తునట్లు తేటతెల్లం అయ్యింది. అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తున్న విషయం రెవెన్యూ శాఖ అదికారులకు సమాచారం తెలువడంతో చెరువు వద్దకు చేరుకొని పరిశీలన చేశారు. అలాగే రోడ్డు వంతెనపై పోసిన మట్టిని పరిశీలించారు.

కాంట్రాక్టర్‌కు నోటీసులు అందిస్తాం : తహశీల్దారు సత్యనారాయణ

రోడ్డు వంతెన నిర్మాణ పనులకు చెరువు నుండి అక్రమంగా మట్టిని తరలించినది వాస్తవమే. వెంటనే సంబందిత కాంట్రాక్టర్‌కు నోటీసులు అందించనున్నట్లు తహశీల్దారు సత్యనారాయణ తెలిపారు.అలాగే పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

కలసికట్టుగా ఉద్యమం చేపట్టాలి

పాలకొండ ఎమ్మెల్యే కళావతి



పాలకొండ,సూర్యబ్యూరో: తమ పిల్లల భవిష్యత్తు కోసం గిరిజనులంతా కలిసికట్టుగా ఉద్యమించాలని పాలకొండ ఎమ్మెల్యే కళావతి అన్నారు. బోయ, వాల్మీకి కులాలను గిరిజన జాబితాలో చేర్చుతూ శాసనసభ చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలన్న డిమాండుతో జరుపుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రకాల అభివృద్ధి చెందిన కులాలను గిరిజన జాబితాలో చేర్చితే నిజమైన గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈ నెల 12న జరపనున్న గిరి దీక్షలో ప్రతిఒక్క గిరిజనుడూ పాల్గొనాలని కోరారు.

12న ఆర్ట్, వ్యాయామ ఉపాధ్యాయుల మౌన ప్రదర్శన

విశాఖపట్నం, సూర్య బ్యూరో : విద్యాహక్కు చట్టం ద్వారా నియమితులైన తమను శాశ్వత బోధకులుగా మార్చాలని విశాఖ జిల్లా ఆర్ట్స్, వర్క్, ఫిజికల్ ఎడ్యు కేషన్ టీచర్స్ యూనియన్ ప్రతినిధి రవిచంద్ డిమాండ్ చేశారు. సెకెండరీగ్రేడ్ ఉపాధ్యాయులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని డిమాండు చేస్తూ ఈ నెల 12న జీవీఎంసీ గాంధీ విగ్రహం మౌన ప్రదర్శన చేపట్టనున్నట్లు చెప్పారు. డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడిన ఆయన తాత్కాలిక బోధకుల సమస్యలు పరిష్కరించేవరకు పోరాటాలు చేస్తామన్నారు.

ఎస్‌బిఐ క్లర్క్ పరీక్షకు ఆలివ్‌బోర్డ్ ఆన్‌లైన్ ట్యుటోరియల్స్



హైదరాబాద్, సూర్యబ్యూరో : స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా క్లరికల్ కేడర్ పోస్టుల కోసం పరీక్షలు రాయనున్న విద్యార్థుల కోసం ఆన్‌లైన్ ట్యుటోరి యల్స్‌ను ఆలివ్‌బోర్డ్ విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల 7,200 జూనియర్ అసోసియేట్ (కస్టమర్ సపోర్ట్ అండ్ సేల్స్) పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. 2018 మార్చి, ఏప్రిల్ నెలల్లో ఈ పోస్టుల భర్తీ కోసం ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించ నున్నారు. మెయిన్ పరీక్షలను 2018 మే 12వ తేదీన నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా ఆలివ్‌బోర్డ్ దేశవ్యాప్తంగా టైర్-2, టైర్-3 నగరాల్ల ఆన్‌లైన్ ద్వారా హిందీ, ఇంగ్లీష్‌లో వీడియో ట్యుటోరియల్స్‌ను నిర్వహిస్తోంది. పరీక్షలను నిపుణు లైన అధ్యాపకులతోపాటు పరీక్షల్లో టాపర్స్‌గా నిలిచిన వారితో మెటీరియల్‌ను తయారు చేసి నిర్వహిస్తున్నట్లు ఆలివ్‌బోర్డ్ సిఈఓ అభిషేక్ పాటిల్ తెలిపారు. ఎస్‌బిఐ క్లర్క్ 2018 ట్యుటోరియల్స్‌ను ఆలివ్ బోర్డ్ రూ.399కే అందించను న్నట్లు చెప్పారు. ఇందులో ప్రిలిమ్స్ పరీక్షల కోసం 20 మాక్ టెస్ట్‌లు, మెయిన్స్ కోసం 10 మాక్ టెస్ట్‌లు ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఉంటాయని వెల్లడించారు. సరికొత్తగా తయారుచేసిన సిలబస్‌తో అప్‌టు డేట్ కంటెంట్‌తో విద్యార్థులు ఈ పరీక్షల్లో విజేతలుగా నిలిచేలా అందరికీ అందుబాటులో ఉండేలా ఆన్‌లైన్ ట్యుటోరియల్ నిర్వహిస్తున్నామని ఆలివ్‌బోర్డ్ సిఈఓ అభిషేక్ పాటిల్ వెల్లడించారు.

సిపిఎస్ రద్దుకై మహాధర్నాకు తరలిరండి : జెఎసి

విజయవాడ, సూర్య బ్యూరో : కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వునరుద్దరించే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర ఒత్తిడి తీసుకు వచ్చేందుకు 10న నిర్వహిస్తున్న మహాధర్నాకు భారీగా తరలిరావాలని ఉద్యోగులకు జెఎసీ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ పిలువునిచ్చారు. సిపియస్ రద్దుపై చేపట్టనున్న మహాధర్నా కార్యక్రమం పై ఉద్యోగులు చైతన్యపరిచేందుకు శుక్రవారం జెఎసి అద్యక్షులు విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు ఉద్యోగులు నగరవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి ధర్నాకు తరలివచ్చి విజయవంతం చేయాలని ఉద్యోగులను కోరారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేది శనివారం ఉ.10 గంటల నుండి మ.2 గంటల వరకు 13 జిల్లాల జిల్లా కేంద్రాలలో ధర్నా కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నామన్నారు. నగరంలోని అలంకార్ సెంటర్ వద్ద గల ధర్నాచౌక్ వద్ద వేలాది మందితో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపియస్ విధానం అమలు చేస్తున్న రాష్ట్రాలి భిన్నంగా కేవలం ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులకు మ్రామే గ్రాట్యూటి, ఫ్యామిలీ పెన్షన్‌లను అమలుచేయడం కొంత ఊరట కలిగించిన ప్పటికి పూర్తిగా రద్దు చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఏపిని బడ్జెట్ కేటాయింపులలో, పోలవరం, రైల్వే ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించక పోవడం రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశకు గురిచేసిం దన్నారు. అవగాహన ర్యాలీలో ఎపి ఎన్‌జీవో అసోసియేషన్ నేతలు డి. సత్యనారాయణరెడ్డి, పి.రమేష్, కోనేరు రవి, వి.వి.రమణ, మధుసూధనరావు, వి.వి. ప్రసాద్, సుజాత, హేమకళ్యాణి, బి.సతీష్‌కుమార్, సిపిఎస్ ఉద్యోగ సంఘ ప్రతినిధులు సతీష్, ధనలకీ, నాగరాజు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



ప్రకృతి వ్యవసాయంతో రైతులకు తగిన పంట దిగుబడి

నీతి ఆయోగ్ సభ్యుడు రమేష్‌చంద్

అమరావతి, సూర్యబ్యూరో : ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఖర్చు తగ్గి పంట దిగుబడి పెరిగి లాభాలు ఆర్జించడానికి అవకాశం ఉందని నీతి ఆయోగ్ సభ్యులు రమేష్‌చంద్ తెలిపారు. శుక్రవారం స్థానిక బెంజిసర్కిల్ సమీపంలోని జ్యోతి కన్వెన్షన్ హాల్‌లో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు రైతు సాధికార సంస్థ, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఎగ్జిబిషన్‌ను పరిశీలించడానికి నీతిఆయోగ్ సభ్యులు రమేష్ చంద్ ముఖ్య అతిథిగా హాజరై రైతులతో ప్రకృతి వ్యవసాయ సేద్యం గురించి పంట దిగుబడి వివరాలు తదితరమైన విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నీతి ఆయోగ్ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రానికి, దేశానికి పనికివచ్చే ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఎందుకు మొగ్గు చూపిస్తున్నారో తెలుసుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు. గతంలో వ్యవసాయం ప్రాణం పోసే వృత్తిగా ఉండేదని, ఇప్పుడు అదే వృత్తి సమస్యలతో ముడిపడిన వ్యవస్థగా మారిపోయిందన్నారు. పండ్లు, కూరగాయలు, వరిధాన్యాలు తదితరమైన పంటలు ఎక్కువగా రసాయనాలతో పండించడం వల్ల వాటిని తినే ప్రజలకు ఇనుము, క్యాల్షియం లోపాలతో ఇబ్బందులు వస్తున్నాయన్నారు. వాటిని అధిగమించడానికి ఐరన్, క్యాల్షియం ట్యాబ్‌లెట్స్‌ను ప్రజలు వాడుతున్నారన్నారు. దీని వల్ల భవిష్యత్ తరాలు మరింత ఇబ్బందులకు గురైయ్యే అవకాశం ఉందని అంతే కాకుండా ఇతర జీవరాసులకు సంబంధించి ఎకో సిస్టం దెబ్బతింటుందన్నారు. దీనికి కారణం వ్యవసాయంలో విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాల వాడటం వల్ల ఇలా జరుగుతుందన్నారు. రసాయనాలు ఒక సప్లిమెంటరీగా మొక్కలకు గతంలో వాడేవారని దానికి తోడు అవుపేడ, మూత్రం తదితరమైనవి ఎక్కువ మోతాదులో వాడేవారన్నారు. ప్రస్తుతం రసాయనాలు ఎక్కువగా వాడుతూ ప్రకృతిపరంగా లభించే ఆవుపేడ తదితరమైనవి సప్లమెంటరీగా వాడుతున్నా రన్నారు. ఈ పరిణామాలు మానవ ఆరోగ్యాలపై పడి ఆహారవు అలవాట్లు మార్చుకునే విధంగా తయారయ్యాయని, ఇది భవిష్యత్ తరాలకు మంచిది కాదన్నారు. దేశంలో నీటి క్వాలిటీ, సాయిల్ క్వాలిటీ తగ్గిపోయిందన్నారు. ప్రకృతి మనిషికి విషతుల్యమైన ఆహారం తిన్నా కొంత తట్టుకునే శక్తిని ఇచ్చిం దని, ఇది ఒక లిమిట్ వరకు పరవాలేదుగాని, ఆ లిమిట్ దాటి ఒక ప్రమాదకం మైన పరిస్థితికి నేడు చేరిందన్నారు. పంజాబ్‌లో వ్యవసాయంలో దిగుబడి కోసం రసాయన ఎరువులు ఎక్కువ మోతాదులో ఉపయోగించడం వల్ల మనుషూలపై వాటి దుష్పరిణామాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. అలాంటి వాటిని నిరోధించడానికి జీరో బడ్జెట్ న్యాచురల్ ఫార్మింగ్ (జెడ్‌బీఎన్‌ఎఫ్) ఒక ప్రత్యామ్నాయ మార్గంగా రైతులకు ఉపయోగపడుతుందన్నారు.



చిన్న, సన్నకారు కౌలు దారులకు ఉపయోగపడే విధంగా కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. దేశంలో 85 శాతం మంది స్వతాగా తమ భూమిని తామే వ్యవసాయం చేస్తుండగా, ఆంధ్రాలో 60 శాతం మంది కౌలుదారులు ఉన్నారని, 40 శాతం మంది స్వంత భూమిదారులు వ్యవసాయం చేస్తున్నారన్నారు. నీతిఆయోగ్ తరువున కౌలుదారులకు భద్రత క్రింద వివిధ సంస్థల నుంచి బ్యాంకుల నుంచి రుణాలు పొందడానికి నిర్దిష్ట ప్రణాళికను తయారు చేస్తున్నామన్నారు. మద్దతు ధర ద్వారా ఇప్పటివరకు 3 రకాల వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాలు ఉండగా ఇపడు 23 వ్యవసాయ ఉత్పత్తులకు కొనుగోలు కేంద్రాలు త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలియజేసిందన్నారు. రైతులకు న్యాయం చేయడం కోసం ఆచరణ యోగ్యంగా ఉన్న మద్దతు ధరల కోసం కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్‌పై ఒక బాధ్యతను అప్పుజెప్పిందన్నారు. రైతులకు న్యాయం చేయడం కోసం నీతి ఆయోగ్ కృషి చేస్తుందని, ప్రస్తుత పరిస్థితులకు ఒక ప్రత్యామ్నాయ మార్గంగా ప్రకృతి వ్యవసాయం రైతులకు ఉపయోగ పడుతుందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు ఆరు నెలలలో అమలు జరిపిన తదనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చి రైతులతో ముఖాముఖి అవుతానని ఈ సందర్భంగా నీతి ఆయోగ్ సభ్యుడు ప్రొఫెసర్ రమేష్ చంద్ తెలియజేశారు.

ప్రకృతి వ్యవసాయ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో రైతు శిక్షణా కేంద్రం ఉపాధ్యక్షులు మరియు వ్యవసాయ అంశాలకు సంబంధించి ప్రభుత్వ సలహాదారు టి.విజయ్‌కుమార్, ఎఫ్.ఎ.వో ప్రతినిధులు డా. శ్యామ్‌కుమార్, డా. అనె సోఫియా, షేక్ అన్వర్ , వ్యవసాయ శాస్త్రవేత్త బ్రూనో డోరిన్, 23 జిల్లాల నుంచి రైతులు తదితరులు ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్‌పిపి 4వ వార్షికోత్సవం



విజయవాడ, సూర్య బ్యూరో : నగరంలో శుక్రవారం సామాన్య ప్రజా పార్టీ 4వ వార్షికోత్సవం జరిగింది. పార్టీ సంస్థాగత విషయాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణలో భాగంగా నిర్ణయాలు తీసుకొని తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆదిబాబు మాట్లాడుతూ ఎపిలోని రాజకీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, టీడీపీ, వైఎస్సార్‌సీపీలలో కొందరు నాయకులు అవినీతిపరులుగా మారుతున్నారు. వారి నుండి సామాన్య ప్రజలను రక్షించడం కోసం, ఉచిత ఉన్నత విద్య, వైద్యం అందించడం కోసం, అవినీతిపై అవిశ్రాంత పోరాటం చేయడానికి సామాన్య ప్రజాపార్టీని స్థాపించామన్నారు. ఎపికి ప్రత్యేక హోదా, విశాఖపట్నంకు రైల్వేజోన్, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. బిసి, ఇబిసిలకు రిజర్వేషను విషయంలో న్యాయం చేయాలన్నారు. సామాన్య ప్రజలకు ఇల్లు, కట్టుకోవడానికి బట్ట, తినడానికి తిండి కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సీపీఎస్ విషయంలో న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్.వి. రావ్, బాయన శేఖర్‌బాబు, నమ్మి అప్పారావు, కె. చంద్రశేఖర్, టి. గోపాలకృష్ణ, ఎం. వెంకటరమణ, డి. వెంకటరమణ, పి.జేజుబాబు, సిహెచ్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

11న తిరుపతికి రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు

తిరుపతి, సూర్య బ్యూరో : జిల్లాలో చేపట్టిన 2018 ఫోటో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించడానికి ఎన్నికల సం ఘం నియమించిన రాష్ట్ర పరిశీలకులు బి. శ్రీధర్ (ప్రభుత్వ కార్యదర్శి) 11న తిరుపతిలో పర్యటిస్తారని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న తెలిపారు. బి.శ్రీధర్ 11న ఉద యం 11 గంటలకు తిరుపతికి చేరుకుంటారు. 11.30 నుంచి 12 గంటల మధ్యలో తిరుపతి శాసనసభ పరిధిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తారు. 12 గంటలకు తిరుపతి సబ్ కలెక్టరు కార్యాలయంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమవుతారు. కొత్త ఓటర్ల నమోదు, బోగస్ ఓటర్ల తొలగింపు, జాబితాలో మార్పులు, చేర్పులపై చర్చిస్తారు.

2018 ఆగస్టు 15 నాటికి అన్ని గ్రామాల్లో 11 స్టార్ రేటింగ్స్ అమలు జరగాలి

పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల కమిషనర్ రామాంజనేయులు

గుంటూరు జనరల్ బ్యూరో ; 2018 ఆగష్టు 15 నాటికి జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వం ప్రకటించిన 11 స్టార్ రేటింగ్గ్స అమలు జరిగేందుకు అదికారులు శ్రమించాలని పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల కమీషనర్ బి.రామాంజనేయులు చెప్పారు. శుక్రవారం గుంటూరు కేంద్రంలోని రెవెన్యూ కళ్యాణ మండపంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోగల గ్రామాల్లోని అధికారులు, సర్పంచ్‌లతో 11 స్టార్ గ్రామాభివృద్ధి ప్రణాళికపై అవగాహన సదస్సు జిల్లా పంచాయాతీ రాజ్ అధికారుల సారధ్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కమీషనర్ రామాంజనేయులు , కలెక్టర్ కోనా శశిదర్‌లు హాజరయ్యారు. సదస్సులో కమీషనర్ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన మిషన్ అంత్యోదయ పథకం అమలుకు జిల్లా నుండి 33 గ్రామాలు ఎంపిక కావటం ఆ పంచాయితీలన్నీ అభివృద్దిలో 10వ స్తానంలో ఉండటం విశేషం అన్నారు. 11 స్టార్ రేటింగ్స్ అను అంశంలో దాగున్న 11 అంశాలను ఒక్కట్టిగా కమీషనర్ రామాంజనేయులు విశదీకరించారు. ఆ అంశాల్లోని మొదటిది ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మాణం, రెండవది ప్రతి ఇంట్లో విద్యుత్ వినియోగం మూడవది గ్యాస్ వాడకం , నాలుగవది కుళాయి కనెక్షన్ , ఐదవది ఘన వ్యర్ధాల నిర్వహణ అమలు, ఆరవది రహదారుల నిర్మాణం, ఏడవది ఫైబర్‌నెట్ సౌకర్యం , ఎనిమదవది ప్రతి కుటుంబానికి నెలకి రూ.పది వేలు ఆదాయం కల్పించటం , తొమ్మిదవది సార్వత్రిక విద్యా సంస్థల్లో మౌళిక సదుపాయాల కల్పన , పదవది ఆరోగ్యం , పౌష్టికాహారాల కల్పన ,పదకొండవది గృహ హింస రహిత గ్రామాలుగా తీర్చి దిద్దడం . ఈ పదకొండు అంశాలను ప్రభుత్వం స్టార్ రేటింగ్స్‌లో ఉంచాయని వెల్లడించారు. అధికారలు ఈ 11 అంశాల అమలుకు చిత్తశుద్దితో శ్రమించాల్సిన అవసరం ఉందని అధికారులకు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీలను ప్రభుత్వం బలోపేతం చేసేందుకు ప్రణాళికాబద్దంగా పని చేస్తుందన్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో అధికారులు , ప్రజాప్రతినిధులు బాగస్వాములు కావాలని పిలువునిచ్చారు. గ్రామ పంచాయితీల్లో ఉపాధి హామీ పథకం క్రింద కార్డులు పొందిన వారికి అధికారులు పనులు కల్పించాలని ప్రజలు ఉపాది హామీ పదకం పనులు నిర్వహించి గ్రామాలను అభివృద్ధి చేసుకొవాలని తెలియజెప్పారు. జి.యస్.టీ పై అపోహలు వద్దని ఎన్ఆర్ఈజీయస్ కింద చేపట్టే పనులకు సోషల్ ఆడిట్ త్వరితగతిన పూర్తి చేసి ఇస్తే నిధులు సకాలంలో వస్తాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుండి ఒక మండలంలోని ఒక గ్రామంలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి రూపొందించినట్లు చెప్పారు. గ్రామ పంచాయితీల్లో ఖాళీగా ఉనన్న కార్యదర్శి కంప్యూటర్ ఆపరేటర్ తదితర పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నట్లు చెప్పారు. సదస్సులో కలెక్టర్ కోనా శశిదర్ మాట్టాడుతూ ఉపాధి హామీ పదకాన్ని సక్రమంగా వినియోగించుకుని గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన 11 స్టార్స్‌ను అమలు చేసి ఆగష్టు 15నాటికి జిల్లాను రాష్ట్రంలో ఒకటవ స్థానంలో ఉంచేందుకు సర్పంచ్‌లు , అధికారులు, పట్టుదలతో పనిచేయాలన్నారు.




ఇప్పటి వరకు జన్మభూమి కార్యక్రమంలో మ్రామే జరిగిన శ్రీమంతం కార్యక్రమాలు ఇకపై ప్రతి పంచాయితీలో సర్పంచ్ ఆధ్వర్యంలో సంవత్సర కాలంలో 4 సార్లు జరపాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.సభలో ఎన్ఆర్ఈజీయస్ పనుల నిర్వహణలో ముందున్న గ్రామ పంచాయితీ సర్పంచ్‌లను కమీషనర్, కలెక్టర్లు సత్కరించారు. సభలో జిల్లా పంచాయితీ అధికారిణి జి.అరుణ 11 స్టార్ రేటింగ్స్ అమలు , తద్వారా గ్రామాలకు చేకూరే ప్రయోజనాలను కూలంకుషంగా తెలియజెప్పారు. సదస్సులో ఎన్ఆర్ఈజీయస్ ఎపి కమిటీ సభ్యురాలు సుభాషిణి , జడ్పీసీఈఓ , డ్వామా పిడ, ఇరిగేషన్ ఎస్ఈ పలువురు జిల్లా స్తాయి అధికారులు , గ్రామస్థాయి అధికారలు పాల్గొన్నారు.

12న ఏఎన్ఎంల భర్తీకి ఉద్యోగ మేళా



చిత్తూరు, సూర్య బ్యూరో : ప్రైవేటు సంస్థ మార్గదర్శి మార్కెటింగ్ ప్రైవేటు కంపెనీలో అసిస్టెంట్ సేల్స్‌మెన్ (ఏఎస్ఎం) ఖాళీల భర్తీ నిమి త్తం ఈనెల 12న ఉద్యోగ మేళాను నిర్వహి స్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎస్వీరమణ తెలిపారు. అభ్యర్థులు పదోతరగతి ఉత్తీర్ణులై, వయస్సు 19 నుంచి 25 సంవత్సరాల్లోవు ఉండాలన్నారు. ఎంపికైన ఉద్యో గులకు నెలకు జీతం రూ.10,645తోపాటు టీఏ/డీఏ/ఈఎస్ఐ/పీఎఫ్ సౌక ర్యాలు ఉంటాయన్నారు. అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలతో సోమవారం ఉదయం 10 గంటలకు చిత్తూరులోని జిల్లా ఉపాధి కార్యాలయం వద్దకు హాజరుకావాలని ఆయన తెలిపారు.

దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.1.30 కోట్లు



విజయవాడ, సూర్యబ్యూరో : దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలోని కనకదుర్గమ్మ హుండీలో కానుకలను ఆలయ ఈవో ఎం.పద్మ పర్యవేక్షణలో లెక్కించారు. భక్తులు 16 రోజుల్లో 29 హుండీలలో సమర్పించిన కానుకలను లెక్కించగా రూ. 1,30,41,151 ఉన్నట్లు ఆలయ ఈవో తెలిపారు. 380 గ్రాముల బంగారు ఆభరణాలు, మూడు కేజీల 55 గ్రాముల వెండి ఆభరణాలు అమ్మవారికి భక్తులు సమర్పించినట్లు ఈవో పేర్కొన్నారు. లెక్కింపు కార్యక్ర మంలో ఆలయంలోని పలు విభాగాల అధికారులు, జిల్లా దేవాదాయ ధర్మా దాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం ప్రతినిధి, రెవెన్యూ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీసు సిబ్బంది, స్వచేంద సేవా సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడలో నకిలీ కరెన్సీ ముఠా అరెస్ట్

విజయవాడ, సూర్య బ్యూరో : విజయవాడలో ముగ్గురు సభ్యుల నకిలీ కరెన్సీ ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. రూ.12 లక్షలు విలువచేసే నకిలీ కరెన్సీ, రూ.53 వేలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు కర్నూలు జిల్లాకు చెందిన పాతనేరస్థులుగా గుర్తించారు. ముఠా సభ్యులపై తెలుగు రాష్ట్రాల్లో 11కు పైగా కేసులు నమోదయ్యాయి.

నేడు సీఎం ఇ-ఐ కేంద్రం ప్రారంభోత్సవం



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : పెందుర్తిలో నూత నంగా నిర్మించిన 30 పడకల సామాజిక ఆసుపత్రిలో శనివా రం ముఖ్యమంత్రి ఇ – ఐ కేంద్రాన్ని ప్రారంభించ నున్న ట్లు ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధి కారి డాక్టర్ కే.ఎస్ ఫణీంద్ర కుమార్ తెలిపారు. ప్రస్తుతం పాత భవనంలో నడు స్తున్న ఆసుపత్రిని నూతన భవనంలోకి తరలించ నున్నట్లు వివరించారు. పెందుర్తి ప్రాథమిక ఆరోగ్య భవనం శిథిలావస్థకు చేరడంతో పోలీస్ స్టేషన్ వెనుక ప్రాంతంలో నూతన భవనం నిర్మించారు. ఆసుపత్రి స్థాయిని పెంచి 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్పు చేశారు. భవనం నిర్మాణం పనులు పూర్తి చేసి గత ఏడాది అక్టోబరు లో ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. నియోజక వర్గంలోనే తొలిసారిగా ఇ-ఐ కేంద్రాన్ని కూడా శనివారం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. గురువారం ఇ – ఐ కేంద్రం పరికరాల ఏర్పాటును ఆయన పరిశీలిం చారు. కార్యక్రమంలో నేత్ర వైద్యాధి కారి యు. ఆనందరావు పాల్గొన్నారు.

అబ్బురపరిచిన గ్రానైట్ కళారూపాలు

- ఉత్సాహంగా బెంగళూరు స్టోనా ప్రదర్శన
- స్టాల్స్‌ను తిలకించిన యువ పారిశ్రామికవేత్త శిద్ధా సుధీర్


ఒంగోలు, మేజర్‌న్యూస్ : మనం రోజూ సాధారణంగా చూసే గ్రానైట్ బండ...హోయలు పోతూ వివిధ కళా రూపాల్లో ఒద్దికగా ఇమిడిపోయింది. నమ్మశక్యం కాని రీతిలో పూ లతలా, గౌతమ బుద్ధునిలా, టీపాయ్‌లా, ముచ్చటైన చిన్నారిగా, ప్రేమికుల చిహ్నంగా, ఇలా ఎన్నెన్నో కళా ఖండాలు దర్శిమిస్తున్నాయి. బెంగుళూరు వేదికగా జరుగుతున్న స్టోనా-2018 ప్రదర్శనలో వివిధ రకాల గ్రానైట్, మార్బుల్‌తో తీర్చిదిద్దిన ఆకృతులు సందర్శనకు ఉంచారు. జిలా నుంచి గ్రానైట్ వర్గాలు తరలివెళ్లారు. చీమకుర్తిలో ని గెలాక్సీ గ్రానైట్, బల్లికురవ, స్టీల్‌గ్రే గురిజేపల్లి, బ్లాక్ పెరల్ గ్రానైట్‌తోపాటు కుప్పం, శ్రీకాకుళం, కరీంనగర్ ప్రాంతాల్లో దొరికే వివిధ గ్రానైట్ స్లాబ్‌లను చక్కగా ముస్తాబు చేసి ప్రదర్శలో ఉంచారు. భూగర్భ గనుల శాఖ సంచాలకులు, కార్య దర్శి శ్రీధర్, భద్రతా విభాగం ఉప సంచాలకులు నీరజ్ కుమార్, సహాయ సంచాలకులు రామచంద్రారావు, గ్రానైట్ యజమానులు సంఘం ప్రతినిధులు శిద్ధా హనుమంతురావు, కొడవలూరి సుబ్బారెడ్డి, శిద్ధా వెంకటేశ్వరరావు, ఎండీ అజీమ్, ఆర్ లక్ష్మీనారాయణ వివిధ గ్రానైట్ క్వారీల యజమానులు, ప్రతినిధులు ప్రదర్శనలో పాల్గొన్నారు.



స్టాల్స్‌ను తిలకించిన శిద్ధా సుధీర్ కుమార్

ఫెడరేషన్ ఆఫ్ ఇండియా గ్రానైట్, స్టోన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో బెంగుళూరు ఇంటర్నేషనల్ మైదానంలో జరుగుతున్న 13వ ఇంటర్నేషనల్ గ్రానైట్ స్టోన్ ఫెయిర్ – 2018 స్టోనా ప్రదర్శలో యువ పారిశ్రామికవేత్త, జ్యోతి గ్రానైట్ ఎక్స్‌పోర్ట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ఛైర్మన్ శిద్ధా సుధీర్ కుమార్ హాజరైయ్యారు. ముందుగా నిర్వహకులు శిద్ధా సుధీర్‌కుమార్‌ను ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించారు. శిద్ధా సుధీర్ తోపాటు సీవోవో ఎం శివరాం, వివిధ పరిశ్రమలకు చెందని ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలకు సీనియర్ జర్నలిస్ట్ శ్రీకృష్ణమూర్తి పార్థీవదేహం అప్పగింత



నెల్లూరు, సూర్య బ్యూరో : సీనియర్ జర్నలిస్ట్ గీత సంపాదకులు శ్రీకృష్ణ మూర్తి ఫిబ్రవరి 8వ తేదీ సాయంత్రం డి.ఎస్.ఆర్. ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందారు. ఆయన మృతికి జర్నలిస్టులు తీవ్ర సంతాపం తెలియ జేసారు. కృష్ణమూర్తికి బంధువులు ఎవరు లేనం దున వారి పార్థీవదేహాన్ని నెల్లూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీ వారికి అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యదర్శి ఏ. జయ ప్రకాష్ మరియు సర్వేపల్లి రామూర్తి, ఎపిఎంఎఫ్ పి.మధుసూదన్ రావు, ఎపిజె జిల్లా ఉపాఅధ్యక్షులు ఎస్.శ్రీనివాసులు, అంతిమతీర్పు సంపాదకులు వల్లూరు ప్రసాద్‌కుమార్, స్టేట్ న్యూస్ సంపాదకులు ఆకుల శ్రీనివాసులు, కృష్ణ ఎక్స్‌ప్రెస్ సంపాదకులు ఏ.సురేష్‌కుమార్, 9 సంపాదకులు టి. నరేంద్ర, క్రాంతిరేఖ సంపాదకులు ఎం.సుబ్బసింగ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో మానసిక వికాసాన్ని నింపేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు

ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్




గుంటూరు జనరల్ బ్యూరో ; విద్యార్థుల్లో మానసిక వికాసాన్ని నింపేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహద పడతాయని పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం అమరావతి మండల కేంద్రంలో మార్గదర్శి ఉన్నత పాఠశాలలో గణిత మరియు వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనను ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ప్రారంబించారు. పాఠశాల యాజయాన్యం ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన ప్రారంభం తరువాత ఎమ్మెల్యే తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ చదువుతో పాటు విద్యార్ధులకు మానసిక వైజ్ఞానిక అంశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరత ఎంతైనా ఉందని తల్లిదండ్రులు పిల్లలను విజ్ఞాన శాస్త్రాలపై అవగాహన కల్పించటంలో చొరవచూపాలన్నారు.విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు చేసిన పాఠశాల యాజయాన్య ప్రతినిదులను ఆయన అభినందించారు. అనంతరం అభ్యుదయ రచయితల సంఘ రాష్ట్ర కార్యదర్శి కొమ్మాలపాటి శరత్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే విజ్ఞాన వైజ్ఞానిక ప్రదర్శనలో పాలుపంచు కోవటం ద్వారా విద్యార్ధుల్లో నైతిక విలువలు, సామాజిక విలువలు పెరుగు తాయని వాటి ద్వారా సమాజ అభివృద్ధి జరిగే అవకాశం ఉంటుందని తెలియజేసారు. కార్యక్రమంలో ఎంఈఓ రామిరెడ్డి , పాఠశాల చైర్మన్ పూర్ణచంద్రరావు, డైరెక్టర్ శ్రీనివాసరావు, తులసీబాబు, మండల టిడిపి అధ్యక్షుడు మల్లాది విష్ణువర్ధన్ , పిఏసియస్ అధ్యక్షుడు సిరిమామిళ్ల సౌరి , జిల్లా తెలుగు యువత నాయకుడు బలరాం , టిడిపి నాయకులు షేక్ జానీ , సుభాని , టి.శ్రీనివాసరావు, కె.కోటయ్య, కె.వసంత్ , పాఠశాల అధ్యాపకులు , విద్యార్ధుల తల్లిదండ్రులు , పలువురు టిడిపి నాయకులున్నారు.

హైకోర్టు భవనాలను పరిశీలించనున్న జ్యూడియేషర్ ఎట్ హైదరాబాద్ బృందం

విజయవాడ, సూర్యబ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాజధానిలో తాత్కాలిక భవనంలో హైకోర్టును ఏర్పాటు చేసేందుకు అనువైన భవనాలను పరిశీలించేందుకు స్టేట్ ఆఫ్ తెలంగాణ అండ్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జ్యూడియేషర్ ఎట్ హైదరాబాద్ బృందం మూడు రోజుల పాటు నగరంలో పర్యటించేందుకు హైదరాబాదు నుండి విమానంలో గన్నవరం చేరుకున్న హైకోర్టు న్యాయమూర్తులకు గన్నవరం విమానాశ్రయంలో జిల్లా జడ్జీలు జస్టీస్ వై.లక్ష్మణరావు, జస్టీస్ ఎ.వి రవీంద్రబాబు, విజయవాడ బార్ అసోసియేషన్ ఆధ్యక్షులు సోము కృష్ణమూర్తి, జనరల్ సెక్రటరీ కందుల శ్రీనివాసరావు, న్యాయమూర్తులు నంహరి శెట్టి శ్రీహరి, ఆర్డివో సి.హెచ్ రంగయ్య, తాహశిల్దార్ ఎం.మాధూరి, పలువురు న్యాయమూర్తులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తుల బృందం గన్నవరంలోని వెటర్నరీ యూనివర్శిటి భవనాన్ని పరిశీలించారు. హైకోర్టు భవనాన్ని పరిశీలనకు విచ్చేసిన బృందంలో గౌరవనీయులైన శ్రీ జస్టీస్ వి.రామసుబ్రహ్మణ్యం, శ్రీ జస్టీస్ సి ప్రవీణ్‌కుమార్, శ్రీ జస్టీస్ ఎ.వి శేషసాయి, శ్రీ జస్టీస్ టి.సునీల్ చౌదరి మరియు శ్రీ జస్టీస్ పి. సత్యనారాయణ మూర్తిలకు యూనివర్శిటి డీన్ డా. జి. శ్రీనివాసరావు, ఆర్.అండ్.బి చీఫ్ ఇంజనీర్ పి.శ్రీమన్నారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.ఎల్ మాధవస్వరూప్, డి.ఈ కిషోర్ బాబ్జిలు యూనివర్శిటి భవనాలకు సంబంధించిన ఆకృతులను, ప్రాంగణాన్ని చూపించారు. అనంతరం జడ్జీల బృందం విజయవాడలో బస చేసి శనివారం మరికొన్ని భవనాలను పరిశీలించనున్నారు.



కార్మికుల సంఘాల అఖిలపక్ష సమావేశం



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యం లో కార్మికుల సంఘాల అఖిలపక్ష సమా వేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్ర మానికి వి. శ్రీనివాస నాయుడు, ఛైర్మన్ ఆఫ్ సెంట్రల్ కన్‌స్ట్రక్షన్ బోర్డు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సమావేశంలో కార్మికులు సమస్యల గురించి వినతి పత్రం అందజేయగా వారు స్పందించి భవన నిర్మాణ కార్మికు లకు ఫించన్, వృద్ధులకు ఆర్థిక సహాయం, ఇన్సూరెన్స్, పిల్లలకు విద్య, స్కాలర్‌షిప్పులు, గుర్తింపు కార్డులు, లేబరు కార్యాలయంలో ఖాళీగా వున్న పోస్టుల భర్తీకి, డెలివరి బెనిఫిట్స్, ఆడపిల్ల పెళ్ళికానుక, పక్కా గృహాలు నిర్మాణం, ఇఎస్.ఐ. స్కీం, వైద్య సంబంధించిన అన్ని సంక్షేమ పథకాలు కార్మికులకు అందే విధంగా కృషి చేస్తానన్నారు. వారి డిమాండ్లను సత్వరం సంబంధిత శాఖలకు తెలియజేసి అమలుకు ప్రభుత్వం నుండి అందేలా తనవంతు సహకా రాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. కార్మికులు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం కాని యెడల కార్మిక కార్యాలయాల వద్ద ఫిబ్రవరి 20న ఆందో ళనలు నిర్వహిస్తామన్నారు. మార్చిలో రాష్ట్ర లేబర్ కమీషనరేట్ వద్ద నిరవధిక దీక్షల తో సహా అన్నిరకాల ఆందోళనలకు పూనుకోవాల్సిందిగా యూనియన్ నిర్ణయిం చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆర్.వి. నరసింహా రావు, ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహా రావు, పి.కోటేశ్వరరావు, సిహెచ్.వి. నారాయణ, గుర్రాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

11న మహేంద్రగిరి ట్రెక్కింగ్

విశాఖపట్నం, సూర్య స్పోర్ట్స్ ప్రతినిధి : విశాఖ ట్రెక్కింగ్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11న మహేంద్రగిరి ట్రెక్కింగ్ నిర్వహించ నున్నట్లుగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. త్రిపురసుందరరావు తెలియజేశారు. మహాశివరాత్రి జరిగే సమయంలో మాత్రమే ఆయా ప్రాంతానికి వెళ్లేందుకు అనుకూలంగా ఉంటుందని, అందుకే ఆ రోజుల్లోనే ఈ ట్రెక్కింగ్ నిర్వహిస్తు న్నామని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా మందస మీదుగా ఒడిశా బోర్డర్ చేరుకుంటామని, అక్కడ సాబుకోట నుంచి 22 కిలోమీటర్ల ట్రెక్కింగ్ చేసి మహేంద్రగిరి చేరు కుంటామని తెలిపారు. ట్రెక్కింగ్లో పాల్గొనాలని ఆసక్తి కలిగిన వారు 9885456222, 8500669630 ఫోన్ నంబర్లలో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.



సామ్బో నః కులదైవతం పశుపతే సామ్బ త్వదీయా వయం
సామ్బం స్తౌమి సురాసురోరగగణాః సామ్బేన సన్తారితాః
సామ్బాయాస్తు నమో మయా విరచితం సామ్బాత్పరం నో భజే
సామ్బస్యానుచరోస్మ్యహం మమ రతిః సామ్బే పరబ్రహ్మణి

వైభవంగా శ్రీశైల మల్లన్న బ్రహ్మోత్సవాలు



పంచబూతాల రూపంలో శివుని ప్రార్దించడం శైవ సాంప్రదాయం. శ్రీకాళహస్తిలో శివున్ని పంచబూతాల్లో ఒకటైన 'వాయు' రూపంలో పూజిస్తారు. (నీరు- తిరువనైకావల్, అగ్ని-అన్నామలైయార్, భూమి-ఏకాంబరేశ్వరార్ దేవాలయం, ఆకాశం (విశ్వం)-చిదంబరం దేవాలయం) గర్భగుడిలో గాలి చలనం లేకున్నా, గర్భగుడి ప్రదాన ద్వారం మూసివేసినా అక్కడి దీపాలపై మంట కదులుతూ ఉండటం అద్భుతం. శివుని ఉచ్వాసనిశ్వాస లకు అనుగుణంగా ఆ దీపాలు కదులు తున్నాయని నమ్మకతప్పదు. శ్రీకాళహస్తిలో ఉంది స్వయంభూ లింగం. ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున మహాలింగం శ్రీశైలం మహాక్షేత్రంలో పూజలందుకుంటోంది. దక్షిణ భారతదేశంలోని అతి ప్రాచీన శైవ క్షేత్రాల్లో ఒకటైన శ్రీశైలాన్ని శ్రీగిరి, శ్రీ పర్వతం, శ్రీ నగరం అని కూడా పిలుస్తుంటారు. కుల, మత, జాతి తేడాలు లేకుండా, గర్భగుడిలోకి వెళ్లి శివలింగాన్ని చేతులతో స్పృశించి దర్శనం చేసుకునే అవకాశం ఉంది. భక్తులందరూ గర్భాలయంలోనికి వెళ్లి అభిషేకాలు చేయవచ్చు. శివరాత్రి సందర్భంగా శ్రీశైలంలో మల్లన్న బ్రహోత్సవాలు జరుగుతున్నాయిప్పుడు.

ఆది, మధ్యాంత రహిత పర్రబహ్మకు పవిత్ర చిహ్నంగా లింగాన్ని పూజించడం సనాతన ధర్మంలోకనిపిస్తుంది. శివుణ్ణి నిగమాగమ పద్ధతుల్లో ఆరాధించే సంప్రదాయంలో లింగార్చనకు విశిష్ట స్థానం ఉంది. అనాది నుంచి రుషులూ, మునులూ శివలింగాన్ని జ్యోతి స్వరూపం గా భావిస్తారు. శ్రీశైలము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునందు కర్నూలు జిల్లా లోని ప్రసిద్ధ శైవ క్షేత్రము. హరహర మహదేవ శంభో శంకరా అంటూ భక్తుల గొంతులతో మారుమ్రోగుతూ నల్లమల అడవులలో కొండగుట్టలమద్య గల శ్రీ మల్లికార్జునుని పవిత్ర క్షేత్రము. మెలికలు తిరుగుతూ, లోయలు దాటుతూ దటమైన అరణ్యాల మద్య భక్తజనులను బ్రోచేందుకు వెలసి న పరమేశ్వరుని దివ్యధామం అయిన శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాల లో ఒకటి. శ్రీశైల క్షేత్రం గురించి పద్మపురాణంలోని ఉత్తర ఖండంలో మార్కడేయపురాణం, శివపురాణం, రుదస్రంహింత, ఆదిత్య పురాణం, సూతసంహితం, మహాభారత వనపర్వం, భాగవత దశమ స్కందంలో చాలా వివరంగా ఉందని, స్కందపురాణంలోని శ్రీశైల ఖండం 64వ అధ్యాయంలో క్షేత్ర విషయాలు ఉండటం విశేషం. ఆది శంకరులు రాసిన శివానందలహరి, సోమేశ్వరుడి కథా సరిత్సాగరం, సిద్ధనాథుడి రసరత్నాకరం, భవభూతి మాలతీ మాధవం, బాణభట్టు కాదంబరి, శ్రీహర్షుని రతవ్రళి గ్రంథాల్లో శ్రీశైల ప్రస్తావన ఉంది. వీటితో పాటు మరెన్నో తెలుగు, కన్నడ, మరాఠీ, గ్రంథాల్లోనూ శ్రీశైల మహా పుణ్యక్షేత్రం గురించిన ప్రస్తా వనలను చూడవచ్చు.

మూడో శతాబ్దిలో శ్రీపర్వతీయులుగా పిలువబడ్డ ఇక్ష్వాకులు శ్రీశైలాన్ని పాలించగా తర్వాత పల్లవులు, 4వ శతాబ్ది చివర నుంచి విష్ణుకుండినులు, 6వ శతాబ్ది మొదటిలో తిరిగి పల్వులు, తదు పరి కాలంలో కదంబులు, 6వ శతాబ్ది మధ్య నుంచి 8వ శతాబ్ది వరకు తెలుగు చోళులు ఈ క్షేత్రాన్ని పాలించారు. క్రీ.శ 973 వరకు రాష్ట్ర కూటులు, తర్వాత చాళుక్యులు, క్రీ.శ 1162 వరకు చాళుక్య చోళులు, క్రీ.శ 1323 వరక కాకతీయులు, క్రీ.శ 1420 దాకా రెడ్డి రాజులు శ్రీశైల క్షేత్రాన్ని పాలించినట్లు చరిత్ర చెబుతోంది. రెడ్డిరాజుల కాలంలో నాగలూటి నుంచి పెచ్చెర్వు భీమునికొలను మీదుగా శ్రీశైలానికి మెట్ల మార్గం నిర్మించారు. అనంతరం పాతళగంగకు మెట్లు కట్టించారు. అనవేమారెడ్డి మల్లన్న ఆలయ మందుబాగాన వీరశిరోమండపాన్ని నిర్మించినట్లు ఆధారాలు చెబుతున్నాయి. తర్వాత 1398లో కాటయవేముడు శిఖరేశ్వరానికి మెట్ల వేయించినట్లు, రెడ్డి రాజుల కాలంలోనే విజయనగర రాజులు దండెత్తి శ్రీశైలాన్ని అక్రమించుకుని పాలించారు. కొండవీటిరెడ్డి వంశం అంతరించాక శ్రీశైలం పూర్తిగా విజయనగర రాజుల ఆధీనంలోకి వచ్చింది. 16వ శతాబ్ది మధ్యభాగం వరకు పాలించిన విజయనగరాజుల కాలంలో శ్రీశైలం ఎంతో అభివృద్ధి చెందినట్లు చరిత్రాక ఆధారాలు చెబుతున్నాయి.

సాల మండపాలు...

శ్రీక్రిష్ణదేవరాయులు ఆలయ తూర్పు ప్రాకార గోపురాన్ని ఎదురుగా ఉన్న రథవీదికి ఇరువైపులా సాల మండపాలను కట్టించినట్లు... మంత్రి చంద్రశేఖరామాత్యుడు స్వామివారి కల్యాణ మండ పాన్ని నిర్మించినట్లు... విజయ నగర సామ్రాజ్యం అంతరించాక మొగలు చక్రవర్తులు, హైదరాబాద్ నైజాం నవాబు దత్త మండలాలతోపాటు శ్రీశైల దేవస్థానాన్ని కూడా ఈస్టిండి యా కంపెనీ వారికి స్వాధీనప రిచినట్లు చెబుతుంటారు. బ్రిటిష్ వారు ఈ పాలన భారాన్ని క్రీ.శ1840లో పుష్పగిరి మఠానికి అప్పగించారు. అయితే పుష్పగిరి మఠం ఆలయ నిర్వహ ణ సరిగా చేయకపోవడంతో ప్రభుత్వం ఆలయాన్ని కొంతకాలం పాటు జిల్లా కోర్టు పరిధిలో ఉంచి 1929లో అడ్వకేట్ పాణ్యం రామయ్య అధ్యక్షతన నిర్వహణ మండలిని నియమిం చింది. 1949వరకు విధులు నిర్వర్తించిన సదరు మండలి రాష్ట్ర దేవాదాయ శాఖకు అప్పగించింది. పుష్కర స్నానాలచిం చేందుకు ఈ సారి అశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉంది. భక్తుల రద్దీ పెరుగనున్న దృష్ట్యా ఆలయ నిర్వాహకులు అందుకుకనుగుణంగా ఏర్పా ట్లు చేస్తున్నారు. ఇలా ఇక్ష్వాకులు, పల్లవులు, విస్ణుకుండినులు, చాళుక్యులు, కాకతీయు లు, రెడ్డి రాజులు, విజయనగర రాజులు, శివాజీ లాంటి ఎందరో సేవలు చేసినఈ మహాక్షే త్రంలో పాండవులు, శ్రీరాముడు లాంటి పురాణ పురుషులు పూజలు చేసిన శ్రీమల్లికా ర్జునుని పవిత్రధా మంగా కూడా భావిస్తారు. శ్రీశైల దేవస్థానమునకు రక్షణ కొరకు కొంద రు రాజులు చుట్టూ కోట లాంటి పటిష్ట కట్టడము నిర్మించారు. నాలుగు వైపులా నాలుగు పెద్ద ద్వారములు, సుదూరానికి సైతం కానవచ్చే బ్రహ్మాండమైన నాలుగు గోపురాలు, అత్య ద్భుతమైన కట్టడాలుగా దేవాలయాలు నిర్మించారు. దేవాలయానికి 7 కిలోమీటర్ల దూరం లో ఉన్న చిన్న నంది కొమ్ముల మధ్యలో నుండి శ్రీశైల శిఖరాన్ని దర్శించుకున్నాకే భక్తులు తిరుగు ప్రయాణ మవుతారు. శ్రీశైలం చుట్టుపక్కల అంతా అనేక ఆయుర్వేద వనమూలి కలతో నిండి ఉంది. కావున అక్కడ గాలి పీల్చినా సరే ఆ వనమూలికల ప్రభావం మనమీదపడి చిన్నా చితక అనారోగ్యాలు మటుమా యమై పోతాయని విశ్వసిస్తారు. పచ్చటి పరిసరాల మధ్య ఉండడంతో చక్కటి ప్రశాంతత లభిస్తుంది.

పాతాళ గంగ

పుణ్య నదీ పవిత్ర క్షేత్రాల్లో శ్రీశైల మహాశైవ క్షేత్రం అత్యంత ప్రధానమైనది. చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతలున్న శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ఒకటిగా విరాజిల్లుతోంది. అంతేకాదు.ఇదే క్షేత్రంలోని భ్రమరీదేవి అష్టాదశ శక్తి పీఠాల్లో పేరెన్నికగన్నదిగా చెప్పుకోవచ్చు. శ్రీ శైల సమీపంలో కృష్ణా నది తన ప్రవాహ వేగాన్ని తగ్గించుకుని బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి పర్వ తాల నడుమ సాగుతోంది. పాతాళగంగ స్నానం, భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దర్శనం కోసం పుష్కరాల సందర్భంగా భక్తులు అశేషంగా తరలివస్తారు. శ్రీశైలం..ఇక్కడ పాతాళగంగలో మునిగితే సకల పాపాల నుంచి విముక్తి కలుగుతోందన్నది భక్తులు అపార నమ్మకం. ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒక్కటైన భ్రమరాంబదేవి ఆలయం, మల్లిఖార్జున స్వామి ఆలయం ఉండటంతో ఇక్కడికి నిరంతరం భక్తులు తరలివస్తూనే ఉంటారు. లక్ష సంవత్సరాల కాశీ క్షేత్రంలో నివసిస్తే వచ్చే పుణ్యం శ్రీశైల మల్లన్నను ఒక్కసారి దర్శిస్తే కలుగుతుందని భక్తులు విశ్వాసం.

వైభవంగా

శ్రీశైలక్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా మల్లన్న బ్రహ్మోత్సవాలుఫిబ్రవరి-6 నుంచి ప్రారంభం అయ్యాయి. ప్రతిరోజు ఉ.8.30కి యాగశాల ప్రవేశంతో ఆరంభమయ్యే బ్రహ్మోత్సవాలు ఈనెల 16 వరకు కొనసాగనున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశముంది. దీంతో అధికారులు భక్తులను ధ్యాఎష్టిలో పెట్టుకుని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేశారు. శ్రీశైలం వచ్చే భక్తులకు క్షేత్ర పరిధిలో ఏర్పాట్ల చేశామని ఇఒ భరత్‌గుప్తా తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భక్తులందరూ స్వామి అమ్మవార్ల దర్శనం త్వరగా చేసుకునేందుకు వీలుగా అర్జిత అభిషేకాలు, అర్జిత సేవలు రద్దు చేశా రు. శివస్వాము లకు స్పర్శదర్శనం కల్పిరచారు. క్యూలైన్‌లలో స్వాములకు కావాల్సిన అల్పాహారం, మంచి నీరు, పాలు ఏర్పాటు చేసారు. భక్తులకు లడ్డూ ప్రసాదాలు కొరత లేకుండా అందుబాటులో ఉంచామని, తాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రతి ప్రధాన కూడలి వద్ద మినరల్‌వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు.

ఉపవాశం, జాగారం ఎలా చెయ్యాలి?

మహాశివరాత్రి రోజున ప్రధానం మూడు పద్ధతుల్లో పం మేశ్వరుడిని అర్చించాలని పండితులు అంటున్నారు. వీటిలో మొదటిది శివార్చన, రెండోది ఉపవాసం, మూడోది జాగరణం. శివరాత్రి రోజున సూర్యోద యానికి ముందే (ఐదు గంటలకు) నిద్రలేచి, స్నానాది కార్యక్రమాలను నెరవేర్చుకుని, పూజామందిరం, గృహా న్ని శుభ్రం చేసి.. పసువు కుంకుమలు, రంగవల్లికలు. తోరణాలతో అలంకరించుకోవాలి. తెలువు రంగు వస్త్రా లు ధరించి శివలింగాన్ని షోడశోపచారాలతో పూజిం చాలి. శివభక్తులతో పాటు ఇతరులకు అన్నదానం చేయాలి. శివాలయానికి వెళ్లి శివదర్శనం చేసుకోవాలి. శివరాత్రిలో రెండు ముఖ్యమైన అంశాలున్నాయి. ఒకటి: ఉపవాసం, రెండు: జాగరణ. ఇక ఉపవాసం సంగతికొస్తే.. ఉపవాసమంటే శివరూపాన్ని ధ్యానిస్తూ, శివనామస్మరణం చేస్తూ.. ఉప-సమీపే- అతడికి (శివు డికి) దగ్గరగా ఉండటం. అంతేగాని ఆహారం తీసుకో కుండా శరీరాన్ని బాధపెట్టడం కాదని వరాహోపనిషత్తు పేర్కొంటోంది. ఇక జాగారం ఎలా చేయాలంటే..? శివ రాత్రి నాటి సూర్యాస్తమం మొదలు మరునాడు సూర్యో దయంవరకు-నాలుగుజాములు నిద్రపోకుండా మేల్కొ ని ఉండటమని అర్థం. ఈ విధంగా జాగారం చేసిన వారికి మళ్లీ తల్లి పాలు తాగే అవసరం లేకుండా, పున ర్జన్మ నెత్తడం ఉండదని స్కాంద పురాణం చెబుతోంది. జాగారం చేసే సమయంలో భగవన్నామ స్మరణం చేస్తే సమస్త పాపాలు హరిస్తాయని విశ్వాసం. శివరాత్రి నాడు చేసే జాగారాన్ని వ్యర్థ ప్రసంగాల తోనో, ఎటువంటి ప్రయోజనమూ లేని వాటిని చూస్తూనో కాకుండా శివనామాన్ని స్మరిస్తూ, శివగాథలను చదువు కుంటూ చేసినట్లైతే ఆ కాలాన్ని సద్వినియోగ పరచు కొన్నట్లతే పుణ్యం ప్రాప్తిస్తుందని పురోహితులు అంటున్నారు.

ఇక గృహంలో శివరాత్రి పూజ ఎలా చేయాలంటే...? లింగాకారము గల ప్రతిమను దివ్య సుందరంగా అలం కరించుకుని, ఆ లింగానికి తెలువు పువ్వులు, వస్త్రాలతో అలంకరించుకోవాలి. పూజకు మారేడు ఆకులు, తెల్లపూలమాల.. నైవేద్యమునకు పొంగలి, బూరెలు, గారెలు, అరటి, జామకాయలను సిద్ధం చేసుకోవాలి. సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో పూజను ప్రారం భించి మరుసటి రోజు ఆరు గంటల వరకు శివధ్యాన ముతో పూజించాలి. జాగారం చేసే వారు శివ అష్టోత్తర ము, శివ పంచాక్షరీ స్తోత్రం, దారిద్ర్యదహన స్తోత్రం, శివసహస్రనామము, శివారాధన, శివపురాణములతో లేదా ఓం నమఃశివాయ అనే పంచాక్షరీతో 108 సార్లు మహేశ్వరుడిని పూజించడం మంచిది. అలాగే శ్రీశైలం, శ్రీకాళహస్తి, ద్రాక్షారామం, శివధ్యానములు చేయడం మోక్షఫలం చేకూరుతుందని పండితుల వాక్కు. ఇంకా ఆలయాల్లో ఏకాదశరుద్రాభిషేకం, 108 బిందెలతో రుదభ్రిషేకం, శివ కళ్యాణం చేయిస్తే వంశాభివృాఎద్ధి, అష్టైశ్వర్యాలు, విశేష పుణ్యఫలితాలు దక్కుతాయని పురాణాలు చెబుతున్నాయి. అందుచేత పరమేశ్వరుడిని మహాశివరాత్రినాడు భక్తి శ్రద్ధలతో పూజించి, ఆ దేవదేవుని అనుగ్రహం పొందండి.

మల్లన్నకు పొందూరు తలపాగా

శివరాత్రి వేడుకల్లో శ్రీశైలం మల్లన్నకు అలంకరించేందుకు శ్రీకాకుళం జిల్లా పొందూరులో ఖాదీ తలపాగాలు అందజేస్తారు. శివరాత్రి వేడుకల తలపాగాలను ఆనవాయితీగా పొందూరులోనే నేస్తుంటారు. మొత్తం ఎనిమిది తలపాగాలు సిద్ధం చేశారు. మల్లికార్జునునికి 366 మూరల సావు, 48సెంటీమీటర్ల పొడవుగల తలపాగాలతోపాటు భ్రమరాంబికా అమ్మవారికి ఆరుమీటర్ల పొడవు గల చీర, శనగల బసవన్న(నందీశ్వరుడు)కు ఆరుమీటర్ల అరుణవర్ణ అంచుపంచెలను పొందూరుకు చెందిన ముప్పన నాగరాజు, ఆతని సతీమణి సుగుణ, అత్యంత భక్తిశ్రద్ధలతో నేశారు. 41రోజులు కష్టపడి ఈ తలపాగాలు తయారు చేయడం విశేషం.







ప్రేక్షకులను ఫిదా చేసే కథ-కథనాలతో తొలిప్రేమ



వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'తొలిప్రేమ' నేడు రిలీజ్ అవుతోంది.. 'ఫిదా' సినిమాతో కెరీర్లోనే బిగ్గెస్ట్ కమర్షియల్ హిట్ అందుకున్న వరుణ్ ఈ లవ్ స్టోరీతో కూడా మెప్పిస్తాడని ప్రేక్షకుల్లో గట్టి నమ్మకముంది. దీని తర్వాత ఈ మెగా హీరో 'ఘాజి' ఫేమ్ సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో ఒక సినిమా చేయనున్నాడు. ఈ చిత్రం పూర్తిగా అంతరిక్షానికి (స్పేస్) సంబంధించినదై ఉండనుంది. అంతరిక్ష కేంద్రం శ్రీహరి కోట బేస్ నైపథ్యంలో జరిగే ఈ చిత్రాన్ని 'కంచె' నిర్మాత రాజీవ్ రెడ్డి నిర్మించనున్నారు. ఎక్కువ శాతం విజువల్ ఎఫెక్ట్స్ ఉండనున్న ఈ సినిమా రాబోయే రెండు నెలల పాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకోనుంది. ఇక ఈ చిత్రంలో నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరనే వివరాలు త్వరలోనే తెలియనున్నాయి.'తొలిప్రేమ'తో దర్శకుడిగా పరిచయ మవుతున్న వెంకీ అట్లూరి చిత్రాన్ని చాలా బాగా తీర్చి దిద్దాడని, రాశీ ఖన్నా బాగా చేసిందని వరుణ్ చెబుతున్నాడు. నిర్మాత ఛత్రపతి ప్రసాద్ రాజీ పడకుండా సినిమా తీసారని, తమన్ మ్యూజిక్ 'తొలిప్రేమ' చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ అవుతుందని వరుణ్ అన్నారు. 'ఫిదా' సినిమాకి ఏమాత్రం తగ్గకుండా 'తొలిప్రేమ' ఉంటుందని వరుణ్ తెలిపారు.

మెహబూబా మస్త్.. మస్త్ చెక్కు చెదరని పూరి క్రేజ్



ఇటీవలకాలంలో పూరి జగన్నాథ్‌కి సరైన హిట్ లేదు. అయినా సరే దర్శకుడిగా అతని క్రేజ్ మాత్రం చెక్కు చెదరలేదు. పూరి జగన్నాథ్ స్వీయ నిర్మాణ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'మెహబూబా'. పూరి తనయుడు ఆకాష్ హీరోగా నటిస్తుండగా, కన్నడ బ్యూటీ నేహా శెట్టి హీరోయిన్. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ టీజర్ విడుదల చేశారు. 'మెహబాబూ' ఫస్ట్ లుక్ టీజర్ అదిరిపోయింది. 50 సెకన్ల నిడివి ఉన్న ఈ టీజర్ ద్వారా ఈ సినిమా ఎలా ఉండబోతోందో ప్రేక్షకులు ఒక అంచనాకు వచ్చేలా చేశాడు పూరి. టీజర్ విడుదలైన తర్వాత సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

1971 ఇండో-పాక్ యుద్ధం నేపథ్యంలో జరిగే లవ్ స్టోరీ ఈ చిత్రం. తన కుమారుడిని ఇండస్ట్రీలో హీరోగా నిలబెట్టేందుకు ఎపిక్ లవ్ స్టోరీ ఎంచుకున్నారు పూరి. అందుకే తనే స్వయంగా నిర్మాణ బాధ్యతలు తీసుకున్నారు. టీజర్ చూసిన తర్వాత నిజంగానే ఈ చిత్రం 'ఎపిక్' అనే పదానికి న్యాయం చేస్తుందనే నమ్మకం కలిగించింది. ఈ చిత్రం పూరి కెరీర్లోనే ది గ్రేట్ మూవీ కాబోతోందనే కామెంట్స్ ఇండస్ట్రీ ప్రముఖుల నుండి వినిపిస్తున్నాయి. టీజర్ చూసిన రామ్ గోపాల్ వర్మ, వరుణ్ తేజ్, అనిల్ రావిపూడి, ప్రియమణి, కోన వెంకట్ తదితరులు ట్వీట్ చేశారు.




రామలక్ష్మి రంగంలోకి దిగింది



'రంగస్థలం' సినిమాలో రామలక్ష్మి పాత్ర పోషిస్తున్న సమంత ఫస్ట్ లుక్ రిలీజ్ చేసింది చిత్ర బృందం. పక్కా పల్లెటూరి పిల్ల గెటప్‌లో సమంత ఫస్ట్ లుక్‌కి బ్రహ్మాండమైన రెస్పాన్స్ వస్తోంది. ప్రస్తుతం ఈ చిత్రం కోసం రామ్ చరణ్ - పూజ హెగ్డేలపై ఐటెం సాంగ్ చిత్రీకరిస్తున్నారు. మార్చ్ 29న ఈ చిత్రం విడుదల కానుంది!

శ్రీలక్ష్మి-24 ముద్దులు

కుమారి 21 ఎఫ్ చిత్రం హెబ్బా పటేల్‌కి ఎంత ప్లస్ అయ్యిందో చెప్పాల్సిన పని లేదు. ఇప్పుడు ఆ సినిమా తరహాలో హెబ్బా పటేల్‌తో 'శ్రీలక్ష్మి 24 ముద్దులు' అనే చిత్రం రూపొందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలోని ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి. 'కుమార్ 21 ఎఫ్'లా 'శ్రీలక్ష్మి 24 ముద్దులు' చిత్రం తన కెరీర్‌ని మరో మెట్టు ఎక్కిస్తుందని హెబ్బా ఆశిస్తోందని సమాచారం!



మనసున్న ప్రతి ఒక్కరికీ నచ్చే చిత్రం



యంగ్ హీరో సందీప్ కిషన్ హీరోగా అమైరా దస్తూర్, త్రిదా చౌదరి హీరోయిన్స్‌గా మంజుల ఘట్టమనేని దర్శకత్వంలో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, ఇందిరా ప్రొడక్షన్స్ బేనర్స్ పై పి. కిరణ్, సంజయ్ స్వరూప్ నిర్మించిన చిత్రం 'మనసుకు నచ్చింది'. రాధాన్ మ్యూజిక్ అందించిన ఈ చిత్రం ఆడియో రిలీజ్ హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఘనంగా జరిగింది. హీరో సందీప్ కిషన్, హీరోయిన్ అమైరా దస్తూర్, దర్శకురాలు మంజుల ఘట్టమనేని, నిర్మాతలు పి.కిరణ్, సంజయ్ స్వరూప్, నటి అనితా చౌదరి, మాటల రచయిత సాయిమాధవ్ బుర్రా, ఆర్ట్ డైరెక్టర్ హరి పాల్గొన్నారు. ఈ చిత్రం ఆడియో బిగ్ సీడిని జర్నలిస్టులు ఇన్‌కేబుల్ శ్రీను, నాగేంద్ర ప్రసాద్, చల్లా భాగ్యలక్ష్మి లాంచ్ చేశారు. ఆదిత్య మ్యూజిక్ ద్వారా ఆడియో విడుదలైంది.

దర్శకురాలు మంజుల ఘట్టమనేని మాట్లాడుతూ – "ఇది చాలా చాలా మంచి సినిమా. నేను ఏంటి అనేది ఈ సినిమా రిలీజ్ అయ్యాక తెలుస్తుంది. ప్రముఖ కెమెరామెన్ చోటా కె నాయుడు ఈ సినిమా చూశారు. చూశాక ఎక్సలెంట్‌గా వుంది. ఒన్ ఆఫ్ ది బెస్ట్ లవ్‌స్టోరి అన్నారు. ఈ సినిమా ప్రతి ఒక్కరికీ నచ్చుతుంది. నచ్చనివారుండరు. హార్ట్ వున్న ప్రతి ఒక్కరికీ నచ్చే సినిమా ఇది. మహేష్ నా మాట అస్సలు వినడు. నేను డైరెక్షన్ చేస్తున్నానంటే ఇప్పటికీ నమ్మడు. సాంగ్స్, ట్రైలర్స్ చూసి చాలా ఇంప్రెస్ అయ్యాడు. ఈ సినిమాకి మహేష్ నేచర్ వాయిస్ ఓవర్ ఇచ్చాడు. సినిమాకి ఇది హైలెట్‌గా నిలుస్తుంది" అన్నారు.

నిర్మాత పి.కిరణ్ మాట్లాడుతూ – "మంజుల కథ చెప్పగానే బాగా నచ్చింది. అందుకే ఈ సినిమా తీశాను. బేసిగ్గా నాకు లవ్‌స్టోరిస్ అంటే చాలా ఇష్టం.. ఫిబ్రవరి 16న ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నాం" అన్నారు.

శీనుగాడి ప్రేమ గీతాలు



సుష్మ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా పతాకంపై శ్రీనివాసరావు హీరోగా నటిస్తూ నిర్మిస్తోన్న చిత్రం 'శీనుగాడి ప్రేమ'. సిన్సియర్ రా మామా ట్యాగ్ లైన్. ఆర్.కె.దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ప్రణవి, కావేరి, చాందిని కథానాయికలు. రమణ సాకే సంగీతాన్ని సమకూర్చిన ఈ చిత్రం ఆడియో విడుదలైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన టిఎస్‌సిసి ఛైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ తొలి సీడీ ఆవిష్కరించారు.

తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ... 'పాటలు వినసొంపుగా ఉన్నాయి. కంటెంట్ ఉంటే సినిమా కచ్చితంగా సక్సెస్ అవుతుంది. ఈ సినిమా పాటలు విన్నాక, టీజర్ చూశాక విభిన్నమైన థ్రిల్లింగా అనిపించింది' అన్నారు.

సంగీత దర్శకుడు రమణ సాకే మాట్లాడుతూ... 'పూర్తి స్వేచ్ఛనిచ్చి నాతో మంచి ట్యూన్స్ రాబట్టుకున్నారు. పాటలు విని ప్రేక్షకులకు ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నా' అన్నారు. హీరో-నిర్మాత శ్రీనివాసరావు మాట్లాడుతూ...'నాకు యాక్టింగ్ అంటే చాలా ఇష్టం. మా దర్శకుడు ఓ రోజు నేను డైలాగ్స్ చెప్పే విధానం చూసి హీరోగా నటించమన్నారు. కథ కూడా బాగుండటంతో నటిస్తూ, నేనే నిర్మించాను' అన్నారు. దర్శకుడు ఆర్.కె.మాట్లాడుతూ.. 'లవ్, కామెడీ, ఎమోషన్ ఇలా ఆడియన్స్ కు కావాల్సిన అన్ని అంశాలు పొందుపరిచాం' అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కె.సురేష్‌బాబు, బిందు, హీరోయిన్స్ ప్రణవి, కావేరి, చాందిని, జబర్దస్త్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



సూపర్ స్కెచ్

తెలుగు సినిమాల సరిహద్దులు ఏనాడో చెరిగిపోయాయి. మన దగ్గర కలెక్షన్ల వర్షం ఎంత కురుస్తోందో... ఓవర్సీస్‌లోనూ అలాగే ఉంటున్నాయి. ఈ తరుణంలో తెలుగు చిత్రాల్లో విదేశీ నటులు కూడా అరుదుగా సందడి చేస్తున్నారు. తాజాగా 'సూపర్ స్కెచ్'లోనూ విదేశీ తారాగణం కనిపించనుంది. మైండ్ గేమ్ కాన్సెప్ట్‌తో రూపొందుతోన్న చిత్రమిది. రవి కుమార్ చావలి దర్శకత్వం వహిస్తున్నారు. బాలకృష్ణతో 'శ్రీమన్నారాయణ', జగపతి బాబుతో 'సామాన్యుడు', సుమంత్‌తో 'దగ్గరగా దూరంగా', నితిన్‌తో 'విక్టరీ', ఆదితో 'ప్యార్ మే పడిపోయా', 'ది ఎండ్' వంటి హిట్ చిత్రాలు అందించిన దర్శకుడు రవి కుమార్ చావలి కొత్త వాళ్లను ప్రోత్సహిస్తూ తెరకెక్కిస్తోన్న చిత్రమే 'సూపర్ స్కెచ్'. నర్సింగ్, ఇంద్ర, సమీర్ దత్, కార్తీక్, చక్రి మాగంటి, అనిక, సుభాంగి, విదేశీ నటులు సోఫియా, గ్యారీ టాన్ టోనీ (ఇంగ్లండ్) ఇందులో కీలక పాత్రధారులు. యారో సినిమాస్ సమర్పణలో యు అండ్ ఐ- ఫ్రెండ్స్ ఫిల్మ్ అకాడమీ సహకారంతో శ్రీ శుక్ర క్రియేషన్స్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న చిత్రమిది.



అమరావతికి మెట్రో లేదు

● స్పష్టంగా చెప్పిన కేంద్రం ● వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం ● ఆ ప్రతిపాదనేదీ తమ వద్ద లేదన్న కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి ● మాతృ వందనం అమలులో 19వ స్థానంలో ఎపి

న్యూఢిల్లీ : నవ్యాంధ్ర రాజధాని అమరావతి నగరానికి మెట్రో లేదా లైట్ మెట్రో రైలు మార్గాన్ని నిర్మించాలన్న ప్రతిపాదన ఏదీ తమ వద్ద లేదని కేంద్రం స్పష్టం చేసింది. పార్లమెంట్ ప్రశ్నోత్తరాల సందర్భంగా వైసిపి సభ్యుడు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు రాజ్యసభలో సమాధానం ఇచ్చిన గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఈ విషయాన్ని వెల్లడించారు. అమరావతిలో మెట్రో ప్రాజెక్టును చేపట్టాలన్న ఆలోచనే లేదని తెలిపారు. విజయసాయి అడిగిన మరో ప్రశ్నకు మహిళా శిశు సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ సమాధానం ఇస్తూ, మాతృ వందనం పథకంలో ఆంధ్ర ప్రదేశ్ 19వ స్థానంలో ఉందని, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ కన్నా దిగువన ఉందని తెలిపారు. ఫిబ్రవరి 5 వరకూ ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ పథకం కింద కేవలం 2,352 మంది ప్రయోజనాలను పొందారని వెల్లడించారు. ఇక మరో ఎంపి వైవి సుబ్బారెడ్డి లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి అజయ్ తమ్తా లిఖితపూర్వక సమాధానం ఇస్తూ, చీరాల పట్టు చీరలకు జియో ట్యాగింగ్ ప్రతిపాదన ఏదీ రాష్ట్రం నుంచి తమకు రాలేదని వెల్లడించారు.

అన్నంత పనీ చేసిన రేణుకా చౌదరి




● రామాయణం సీరియల్ వీడియోను పోస్టు చేసిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ● శూర్పణఖ నవ్వుతున్న వీడియోను పెట్టి రేణుకను ప్రస్తావించిన రిజిజు ● పార్లమెంట్‌లో హక్కుల నోటీసులు ఇచ్చిన రేణుకా చౌదరి ● శూర్పణఖ ఫోటోను పెట్టిన కిరణ్ రిజిజు ● మోడీ వ్యాఖ్యలు, మిగిలిన సభ్యులు పగలబడి నవ్వడాన్ని జత చేసిన మంత్రి ● వెల్లువెత్తిన విమర్శలు

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ తన నవ్వును రామాయణంలోని ఓ పాత్రతో పోల్చిన వేళ ఆయన హోదాను, సభా గౌరవాన్ని కాపాడేందుకే మిన్నకున్నానని, బయట ఈ వ్యాఖ్యలు చేసి ఉంటే తన సంగతి తెలిసేదని వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై హక్కుల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాజ్యసభలో తన నవ్వుపై మోడీ అన్న మాటలను ప్రస్తావిస్తూ, రామాయణం సీరియల్‌లోని శూర్పణఖ నవ్వుతున్న వీడియోను కిరణ్ రిజిజు తన ఫేస్‌బుక్ ఖాతాలో పోస్టు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై తీవ్ర విమర్శలు రాగా, ఆయన తన పోస్టును తొలగించారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోగా, ముందుగా హెచ్చరించినట్టుగానే రేణుక అన్నంత పనీ చేశారు. ఇది ఓ మహిళను అవమానించడమేనని తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసిన రేణుక శుక్రవారం ఉదయం రాజ్యసభలో హక్కుల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రిజిజు వైఖరిపై చర్చించి, చర్యలు తీసుకోవాలని రేణుక డిమాండ్ చేశారు.

రేణుకా చౌదరిని ఉద్దేశించి ట్వీట్ చేసిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు: విమర్శలు : రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై బుధవారం రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోడీమాట్లాడుతుండగా కాంగ్రెస్ సభ్యురాలు రేణుకా చౌదరి బిగ్గరగా నవ్విన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై రాజ్యసభ చైర్మన్ వెంకయ్య అసంతృప్తి వ్యక్తం చేయగా ప్రధాని మోడీ స్పందిస్తూ, ఎప్పుడో రామాయణం సీరియల్‌లో ఇలాంటి నవ్వు విన్నామని, ఇప్పుడు మరో సారి విన్నామని అన్నారు. ఈ వ్యాఖ్యలపై కలకలం రేగింది. మరో వైపు రామాయణం సీరియల్‌లో ఇంతగా ఎవరు నవ్వారనే చర్చ కూడా దేశ వ్యాప్తంగా నడిచింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. శూర్పణఖ ఫోటోను దానికి జత చేశారు. దీంతో పాటు రేణుకను ఉద్దేశించి మోడీ చేసిన వ్యాఖ్యలను, దానికి మిగిలిన సభ్యులు పగలబడి నవ్విన దృశ్యాన్ని ఆయన జత చేశారు. ఈ పోస్ట్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో, తన పోస్ట్‌ను రిజిజు తొలగించారు.

అయోధ్య కేసును భూ వివాదంగానే పరిగణిస్తాం

● ఇది కూడా భూ వివాదం కేసేనని సుప్రీం కోర్టు వ్యాఖ్య
● విచారణకు సిబల్, దుష్యంత్ గైర్హాజరు
● కేసు తదుపరి విచారణ మార్చి 14కి వాయిదా



న్యూఢిల్లీ : రికార్డుల్లో ఉన్న ఆధారాలను బట్టి రామ జన్మభూమి- బాబ్రీ మసీదు వివాదాన్ని ఇతర భూ వివాదానికి సంబంధించిన కేసు మాదిరిగానే పరిగణిస్తామని సుప్రీం కోర్టు గురువారం స్పష్టం చేసింది. 70 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ వివాదం వల్ల అప్పుడప్పుడు చెలరేగుతున్న ఉద్రిక్తతలు, వివాదాస్పద ప్రకటనలు తగ్గుముఖం పట్టే దిశగా కోర్టు ఈ మేరకు పేర్కొనడం గమనార్హం. కాగా, గత ఏడాది డిసెంబర్ 5న ఈ కేసు విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, దుష్యంత్ దవే, రాజీవ్ ధావన్ పోటాపోటీగా తమ వాదనలు వినిపించారు. ఈ కేసు తదుపరి విచారణను వచ్చే ఏడాది జూలైకి అంటే సార్వత్రిక ఎన్నికలు ముగిసేంత వరకు వాయిదా వేయాలని వారు కోర్టుకు విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. అయితే, గురువారం నాటి కేసు విచారణకు సిబల్, దుష్యంత్ గైర్హాజరు కావడం గమనార్హం. 'కేసు పరిస్థితి ఎలాంటిదైనా సరే, ఇది కూడా ఓ భూ వివాదం మాత్రమే. ఇరు వర్గాల నుండి విజ్ఞాపనలు, ప్రతి విజ్ఞాపనలు (టైటిల్ దావాలపై అలహాబాద్ హైకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా) వస్తున్నాయి. అందువల్ల వాదోపవాదాలను చక్కగా అర్థం చేసుకున్న తరువాత రికార్డుల్లోని ఆధారాలను పరిశీలించి ఈ కేసును మేము ఒక భూ వివాదంగానే పరిగణిస్తాం' అని విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. కేసు తదుపరి విచారణను మార్చి 14కి బెంచ్ వాయిదా వేసింది.

ఖాళీ ప్రభుత్వ భవనాలను నైట్ షెల్టర్లుగా మార్చండి

● సుప్రీం కోర్టు ఆదేశం
● పట్టణాల్లో మొత్తం 17.73 లక్షల మంది నిరాశ్రయులు
● నిరాశ్రయుల పట్ల ప్రభుత్వాల విపక్షపై సుప్రీం ఆగ్రహం
● పశ్చిమ బెంగాల్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల సానుకూల స్పందన



న్యూఢిల్లీ : దేశంలోని దాదాపు 17.73 లక్షల మంది పట్టణ నిరాశ్రయులకు నైట్ షెల్టర్లను ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం కోర్టు గురువారం గట్టిగా మొట్టికాయ వేసింది. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను నైట్ షెల్టర్లుగా మార్చే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించింది. నైట్ షెల్టర్ల కోసం ప్రభుత్వం ఖర్చు చేసే పని లేకుండా తాము చేసిన ఈ ప్రతిపాదనను పరిశీలించాలని న్యాయమూర్తులు మదన్ బి లోకూర్, దీపక్ గుప్తాలతో కూడిన ధర్మాసనం సూచించింది. ఇది ఉత్తమమైన మార్గమని అభిప్రాయపడింది. నిరాశ్రయుల విషయంలో ప్రభుత్వాల విపక్షపై ఆగ్రహం, ఆందోళనను వ్యక్తం చేసింది. నైట్ షెల్టర్ల నిర్మాణంలో అవకతవకలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతంలో ఓ కమిటీని నియమించనున్నట్లు తెలిపింది. కోర్టు ప్రతిపాదనకు పశ్చిమ బెంగాల్, మధ్య ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాయి. ఇప్పటికే తాము పలు ప్రభుత్వ భవనాలను గుర్తించామని, వాటిని త్వరలోనే నైట్ షెల్టర్లుగా ఉపయోగిస్తామని ఆయా రాష్ట్రాలు వెల్లడించాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం, దేశంలో మొత్తం 17.73 లక్షల మంది పట్టణ ప్రాంత నిరాశ్రయులు ఉన్నారు. అందులో 65.3 శాతం మంది యుపి, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లోనే ఉండడం గమనార్హం. మన దేశంలో ప్రతి లక్ష మందిలో 146 మందికి ఇళ్లు లేవు. గ్రామీణ భారతావనిలో ప్రతి లక్ష మందిలో 100 మంది, పట్టణ భారతంలో ప్రతి లక్ష మందిలో 249 మందికి గూడు లేదు. కాగా, దేశంలోని పట్టణాల్లో ఇళ్లులేని వారికి ఆశ్రయం కల్పించడం కోసం 2013లో కేంద్ర ప్రభుత్వం జాతీయ పట్టణ జీవనాధార కార్యక్రమాన్ని ఆవిష్కరించింది. తరువాత కొన్నేళ్లకు ఆ కార్యక్రమం అమలు కోసం రూ. 2000 కోట్లకు పైగా కేటాయింపులు చేసినప్పటికీ, దేశంలో ఇప్పటికీ నిరాశ్రయులకు తిప్పలు తప్పకపోవడం విచారకరం.

తండ్రి ఆస్తులే కాదు... అప్పులూ తీర్చాల్సిందే : మద్రాస్ హైకోర్టు తీర్పు



చెన్నై : మద్రాస్ హైకోర్టు ఓ కేసులో సంచలన తీర్పు ఇచ్చింది. తండ్రి మరణానంతరం సంక్రమించే ఆస్తులతో పాటు తన అప్పులను కూడా వారసులు తీర్చాలని స్పష్టం చేసింది. తన తండ్రి నివాసంలో పని చేస్తూ మరణించిన ఓ కార్మికుడి కుటుంబానికి చెల్లించని నష్టపరిహారాన్ని ఆయన తనయుడు చెల్లించాలని కోర్టు తీర్పు ఇచ్చింది. చెన్నైలోని సైదాపేటలో సదరు కార్మికుడు మరణించి 17 ఏళ్లయిన తరువాత కోర్టు ప్రస్తుతం ఈ మేరకు తీర్పు ఇవ్వడం గమనార్హం. తీర్పు సందర్భంగా జస్టిస్ ఎస్ వైద్యనాథన్ మాట్లాడుతూ, 'మన పురాణ ధర్మశాస్త్రాల్లో నైతిక బాధ్యతల ప్రస్తావన ఉంది. ఆ ప్రకారం, రుణం చెల్లించకపోవడం పాపం కిందకు వస్తుంది. అది పై లోకంలో తీవ్ర నరకానికి గురి చేస్తుంది. రాముడి తన తండ్రి మాటకు కట్టు బడిన రీతిలో పిటిషనర్‌కు బాధిత కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యత ఉంది' అని అన్నారు. 2001 ఆగస్టు 26న మరణిం చిన నరసింహన్ చట్టబద్ధ వారసురాలు ఆదిలక్ష్మికి రూ. 10 లక్షల పరిహా రాన్ని చెల్లించాలని 2017 ఆగస్టు 21న చెన్నై కార్పొరేషన్ జారీ చేసిన ఆదే శాన్ని సవాలు చేస్తూ ఎ. రవిచంద్రన్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్ విచా రణ సందర్భంగా న్యాయమూర్తి ఈ మేరకు వ్యాఖ్యానించారు. బాధిత కుటుం బానికి తమ తండ్రి ఎప్పుడో పరిహారం చెల్లించాడని పిటిషనర్ వాదించాడు. నిజానికి ఘటన జరిగిన తరువాత 15 ఏళ్ల వరకు ఆదిలక్ష్మి మౌనంగానే ఉన్నదని, కానీ 2016లో చెన్నై కార్పొరేషన్ ఆమె తరఫున నష్టపరిహారం కోరిందని, ఇదంతా తరువాత పుట్టిన ఆలోచన అని పిటిషనర్ వాదించాడు. అందువల్ల కార్పొరేషన్ ఆదేశాన్ని కొట్టివేయాలని ఆయన కోర్టును కోరారు. కానీ, కోర్టు ఆయన విన్నపాన్ని తోసిపుచ్చుతూ మరి రెండు నెలల్లో మొత్తం పరిహారాన్ని బాధిత కుటుంబానికి చెల్లించాలని స్పష్టం చేసింది.

కిమ్ మార్కు రాజకీయం



● ఒక వైపు దౌత్యం, మరో వైపు బల ప్రదర్శన ● దక్షిణ కొరియాలో వింటర్ ఒలింపిక్స్‌కు క్రీడాకారులను పంపిన కిమ్ ● తమ ప్రతినిధిగా సోదరి కిమ్ యో జంగ్, జట్టు మేనేజర్‌గా మాజీ ప్రేయసి హెూన్ సాంగ్ వోల్ ● మరో పక్క ఉత్తర కొరియాలో సైనిక బలగాల ప్రదర్శన

సియోల్ : ఉత్తర కొరియా నియంత కిమ్ జాంగ్ ఉన్ తన మార్కు రాజకీయాన్ని ప్రదర్శిస్తున్నారు. చల్లారిందనుకున్న వివాదాన్ని తట్టిలేపుతున్నారు. దక్షిణ కొరియాలో జరిగే శీతాకాల ఒలింపిక్స్‌లో పాల్గొనేందుకు ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ అంగీకరించడంతో సంధి కుదురుతుందని, ఉద్రిక్తతలు సడలుతాయని అంతా భావించారు. ఇది ఇలా ఉండగానే, మరో పక్క తన సత్తా చాటేందుకు దేశంలో సైనిక కవాతు నిర్వహించారు. వింటర్ ఒలింపిక్స్‌కు క్రీడాకారులతో పాటు ఉత్తర కొరియా ప్రతినిధిగా కిమ్ సోదరి కిమ్ యో జంగ్‌ను పంపగా, వింటర్ ఒలింపిక్స్ టీమ్ మేనేజర్‌గా తన మాజీ ప్రేయసి హోన్ సాంగ్ వోల్‌ను పంపారు.దీంతో దక్షిణ కొరియాతో తమ దేశం సన్నిహిత సంబంధాలు కోరుకుంటుందన్న సందేశం పంపారు. అయితే, వింటర్ ఒలింపిక్స్ ఇంకా ప్రారంభం కాక ముందే ఉత్తర కొరియాలో కిమ్ జాంగ్ ఉన్ తన సైనిక సంపత్తిని చూపిస్తూ బలప్రదర్శన చేశారు. ఈ సైనిక కవాతును సతీ సమేతంగా కిమ్ వీక్షించడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తర కొరియా వద్ద ప్రపంచ స్థాయి సైనిక సామర్థ్యం ఉందని చెప్పారు. ఈ పరేడ్‌లో అణ్వస్త్ర సామర్థ్య ఖండాంతర క్షిపణులైన హ్వాసంగ్-14, హ్వాసంగ్-15లను ప్రదర్శించారు. ఇలా పరేడ్‌లో ఉత్తర కొరియా క్షిపణులను ప్రదర్శించడం ఇదే మొదటిసారి.

మెడలో పాముతో అఘోరాగా అవతరించిన ఎంపీ శివప్రసాద్

● మరోసారి వినూత్న శైలిలో శివప్రసాద్ నిరసన
● పార్లమెంట్ ఎదుట బైఠాయింపు
● మద్దతుగా నినాదాలు చేసిన టీడీపీ ఎంపీలు



న్యూఢిల్లీ : పార్లమెంట్ ఎదుట తనదైన శైలిలో వినూత్నంగా నిరసనలు తెలిపే చిత్తూరు ఎంపీ శివప్రసాద్ శుక్రవారం మరో వింత వేషంతో గాంధీ విగ్రహం ముందు నిరసన తెలిపారు. తలకు పొడవాటి వెంట్రుకల విగ్గు ధరించి, అఘోరా వేషం వేశారు. మెడలో రుద్రాక్షమాల, ఒక చేతిలో పాము, మరో చేతిలో నిమ్మకాయ గుచ్చిన కత్తిని పట్టుకుని నిరసన తెలిపారు. ఆయన వెనుక తెలుగు దేశం పార్టీ ఎంపీలు గల్లా జయదేవ్, మురళీ మోహన్, మాగంటి బాబు తదితరులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఏపీకి న్యాయం చేయాలని, విశాఖలో రైల్వే జోన్, కడపలో స్టీల్ ఫ్యాక్టరీ వెంటనే మంజూరు చేయాలని స్లోగన్స్ ఇచ్చారు.

యూపీలోనే ప్రతిపక్షాలకు తొలి పరీక్ష



లక్నో : దేశంలో పాలకపక్ష భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఓ ఉమ్మడి ఫ్రంట్‌గా ఏర్పడేందుకు ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు ఫలించే సూచనలు ఉన్నాయా? ప్రతిపక్షాల ప్రయత్నాలకు తొలి పరీక్ష ఉత్తర ప్రదేశ్ నుంచే ఎదురుకానుంది. ఉత్తర ప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఏప్రిల్ నెలలో పది సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేసేందుకు సమాజ్‌వాది పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు తమ విభేదాలను విస్మరించి చేతులు కలుపుతాయా? ఉత్తర ప్రదేశ్ నుంచి రాజ్యసభకు 31 మంది సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తుండగా, వారిలో తొమ్మిది మంది సభ్యత్వం ఏప్రిల్ 2తో ముగిసి పోతుంది. బీఎస్‌పీ చీఫ్ మాయావతి తన రాజ్యసభ సభ్యత్వానికి గత జూలై నెలలోనే రాజీనామా చేశారు. దీంతో మొత్తం పది సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. రిటైర్ అవుతున్న తొమ్మిది మంది రాజ్యసభ సభ్యుల్లో సమాజ్‌వాది పార్టీకి చెందిన ఆరుగురు సభ్యులు నరేష్ అగర్వాల్, జయా బచ్చన్, కిరణ్మయ్ నందా, అలోక్ తివారీ, మునావర్ సలీం, దర్శన్ సింగ్ యాదవ్, బీజేపీ సభ్యుడు వినయ్ కటియార్, బీఎస్పీ సభ్యుడు మొహమ్మద్ అలీ, కాంగ్రెస్‌కు చెందిన ప్రమోద్ తివారీ ఉన్నారు. ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీలో 312 మంది సభ్యుల బలం కలిగిన బీజేపీ సులభంగా ఎనిమిది రాజ్యసభ సీట్లను గెలుచుకునే అవకాశం ఉంది. 47 మంది సభ్యులు కలిగిన సమాజ్‌వాది పార్టీ ఒక్క రాజ్యసభ సీటును గెలుచుకోగలదు. పదవ సీటును గెలుచుకోవాలంటే మూడు పార్టీలు కలిసి ఉమ్మడి అభ్యర్థికి వోటు వేయాల్సిందే. ఈ విషయంలో మూడు పార్టీలు ఒక అవగాహనకు వస్తాయా అన్నది ప్రశ్న. తమ పార్టీ అభ్యర్థికి వోటు వేయడానికి బీఎస్పీ ముందుకు వస్తే మంచిదని సమాజ్‌వాది పార్టీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఈ విషయంలో మాయావతి నిర్ణయం తీసుకోవాల్సి ఉందని బీఎస్పీ నాయకుడు సతీష్ శర్మ తెలిపారు. ఉమ్మడి అభ్యర్థి విషయంలో నిర్ణయం చొరవ తీసుకోవాల్సింది ఆ రెండు పార్టీలేనని అసెంబ్లీలో అంతగా బలంలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు. ఏది ఏమైనా ఇప్పుడు ఓ అవగాహనకు వచ్చినట్లయితే గోరఖ్‌పూర్, ఫూల్పూర్ లోక్‌సభ స్థానాలకు జరగనున్న ఉప ఎన్నికలకు, 2019లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఏకమయ్యేందుకు దోహదపడుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు. గత వారమే యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ 17 పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి పార్లమెంట్ లోపల, బయట వివిధ సమస్యలపై పోరాటం జరిపేందుకు ప్రతిపక్షాలన్నీ ఒక తాటిపైకి రావాలని చర్చించారు. ఈ సమావేశానికి కూడా బీఎస్పీ గైర్హాజర్ కావడం పలు సందేహాలకు దారి తీసింది. 2019లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షాలు ఏకం కావాలంటే ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేయడం అవసరం.

ఇక్కడ పుట్టిన ప్రతి వాడు భారతీయుడే: ఫరూఖ్ అబ్దుల్లా



శ్రీనగర్ : జనాభా ప్రాతిపదికన దేశాన్ని ముక్కలు చేశారని, ముస్లింలు పాకిస్తాన్ లేదా బంగ్లాదేశ్ వెళ్లిపోవాలని బీజేపీ ఎంపీ వినయ్ కటియార్ చేసిన వ్యాఖ్యలపై జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్య మంత్రి ఫరూఖ్ అబ్దుల్లా మండిపడ్డారు. వినయ్ కటియార్ దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆయన రోజూ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అబ్దుల్లా ఆరోపిస్తూ, ఈ దేశమేమైనా కటియార్ అబ్బ సొత్తా అని ప్రశ్నించారు. ఈ దేశం ప్రతి భారతీయుడిదని, ఇక్కడ పుట్టి, పెరిగిన ప్రతివాడూ భారతీయుడేనని ఆయన గుర్తు చేశారు. ఏ మతమైనా ప్రతి వ్యక్తి పట్ల ప్రేమ, గౌరవాలు చూపాలని మాత్రమే బోధిస్తుందని, ఏ మతమూ విద్వేషాలు బోధించదని ఆయన స్పష్టం చేశారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రష్యా జోక్యం నిజమే! ఇది ప్రమాదకరం: జార్జ్ బుష్



అబు ధాబి : రెండు సంవత్సరాల క్రితం జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రష్యా జోక్యం చేసుకుందని అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ వెల్లడించారు. అబు ధాబిలో మిల్కన్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన సదస్సులో బుష్ మాట్లాడుతూ, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రష్యా జోక్యం చేసుకున్నట్లు స్పష్టమైన ఆధారాలు కూడా ఉన్నాయని తెలిపారు. అమెరికా ఎన్నికల ప్రక్రియలో విదేశీయులు జోక్యం చేసుకోవడం ప్రమాదకరమని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, ప్రజాస్వా మ్యంపై ప్రజలకు నమ్మకం ఉండాలన్నారు. కాగా, 2016లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విక్టరీ కోసం రష్యా సహాయపడిందని అమెరికా ఇంటలిజెన్స్ వర్గాలు ఇప్పటికే తేల్చిన సంగతి తెలిసిందే. కాగా, ఇమ్మిగ్రేషన్‌పై ట్రంప్ తీసు కున్న నిర్ణయాన్ని బుష్ సమర్థిస్తున్నారు. సదస్సులో ట్రంప్ పని తీరు, నిర్ణయాలపై ఆయన ఎలాంటి వ్యతిరేక వ్యాఖ్యలూ చేయకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

ప్రత్యేక హెూదాకు రాహుల్ మద్దతు



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుకు ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ సభ్యులు చేస్తున్న నిరసనలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మద్దతు పలికారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా డిమాండ్‌కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందన్నారు. పోలవరం ప్రాజెక్టును కేంద్రమే తర్విత గతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఏపీకి న్యాయం చేయడానికి అన్నిపార్టీలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. గత నాలుగు రోజులుగా వైసీపీ, తెలుగుదేశం ఎంపీలు బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగన అన్యాయానికి నిరసనగా ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో రాహుల్ తన మద్దతు తెలియచేశారు.

సీసీ కెమెరాల మహిమ!




లక్నో : ఉత్తర ప్రదేశ్ విద్యా శాఖాధికారులు రచించిన వ్యూహానికి విద్యార్థులు షాక్ తింటున్నారు. దీంతో సుమారు 5 లక్షల మంది విద్యార్థులు తొలి రెండు పరీక్షలకు దుమ్మా కొట్టారంటే వ్యూహం ఎంత షాక్ ఇచ్చిందో చూడండి. దాని వివరాల్లోకి వెళితే, బీహార్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల్లో పరీక్షలంటే చూచి రాతలు, స్లిప్పులు రాయడాలు సర్వసాధారణం. ఈ చూసి రాతలు, స్లిప్పులు అందించడానికి సంబంధించిన ఘటనల ఫోటోలు మీడియా పతాక శీర్షికలకెక్కేవి. బీహార్‌లో రూబీ రాయ్ ఘటన తరువాత యూపీ ఉప ముఖ్య మంత్రి దినేశ్ శర్మ పదో తరగతి, ఇంటర్మీ డియెట్ పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆదేశాలు జారీ చేయడమే కాకుం డా వాటిని అమలు పరిచారా? లేదా అన్నది నిర్ధారించుకునేందుకు పరీక్ష కేం ద్రాల వద్దకు హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్నారు. దీంతో బెంబేలెత్తిపోయిన అధి కారులు పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు అమర్చారు. ఈ ఏడాది యూపీలో పది, ఇంటర్ పరీక్షలు 66 లక్షల మంది విద్యార్థులు రాయాల్సి ఉండగా, తొలి రెండు రోజుల్లో 5 లక్షల మంది పరీక్ష లకు గైర్హాజరయ్యారు. ఇంకా చాలా పరీక్షలు ఉండడంతో మరెంత మంది గైర్హాజరవుతారోనని చర్చించు కుంటున్నారు.

'భారత్' చిత్రంలో సల్మాన్ ఖాన్ 'పంచావతారం'



ముంబయి : బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ తన తదుపరి సినిమాలో కనీసం ఐదు విభిన్న పాత్రల్లో అలరించనున్నట్లు బాలీవుడ్ వర్గాల సమాచారమ్. అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వంలోనే ఈ చిత్రం తెరకెక్కనుంది. 'భారత్' టైటిల్‌తో ఈ చిత్రం రూపొందనుంది. గతంలో సల్మాన్- జాఫర్ కాంబినేషన్‌లో వచ్చిన 'సుల్తాన్', 'టైగర్ జిందా హై' చిత్రాలు హిట్ కొట్టాయి. ఇప్పుడు 'భారత్' సినిమాతో హ్యాట్రిక్ కొట్టేందుకు వారిద్దరూ కసిగా ఉన్నట్లు తెలుస్తోంది. సల్మాన్ ప్రస్తుతం ఈ సినిమాలో తన పాత్ర తీరు తెన్నుల గురించి తెలుసుకునే పనిలో బిజీగా ఉన్నాడు. ఇందులో సామాన్యుడి పాత్రలోనూ ఈ కండలవీరుడు కనిపించనున్నాడని తెలిసింది. కథ డిమాండ్ మేరకు పంజాబ్, ముంబయి, ఢిల్లీ, స్పెయిన్, అబూ ధాబీలోని పలు లొకేషన్లలో ఈ సినిమా షూటింగ్ జరపనున్నట్లు సమాచారమ్. ఈ చిత్రంలో గత 60 ఏళ్ల చరిత్రను చూపించనున్నారట. అందువల్ల చారిత్రక సంఘటనల కోసం ప్రత్యేక సెట్‌లను కూడా వేయనున్నారని తెలిసింది. దక్షిణ కొరియా డ్రామా 'ఓడీ టు మై ఫాదర్'కు ఈ సినిమా అధికారిక రీమేక్. ఇందులో ఇండో- పాక్ సరిహద్దు కోసం అబూ ధాబీలో ఒక ఎడారిని ఏర్పాటు చేయనున్నారట. ఇరవై ఏళ్ల వ్యక్తి పాత్రను కూడా సల్మాన్ పోషించనున్నాడట. దానికి తగ్గట్టుగా కనిపించడం కోసం ఈ సూపర్ స్టార్ ఇప్పటికే కసరత్తులు చేస్తున్నాడట. మొత్తానికి ఐదు పాత్రలతో ఫ్యాన్స్‌కు సల్మాన్ విందు భోజనం వడ్డించనున్నాడన్న మాట.

అమెరికాలో కాల్పుల కలకలం



న్యూయార్క్ : అగ్రరాజ్యం అమెరికాలో కాల్పుల కలకలం రేగింది. జార్జియా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జార్జియాలోని బర్నెట్ ఫెర్రీ రోడ్‌లో గల హైటెక్ క్విక్ స్టాప్ స్టోర్‌లోకి ఆగంతకుడు తుపాకీతో ప్రవేశించాడు. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే స్టోర్‌లోని కౌంటర్ వద్ద నిల్చున్న పరంజిత్ సింగ్‌పై కాల్పులు జరిపాడు. అక్కడి నుంచి పక్కనే ఉన్న మరో స్టోర్‌లోకి వెళ్లి కౌంటర్ వద్ద ఉన్న క్లర్క్ పార్థీ పటేల్‌పై కాల్పులు జరిపి, కౌంటర్‌లో డబ్బు దొంగిలించాడు. మొదటి స్టోర్‌లో కాల్పుల్లో గాయపడ్డ పరంజిత్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందగా, రెండో స్టోర్‌లో తూటా గాయమైన పార్థీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దొంగతనం చేసి పారిపోతున్న ఆగంతకుడ్ని పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. అతనిని లమర్ రషద్ నికోల్సన్‌గా గుర్తించారు. నికోల్సన్‌కు నేర చరిత్ర ఉందని, గతంలో దొంగతనం కేసులో జైలు శిక్ష కూడా అనుభవించాడని వారు తెలిపారు.

మేము తీవ్ర ఒత్తిడిలో ఉన్నాం: మోరిస్

జోహన్నెస్‌బర్గ్ : మొదటి మూడు వన్డేలు సొంత గడ్డపై ఓడిపోవడంతో దక్షిణాఫ్రికా జట్టు సభ్యులంతా తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని, అయినా ఫామ్‌లోకి వస్తామని ఆల్‌రౌండర్ క్రిస్ మోరిస్ వ్యాఖ్యానించారు. విలేకరులతో మాట్లాడుతూ, సీరీస్ సొంతం చేసుకోవడానికి నాలుగో వన్డే తమకు డూ ఆర్ డై మ్యాచ్ వంటిదని అభిప్రాయపడ్డాడు. వన్డేల్లో 2013 నుంచి తమ టీమ్ సీరీస్‌లో వెనుకబడలేదని, మొదటి సారి టీమ్ ఇండియా ఆధిక్యత కనబరుస్తోందని చెప్పాడు. ఒక వేళ నాలుగో వన్డేలో కూడా ఓడిపోతే సీరీస్ పోయినట్లేనని మోరిస్ అన్నాడు. ఎటువంటి ఒత్తిడీ లేకపోతే క్రికెట్‌లో ఏమి మజా ఉంటుందని వ్యాఖ్యానించాడు. ఇదంతా క్రికెట్‌లో భాగమేనన్నాడు. శనివారం జరగబోయే మ్యాచ్‌లో తాము తమ శక్తికి మించి ప్రదర్శన చేయాలనుకుంటున్నట్లు తెలిపాడు. అంతేకాక స్టార్ బ్యాట్స్‌మన్ ఏబీ డివిలియర్స్ నాలుగో వన్డేలో జట్టుతో చేరడంతో కొత్త ఉత్సాహం వచ్చిందన్నాడు. నాలుగో వన్డేలో డేవిడ్ మిల్లర్, ఖాయా జోండోలలో ఒకరికే అవకాశం లభించవచ్చునని సూచించాడు. మణికట్టు బౌలర్లైన చాహల్ ,కుల్దీప్‌లను దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్‌లు ఎదుర్కోవడం పెద్ద చాలెంజేనని వ్యాఖ్యానించాడు. మూడు వన్డేల్లో మొత్తం 30 వికెట్లలో 21 వికెట్లు వీరిద్దరే సాధించారని పేర్కొన్నాడు. వీరిని ఎదుర్కోవడానికి ఎటువంటి ప్లాన్లూ సిద్ధం చేయలేదని, కాస్త హార్డ్ వర్క్ చేస్తే సరిపోతుందని అభిప్రాయపడాడు. బ్రెస్ట్ క్యాన్సర్ నిర్మూలనకు ఫండ్స్ కలెక్ట్ చేసేందుకు నిర్వహించబోయే పింక్ వన్డేలో ఇప్పటి వరకు దక్షిణాఫ్రికా టీమ్ ఓడిపోలేదని గుర్తు చేశారు.

అట్టహాసంగా వింటర్ ఒలింపిక్స్ వేడుకలు



ప్యాంగ్‌చాంగ్ : దక్షిణ కొరియాలోని ప్యాంగ్ చాంగ్‌లో వింటర్ ఒలింపిక్స్ వేడుకలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ప్యాంగ్‌చాంగ్ ఒలింపిక్ స్టేడియంలో కళాకారులు ప్రత్యేక ప్రదర్శనలు, బాణసంచా వెలుగుల మధ్య దక్షిణ కొరియా స్కేటింగ్ క్రీడాకారిణి యూనా కిన్ వింటర్ ఒలింపిక్స్ జ్యోతి వెలిగించింది. దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్ జే యిన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొత్తం 92 దేశాల జట్లు ఈ ఒలింపిక్స్‌లో పోటీ పడుతున్నాయి. ప్రతి దేశానికి చెందిన జట్టు ఆటగాళ్లు వేడుకల్లో పాల్గొన్నారు. తమ జాతీయ పతాకాన్ని చేత పట్టుకుని స్టేడియంలో సందడి చేశారు. స్కీయింగ్, స్కేటింగ్, లుజ్, ఐస్ హాకీ సహా 15 క్రీడల్లో 102 ఈవెంట్లలో నిర్వాహకులు పోటీలు నిర్వహించనున్నారు. భారత్ నుంచి ఇద్దరు క్రీడాకారులు శివ్‌కేశవన్, జగదీశ్ మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నెల 25 వరకు వింటర్ ఒలింపిక్స్ జరగనున్నాయి.



సెల్ఫీలు ఆపి ఆటపై ఫోకస్ చెయ్

టీమిండియా ఆటగాళ్లతో హార్దిక్ పాండ్యా



జొహన్నెస్‌బర్గ్ : టీమిండియా యువ సంచలనం, ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యాపై నెటిజన్లు విరుచుకు పడుతున్నారు. జట్టు ఆటగాళ్లతో సెల్ఫీలు దిగడం ఆపి ఆటపై దృష్టి పెట్టి జట్టు విజయంలో భాగస్వామి కావాలని పాండ్యాకు చురకలు అంటిస్తున్నారు. విరాట్ కోహ్లి నేతృత్వంలోని భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో పర్యటిస్తోంది. 6 వన్డే మ్యాచ్‌ల సీరీస్‌లో ఇది వరకే భారత్ 3–0తో ఆధిక్యంలో నిలచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆల్ రౌండర్ పాండ్యా టీమిండియా ఆటగాళ్లు ఎంఎస్ ధోని, మహ్మద్ షమీ, జస్‌ప్రీత్ బూమ్రా, అక్షర్ పటేల్‌లతో కలసి దిగిన ఫోటోను ట్వీటర్‌లో పోస్ట్ చేశాడు. మూడో వన్డే అనంతరం నాలుగో వన్డే కోసం జొహన్నెస్‌బర్గ్ వెళ్లే సమయంలో ఎయిర్‌పోర్ట్‌లో ఫోటో దిగాడు. కేప్ టౌన్‌లో ముగిసింది.. జొహన్నెస్‌బర్గ్‌కు మళ్లీ వెళ్తున్నామంటూ పాండ్యా తన ట్వీట్‌లో రాసుకొచ్చాడు. ఇది చూసిన నెటిజన్లకు చిరాకు వచ్చింది. ఈ వన్డే సీరీస్‌లో అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్ రెండు విభాగాల్లో రాణించని పాండ్యా సెల్ఫీలు దిగి పోస్టులు పెట్టడం అభిమానులకు అంతగా రుచించలేదు. దీంతో మ్యాచ్‌లు ఆడేందుకు దక్షిణాఫ్రికా వెళ్లావా లేక సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు వెళ్లావా అంటూ పాండ్యాకు మొట్టికాయలు వేస్తున్నారు.

నా తొలి వికెట్ క్యాచ్ మిథాలీ పట్టింది: గోస్వామి

200 వికెట్లలో ప్రతి వికెట్ ప్రత్యేకమే

కింబర్లే : తాను తీసిన 200 వికెట్లలో ప్రతి వికెటూ ప్రత్యేకమైనదేనని భారత మహిళా క్రికెటర్ ఝులన్ గోస్వామి అభిప్రాయపడింది. గత బుధవారం దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో ఆ జట్టు ఓపెనర్ లూరే వికెట్ తీయడంతో వన్డే క్రికెట్‌లో 200 వికెట్లు పడగొట్టిన తొలి మహిళా క్రికెటర్‌గా ఝులన్ గోస్వామి రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఝులన్ మాట్లాడుతూ, 'ఇప్పటి వరకు నేను తీసిన ప్రతి వికెట్ నాకు గుర్తు ఉంది. నా తొలి వికెట్ 2002లో ఇంగ్లండ్‌పై సాధించా. చెన్నైలో జరిగిన మ్యాచ్‌లో కారోలిన్ అట్కిన్స్ గాలిలోకి లేపిన బంతిని మిథాలీ రాజ్ క్యాచ్ పట్టింది. ఇప్పటి వరకు నేను సాధించిన ప్రతి వికెట్ నాకు ప్రత్యేకం. నిజానికి ఈ ఘనత సాధించడానికి నాకు ఎక్కువ సమయం పట్టలేదు. అంతకు ముందు అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు నమోదు చేయడానికి మూడు వికెట్ల దూరంలో నిలచి చాలా సమయం తీసుకున్నా' అని తెలిపింది. రెండో వన్డే విజయంపై ఆతిథ్య జట్టుపై వరుసగా రెండో వన్డేలో గెలవడంపై ఝులన్ స్పందిస్తూ, 'ఈ విజయం పట్ల గర్వంగా ఉంది. నా సహచర ఆటగాళ్లు అద్భుతంగా రాణిస్తున్నారు. ముఖ్యంగా బ్యాటింగ్‌లో మంధన, హర్మన్, వేద అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నారు. నేను 200 వికెట్ల మైలు రాయిని అందుకున్న మ్యాచ్‌లో విజయం సాధించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా నా కుటుంబ సభ్యులకు, సహచర ఆటగాళ్లకు, కోచ్‌కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మధ్యమధ్యలో గాయాల బారిన పడతాం. ఆటలో ఇవన్నీ మామూలే. సీరీస్‌ల మధ్య రెండు మూడు నెలల విరామం ఉండడంతో గాయాల నుంచి కోలుకుని తిరిగి ఫామ్‌ను అందుకోవడం సులువుగా ఉంటుంది' అని వ్యాఖ్యానించింది. మూడు వన్డే మ్యాచ్‌ల సీరీస్‌లో భాగంగా భారత్, దక్షిణాఫ్రికా మధ్య చివరి వన్డే మ్యాచ్ శనివారం జరగనుంది. ఇప్పటికే 2–0తో భారత్ సీరీస్‌ను గెలుచుకున్న సంగతి తెలిసిందే.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-